సాక్షి 24|7

మంచిర్యాల

బుధవారం 23-8-2017

వివాదాస్పదం

- 324 సర్వే నెంబర్‌లోని భూములపై కరువైన స్పష్టత
- భూమి రికార్డులన్నీ గందరగోళం
- కంప్యూటర్ పహాణీల్లో 70 ఎకరాల భూమి అదనం
- ఎమ్మెల్యే దివాకర్‌రావు తండ్రికి 57 ఎకరాలు పహాణీలో పొందుపరిచిన తేది 12 మార్చి 2012
- అదే రోజు 320, 321, 326 సర్వే నెంబర్ల లోని మరో 10 ఎకరాలు సైతం పహాణీలోకి
- ఎంసీసీకి 40 ఏళ్ల క్రితం ఇచ్చిన 60 ఎకరాలను 2012 జూన్‌లో పహాణీలోకి ఎక్కించిన వైనం
- మాన్యువల్ రికార్డుల్లో లేని లక్ష్మణ్‌రావు పేరు పహాణీలోకి చేరడంపై విచారణ

సాక్షి, మంచిర్యాల:

చేతితో రాసిన పహాణిలకు కంప్యూటరీకరించిన వాటికి పొంతన లేదు. సర్వే నెంబర్‌లో ఉన్న మొత్తం భూమికి రికార్డుల్లో పట్టాదారులు, అనుభవదారులుగా ఉన్న వారికి కేటాయించిన భూమిలో తేడా. ఉన్న భూమిలో అసైన్డ్ చేయగా మిగిలినదెంత అంటే లెక్కల్లేవు. అసైన్డ్ చేసిన భూమి ఎంత మంది చేతులు మారి ఎవరి వద్ద ఉందనే విషయంలోనూ అదే తీరు... ఇదీ మంచిర్యాలలో వివాదాస్పదంగా మారిన 324 సర్వే నెంబర్‌లోని భూముల పరిస్థితి ఇది. ఎవరికి వారే భూ రికార్డులను ఇష్టానుసారంగా మార్చుకోవచ్చని ఈ సర్వే నెంబర్‌లోని భూముల బాగోతాన్ని పరిశీలిస్తే తెలుస్తుంది. ప్రభుత్వ భూమిగా రికార్డుల్లో ఉన్న 324 సర్వే నెంబర్‌లో మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు తండ్రి, దివంగత నడిపెల్లి లక్ష్మణ్‌రావుకు 57.04 ఎకరాల భూమి ఉన్నట్లు కంప్యూటరైజ్డ్ పహాణీల్లో ఇప్పటికీ

- మిగతా 2లో▸



రూ. 4కోట్ల భూ కబ్జాపై

విచారణ

- విచారణాధికారిగా ఇన్‌చార్జి ఆర్డీవో శ్యామలాదేవి
- 'సాక్షి' కథనానికి స్పందించిన కలెక్టర్ కర్ణన్
- 231 గజాల లాడ్జి స్థలం 464 గజాలుగా క్రమబద్ధీకరించినట్లు ప్రాథమిక నిర్ధారణ
- 1955 నాటి నుంచి రికార్డులను సేకరిస్తున్న రెవెన్యూ యంత్రాంగం
- అక్రమ క్రమబద్ధీకరణ అని తేలితే స్వాధీనం : ఆర్డీవో స్పష్టీకరణ


ఆర్డీవో శ్యామలాదేవి

సాక్షి, మంచిర్యాల: మంచిర్యాల పట్టణం నడిబొడ్డున రూ.4 కోట్ల విలువైన భూమిని క్రమబద్ధీకరించుకున్న అంశంపై కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ విచారణకు ఆదేశించారు. మంచిర్యాల ఇన్‌చార్జి ఆర్‌డీవో శ్యామలాదేవిని విచారణాధికారిగా నియమించారు. ఈనెల 18వ తేదీన 'రూ.4కోట్ల సర్కారుస్థలం కబ్జా!' శీర్షికన 'సాక్షి'లో వార్తా కథనం ప్రచురితమైన

- మిగతా 2లో▸

బడగ వేడుకల్లో విషాదం

- రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృతి.. మరో ఐదుగురికి గాయాలు
- వాంకిడి మండలం బెండార వద్ద ఆటోను ఢీకొన్న గుర్తుతెలియని లారీ
- మృతులంతా కెరమెరి మండలానికి చెందినవారే..
- సరండి భవానిమాత ఆలయానికి వెళ్లి వస్తుండగా ఘటన


ప్రమాద స్థలం..

ప్రమాదంలో మృతిచెందిన వారు



సాక్షి, ఆసిఫాబాద్/కెరమెరి: బడగ వేడుకల్లో విషాదం చోటు చేసుకుంది. అందరూ సంబరంగా వేడుకలు జరుపుకుంటుండగా ఆ కుటుంబాల్లో అమావాస్య చీకట్లు అలుముకున్నాయి. వాంకిడి మండలంలోని పలు గ్రామాలకు చెందిన 11 మంది స్నేహితులు ఆటోలో కుమురంభీం జిల్లా వాంకిడి మండలం సరండి గ్రామ సమీపంలోని బోడగుట్టపై నిర్వహించే భవానీ జాతరకు మంగళవారం ఉదయం వెళ్లారు. తిరుగు ప్రయాణంలో ఆసిఫాబాద్-చంద్రాపూర్ ప్రధాన రహదారిపై వాంకిడి మండలం బెండార గ్రామ సమీపంలోని మూలమలుపు వద్ద ఆటోను ఎదురుగా వస్తున్న గుర్తుతెలియని లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆరుగురు మృతిచెందగా.. మరో ఐదుగురు గాయపడ్డారు.

- వివరాలు మెయిన్‌లో..

అధికారుల తప్పిదంతోనే..

- ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలి
- మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్‌రావే కబ్జాదారుడు
- ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

మంచిర్యాలటౌన్: పట్టణంలోని 324 సర్వే నంబరులో గల ప్రభుత్వ భూమి 57.04 ఎకరాలను తన తండ్రి నడిపెల్లి లక్ష్మణ్‌రావు పేరిట పహాణిలో నమోదు చేసిన రెవెన్యూ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఐబీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 324 సర్వే నంబరులో 117.4 ఎకరాల స్థలం ఉందని, అందులో 60 ఎకరాలను ఎంసీసీ (గతంలో ఏసీసీ)కి ఇవ్వగా, మిగిలిన భూమిని 1977–78లోనే ఎనిమిది మందికి అసైన్డ్ చేశారన్నారు. తన తండ్రి 2003లోనే మృతి చెందగా 2012లో ఆయన పేరిట 57.04 ఎకరాల భూమి నమోదు కావడం, 324 సర్వే నంబర్‌లో 117.4 ఎకరాల భూమి ఉండగా.. ఆన్‌లైన్‌లో 187.33 ఎకరాలుగా ఎలా మారిందో రెవెన్యూ అధికారులే తేల్చాలన్నారు. ఈ విషయాన్ని ప్రతిపక్షాలు అవకాశంగా చేసుకునేందుకు ప్రయత్నించడం వెనుక రాజకీయకుట్ర ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్‌రావు హైదరాబాద్‌లో ఎన్ని భూకబ్జాలకు పాల్పడ్డాడో అందరికి తెలుసునని, అక్కడ ప్రెస్‌మీట్ పెట్టే ధైర్యం కూడా ఆయనకు లేదని ఆరోపించారు. బైపాస్ రోడ్డులోనూ పట్టాదారులకు ఉన్న భూమిపై వివాదం చెలరేపి కోర్టు ద్వారా రూ.40 లక్షల పరిహారం పొందేలా ప్రోత్సహించారని, జైపూర్‌లో భూవివాదంలో కేసు కూడా నమోదైందని, తనపై అలాంటి కేసులు, ఇతర వివాదాలు ఏమీ లేవన్నారు. ఇకపై తన మీద బురదజల్లే ప్రయత్నం చేసేవారు, పూర్తి ఆధారాలతో రావాలన్నారు. తమ కుటుంబసభ్యులపై వస్తున్న ఆరోపణలను తాను తీవ్రంగా ఖండిస్తున్నాని స్పష్టం చేశారు. కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్ వెంటనే విచారణ చేసి, ఆన్‌లైన్ పహాణిలో తన తండ్రి పేరు ఎలా వచ్చింది, దీని కారణం ఎవరో తెలుసుకోవాలని, వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మామిడిశెట్టి వసుంధర, నడిపెల్లి విజిత్, మార్కెట్ కమిటీ చైర్మన్ సాగి వెంకటేశ్వర్‌రావు, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆర్గనైజర్ అత్తి సరోజ పాల్గొన్నారు.

విద్యుత్‌శాఖ అనుమతి తప్పనిసరి

మంచిర్యాలఅగ్రికల్చర్: గణేశ్ మండప నిర్వాహకులు విద్యుత్ శాఖ అనుమతి తీసుకుని విద్యుత్ సరఫరా ఏర్పాటు చేసుకోవాలని జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ రమేశ్ సూచించారు.

(1000 వాట్స్‌కి 1 కిలోవాట్స్)

- 1 కిలోవాట్ లోడ్ విద్యుత్ వినియోగానికి రూ.1406
- 1 కిలోవాట్ నుంచి 1.5 కిలోవాట్ వరకు రూ.2085
- 1.5 కిలోవాట్ నుంచి 2.0 కిలోవాట్‌కు రూ.2745
- 2కిలోవాట్ పైబడిన లోడ్‌కు రూ. 4151

వివాదాస్పదం

▶మొదటిపేజీ తరువాయి

కనిపిస్తోంది. 2012 మార్చి 12న గ్రామ పహాణిలోకి ఐపీ నెం.10.6.1.52 ద్వారా వరుస సంఖ్య 7232లో ఖాతా నెంబర్ 302 కింద 57.04 ఎకరాలను చేర్చారు. ఈ విషయాన్ని 'సాక్షి' దినపత్రిక వెలుగులోకి తెచ్చింది. 324 సర్వే నెంబర్‌లో అంగుళం స్థలం కూడా లేని లక్ష్మణ్‌రావుకు 57.04 ఎకరాలు ఉన్నట్లు కుట్రపూరితంగా కంప్యూటర్ పహాణిలోకి ఎక్కించారని ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమను అప్రదిష్టపాలు చేసేందుకు రెవెన్యూ అధికారులతో కలిసి కొందరు వ్యక్తులు ఈ కుట్రపన్నారని ఆయన మంగళవారం మంచిర్యాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. అయితే ప్రభుత్వ భూమిలోకి లక్ష్మణ్‌రావు పేరును ఆయన కుటుంబానికి సంబంధం లేకుండా 2012లో పహాణిలోకి చేర్చాల్సిన అవసరం ఎవరికుందనేది అంతుపట్టడం లేదు.

అదే తేదీన పక్క సర్వే నెంబర్లలోని 10 ఎకరాలు పహాణిలోకి..

గ్రామ లెక్క నెంబర్ 3 ప్రకారం మంచిర్యాల గ్రామ పహాణిలోని 320 నుంచి 325 సర్వే నెంబర్ వరకున్న భూముల్లో 2012 మార్చి 12న ఎనిమిది మంది పేర్లను కంప్యూటర్ రికార్డుల్లోకి ఎక్కించారు. 324 'అ'లో 57.04 ఎకరాలు నడిపెల్లి లక్ష్మణ్‌రావు పేరు మీద రికార్డుల్లోకి ఎక్కగా.. 326/1లో పెద్దల బుచ్చయ్య (18గుంటలు), 320 'అ'లో దేవరపాటి వెంకయ్య (2 గుంటలు), గొడపర్తి సత్యనారాయణ (2 గుంటలు), బి.విజయ్‌కుమార్ (2గుంటలు), జి.శారద (2 గుంటలు), 321లో ఎంసీసీ (1.08 ఎకరాలు), 323లో ఖరీజు భూమిగా ఎనిమిది ఎకరాలు చేరింది. ఈ భూములన్నీ ఒకేరోజు పహాణీల్లోకి చేరగా, అప్పటికే చనిపోయిన లక్ష్మణ్‌రావు పేరు ఎవరి లబ్ధికోసం పహాణిలోకి చేర్చబడిందనేది ఇప్పుడు తేలాల్సిన విషయం. 57.04 ఎకరాల విషయం తప్పయితే.. అదే రోజు రికార్డుల్లోకి ఎక్కిన పేర్ల విషయంలో కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాగా ఎంసీసీ (ఏసీసీ)కి 40 ఏళ్ల క్రితమే అసైన్డ్ చేసిన 60 ఎకరాలను 14 జూన్ 2012లో పహాణీలోకి ఎక్కించడం గమనార్హం. ఎకరాల కొద్దీ స్థలాన్ని పహాణీలోకి ఎక్కించినప్పుడు మొత్తం భూమి లెక్కలను రెవెన్యూ అధికారులు పరిశీలించలేదా అనేది ప్రశ్నార్థకంగా మారింది.

70 ఎకరాలు ఎందుకెక్కువ వచ్చింది...?

సర్వే నెంబర్ 324లో అధికారికంగా 117.04 ఎకరాల భూమి ఉన్నట్లు రెవెన్యూ అధికారులు చెపుతున్నారు. అయితే కంప్యూటర్ రికార్డుల్లో మాత్రం ఆ భూమి 187.33 ఎకరాలున్నట్లు కంప్యూటర్ చూపిస్తుందని ఇన్‌చార్జి ఆర్డీవో శ్యామలాదేవి మంగళవారం మీడియా సమావేశంలో తెలిపారు. ఇందులో భాగంగానే ఈ 57.04 ఎకరాల భూమిని లక్ష్మణ్‌రావు పేరు మీదికి మార్చారని ఎమ్మెల్యే వర్గీయుల వాదన. ఉన్న భూమికి అదనంగా 70 ఎకరాలు కంప్యూటర్ రికార్డుల్లోకి ఎలా ఎక్కించారనేది ప్రశ్న. క్లరికల్ తప్పిదం కారణంగానో, రెవెన్యూ సిబ్బంది ఉద్దేశపూర్వకంగా చేస్తేనో 70 ఎకరాలు పహాణిలోకి అదనంగా ఎక్కితే తహసీల్దార్ కార్యాలయం గానీ, చివరికి వీఆర్ఓ గానీ ఏం చేస్తున్నారో అంతుపట్టని విషయంగా మారింది.

క్రయ విక్రయాలు, నిర్మాణాలు..

కాగా ఇక్కడి ప్రభుత్వ భూమిలో 30 ఇళ్లు నిర్మించి ఇటీవలే విక్రయించారు. అసైన్డ్ భూమి 33 ఎకరాల్లో చాలా వరకు అమ్మకాలు జరిగాయి. ప్లాట్లుగా మార్చి విక్రయించారు. కానీ ఈ వివరాలేవీ పహాణీ రికార్డుల్లో లేవు. అలాగే ఎంసీసీకి అసైన్డ్ చేసిన 60 ఎకరాలతో పాటు మరో 10 ఎకరాలను ఆ కంపెనీ సర్కార్ నుంచి కొనుగోలు చేసిందని తహసీల్దార్ సదానందం తెలిపారు. 2011–12 నాటి మాన్యువల్ పహాణిలో 22.29 ఎకరాలు పరంబోకు భూమిగా రికార్డుల్లో ఉండగా, 9గుంటలు సుంకరి రేణుక పేరిట ఉన్నట్లుగా చూపిస్తోంది. కానీ ఈ 22.29 ఎకరాల్లో నుంచే 10 ఎకరాలను మళ్లీ ఎంసీసీకి అప్పగించినట్లు తహసీల్దార్ సదానందం చెపుతున్నారు. కేవలం 12.04 ఎకరాలు మాత్రమే ప్రస్తుతం 324 సర్వే నెంబర్‌లో ప్రభుత్వ ఆధీనంలో ఉందనేది ఆయన వాదన. ఈ లెక్కలన్నీ తప్పుల తడకగానే ఉండడంతో ఈ భూమిలో ప్రైవేటు స్థలమెంత? సర్కారీ స్థలమెంత? అనేది తేలడం లేదు. సమగ్ర విచారణతోనే ఇది సాధ్యమయ్యే అవకాశం ఉంది.

భూరికార్డులు సరి చేయాల్సి ఉంది

324 సర్వే నెంబర్‌లో ఉన్న భూమికి 70 ఎకరాలకు పైగా కంప్యూటర్ పహాణీలోకి ఎక్కడం వెనుక గల కారణాలపై విచారణ జరుపుతున్నట్లు ఇన్‌చార్జి ఆర్డీవో శ్యామలాదేవి మంగళవారం మీడియా సమావేశంలో తెలిపారు. 117.04 ఎకరాల్లో అసైన్‌మెంట్ చేసిన భూమి పోగా ప్రభుత్వానికి మిగిలింది 12.04 ఎకరాలేనని చెప్పారు. ఇందులో కూడా కొందరు ఆక్రమణలు చేశారని, 30 మందికి నోటీసులు ఇచ్చామని పేర్కొన్నారు. ఈ భూమితో పాటు 345, 421, 42, 64, 72, 707, 708 సర్వే నెంబర్‌లలో ఆక్రమణలకు గురైన భూములను కాపాడేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్యూరిఫికేషన్ ఆఫ్ గవర్నమెంట్ లాండ్స్ అనే విధానం ద్వారా భూ రికార్డులను సరి చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే జిల్లాలోని లక్సెట్టిపేట, భీమారం, తాండూర్, భీమిని మండలాల్లో ప్యూరిఫికేషన్ సర్వే జరుగుతోందన్నారు. ప్రతి మండలానికి వేరే ప్రాంతానికి చెందిన నలుగురు తహసీల్దార్లతో ఈ సర్వే చేపట్టినట్లు చెప్పారు.

– ఇన్‌చార్జి ఆర్డీవో శ్యామలాదేవి

కబ్జా భూములను స్వాధీనం చేసుకోవాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల మల్లారెడ్డి

మంచిర్యాలసిటీ: జిల్లా కేంద్రంలో కబ్జాకు గురైన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, ప్రభుత్వ భూముల రక్షణకు కంచెలు ఏర్పాటు చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల మల్లారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ భూముల కబ్జాపై ఆరోపణలు వచ్చిన ప్రతిసారి సర్వేలు చేసి చేతులు దులుపుకోవడం తప్ప బాధ్యులపై చర్యలు తీసుకోవడం లేదన్నారు. నడిపెల్లి లక్ష్మణ్‌రావు పేరిట పహాణిలో ఉన్న 57.04 ఎకరాల భూమితో తమకు సంబంధం లేదని ఎమ్మెల్యే పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రైల్వేస్టేషన్ వద్ద గల స్థలంపై కోర్టులో కేసు ఉన్నప్పటికీ భవనం నిర్మిస్తున్నారని, దీనిపై మున్సిపల్ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. మాస్టర్‌ప్లాన్ నిబంధనలను తుంగలో తొక్కి అక్రమ నిర్మాణాలాకు పాల్పడుతుంటే అధికారులు ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. భూదాన్ భూములను కాపాడాల్సిన అధికారులే అవినీతికి కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. కబ్జా భూములను స్వాధీనం చేసుకోసుకుంటే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. సమావేశంలో పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గోనె శ్యాంసుందర్‌రావు, పెద్దపల్లి పురుషోత్తం, తుల అంజనేయులు పాల్గొన్నారు.

రూ.4కోట్ల భూ కబ్జాపై విచారణ

▶మొదటిపేజీ తరువాయి

విషయం తెలిసిందే. మంచిర్యాలకు చెందిన ఎం.రమేష్ 89వ సర్వే నెంబర్‌లో రోడ్డు విస్తరణ సందర్భంగా సగం కూలిపోయిన లాడ్జిని ఇద్దరు వ్యక్తుల నుంచి కొనుగోలు చేశారు. ప్రభుత్వ స్థలంగా ఉన్న 88వ సర్వే నెంబర్‌లోని 231 గజాల విస్తీర్ణంలో ఇద్దరు వ్యక్తుల కబ్జాలో ఉన్న లాడ్జి రోడ్డు విస్తరణ తరువాత 100 గజాలలోపే మిగిలింది. అయితే 2014 డిసెంబర్ 30న ప్రభుత్వం జారీ చేసిన 59 జీవో ప్రకారం అప్పటికే కబ్జాలో ఉన్న వ్యక్తుల పేరిట క్రమబద్ధీకరణ దరఖాస్తు దాఖలైంది. అప్పటికే లాడ్జిని కొనుగోలు చేసిన రమేష్ అంతకుముందు కబ్జాలో ఉన్న వారితో ఒప్పందం కుదుర్చుకొని వారితోనే రెగ్యులరైజేషన్ కోసం దరఖాస్తు చేయించినట్లు ఆర్టీఐ చట్టం ద్వారా సేకరించిన పత్రాలను బట్టి తెలుస్తోంది. రికార్డుల ప్రకారం కబ్జాలో ఉన్న 231 గజాల స్థలాన్ని ఇద్దరు వ్యక్తులకు పంచితే 115.5 గజాల చొప్పున రావాలి. ఈ మేరకు ఇద్దరు వ్యక్తులు క్రమబద్ధీకరణ దరఖాస్తు సమర్పించాల్సి ఉంది. ఈ మేరకు అప్పటి ఆర్డీవో ఇద్దరు వ్యక్తుల దరఖాస్తులపై 115.5 గజాలుగా పేర్కొన్నారు కూడా. అయితే సర్కారు భూమిని ఆక్రమించుకోవాలన్న ఆలోచనలో భాగంగానే కబ్జాలో ఉన్నట్లుగా చెపుతున్న ఇద్దరు వ్యక్తులు 115.5 గజాల స్థలాన్ని పెన్నుతో 232 గజాలుగా దిద్ది రెగ్యులరైజేషన్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. లాడ్జి స్థలాన్ని ఇల్లుగా పేర్కొన్నప్పటికీ, లాడ్జి వెనుక ఉన్న నాకా భవనం ముందున్న ఖాళీ స్థలాన్ని కలిపి దరఖాస్తు చేసుకున్నట్లు తెలిసినా రెవెన్యూ అధికారులు ఆగమేఘాల మీద ఆమోదం తెలిపారు. దీనికి అప్పటి తహసీల్దార్ కార్యాలయందే ప్రధాన బాధ్యత కాగా, ఆర్డీవో కార్యాలయం ఆమోదం తెలపడం వెనుక రాజకీయ ఒత్తిళ్లు పనిచేసినట్లు తెలుస్తోంది. రెగ్యులరైజేషన్ తరువాత 464 గజాల స్థలాన్ని రమేష్ తిరిగి కొనుగోలు చేసినట్లు రికార్డుల్లోకి రాగా, అధికారం అండగా భవన నిర్మాణ అనుమతులు కూడా లభించాయి.

కదిలిన రెవెన్యూ యంత్రాంగం

రూ.4కోట్ల విలువైన సర్కారు స్థలం కబ్జా అవుతున్న విషయాన్ని ఆధారాలతో సహా 'సాక్షి' వెలికితీయడంతో కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ స్పందించారు. ఈ మేరకు ఆర్‌డీవో శ్యామలాదేవిని విచారణాధికారిగా నియమించారు. రైల్వే స్టేషన్ ముందు నుంచి ఆర్టీసీ డిపో వరకున్న 88, 89, 90 సర్వే నెంబర్లు ప్రభుత్వ స్థలాలుగానే ఇప్పటికీ రికార్డులున్నాయి. 88 సర్వే నెంబర్‌లో ఉన్న భూమిలో పలు ప్రభుత్వ భవనాలు నిర్మించాలని కూడా గతంలో తహసీల్దార్లు నిర్ణయించారు. కానీ 88వ సర్వే నెంబర్‌లోని 464 గజాల స్థలం కళ్లు మూసి తెరిచేలోగా ప్రైవేటు వ్యక్తుల పరమైపోయింది. ఇంత విలువైన స్థలం అక్రమ పద్ధతుల్లో రెగ్యులరైజేషన్ అయిందనే అంశాన్ని కలెక్టర్ కర్ణన్ సీరియస్‌గా తీసుకున్నట్లు సమాచారం. ఆ భూమికి సంబంధించి అందుబాటులో ఉన్న రికార్డులన్నీ పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని ఆయన ఇన్‌చార్జి ఆర్డీవో శ్యామలాదేవిని ఆదేశించారు. దీంతో తహసీల్దార్ సదానందం, ఆర్‌డీవో శ్యామలాదేవి పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. ఈ భూమికి సంబంధించి విచారణాధికారిగా నియమించిన విషయాన్ని ఆర్డీవో శ్యామలాదేవి 'సాక్షి'తో మాట్లాడుతూ ధ్రువీకరించారు.

కబ్జాదారులు, అధికారుల్లో గుబులు

సర్కారు భూమిలో లాడ్జి నిర్మించి దశాబ్దాల పాటు వ్యాపారం చేసుకున్న వ్యక్తులు దానిని ఇల్లుగా చూపించడం ఒకెత్తయితే, రోడ్డు విస్తరణ తరువాత మిగిలిన స్థలానికి మూడింతలు కలుపుకొని రెగ్యులరైజేషన్‌కు దరఖాస్తు చేసుకోవడం రెవెన్యూ యంత్రాంగాన్ని కూడా కలవరపాటుకు గురిచేస్తోంది. ఆర్డీవో విచారణలో ఈ భూకబ్జా వెనుక అసలు భూబాగోతం వెలుగులోకి రావడం ఖాయమని భావిస్తున్నారు.

ఎమ్మెల్యే దివాకర్‌రావు రాజీనామా చేయాలి

- భూ కబ్జాపై సీబీసీఐడీతో విచారణ చేయించాలి
- టీడీపీ జిల్లా అధ్యక్షుడు బోడ జనార్దన్ డిమాండ్

మంచిర్యాలసిటీ: ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత గల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు తానే భూకబ్జాలకు పాల్పడుతున్నట్టుగా పత్రికల్లో కథనాలు వస్తున్న నేపథ్యంలో ఆయన వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు బోడ జనార్దన్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తనపై వస్తున్న భూకబ్జా ఆరోపణలపై తన పదవికి రాజీనామా చేసి సీబీసీఐడీతో విచారణ చేయించుకొని తన నిజాయితీని నిరూపించుకోవాలన్నారు. చెన్నూర్ ఎమ్మెల్యేపై కూడా భూములు కబ్జాలు,, అవినీతి ఆరోపణలు ఉన్నాయన్నారు. అవినీతికి తమ ప్రభుత్వం వ్యతిరేకమని, భూముల విషయంలో నిజాయితీగా వ్యవహరిస్తుందని ప్రకటించిన సీఎం కేసీఆర్‌కు పత్రికల్లో వచ్చే కథనాలు కనిపించడంలేదా అని ప్రశ్నించారు. భూకబ్జాలకు పాల్పడుతున్న ఎమ్మెల్యేలను వెంటనే పార్టీతోపాటు పదవికి రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ జిల్లా కోశాధికారి గోపతి మల్లేష్, ప్రచార కార్యదర్శి మేరడికొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బోడ జనార్దన్

కస్తూర్బాలో నీటి కష్టాలు





నీరు లేక టిఫిన్ ప్లేట్లు కడగలేదని చూపిస్తున్న విద్యార్థినులు.... మధ్యాహ్నం 3గంటలకు మినీ స్టేడియం బోరు వద్ద నీళ్లు పట్టుకుంటున్న విద్యార్థినులు

- నెల నుంచి పనిచేయని బోరు
- విద్యార్థినులు తాగేందుకూ నీళ్లు లేవు..
- రెండు రోజులకోసారి స్నానాలు
- కంపు కొడుతున్న మరుగుదొడ్లు
- చెన్నూర్ కేజీబీవీలో తీవ్ర ఇబ్బందులు

చెన్నూర్: బాలికల విద్యకు భరోసా ఇస్తూ ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెతున్నప్పటికీ అధికారుల నిర్ల క్ష్యం కారణంగా విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులకు గుర వుతున్నారు. బడిమానేసిన విద్యార్థినులను బడిబాట పట్టించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలను ప్రారంభించింది. ఇందులో విద్యార్థినులకు విద్యతో పాటు అన్ని వసతులు కల్పిం చాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీనికి తాజా ఉదాహరణ మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో నెల కొన్న దుస్థితే.. పాఠశాలలో ఉన్న బోరు మోటార్ చెడి పోవడంతో నీటిసౌకర్యం లేక విద్యార్థినులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలో సమస్యలు రాజ్యమేలుతున్నాయనే విషయాన్ని తెలుసుకున్న సాక్షి మంగళవారం మధ్నాహ్నం 1.40 గంటలకు విజిట్ చేయగా పలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆ సమయంలో విద్యార్థినులు అందరు వరండాలో కూర్చొ ని ఉన్నారు. వారిని పలకరించగా.. నెలరోజుల నుంచి నీటి సరఫరా సక్రమంగా లేక తీవ్ర ఇబ్బందులు పడుతు న్నామని ఆవేదన వ్యక్తం చేశారు. నీరులేక ఉదయం టిఫిన్ చేసిన ప్లేట్లను ఇప్పటికీ శుభ్రం చేసుకోలేదని తెలి పారు. మధ్యాహ్నం 12.30 గంటలకు భోజనం చే యా ల్సి ఉన్నప్పటికీ నీళ్లు లేకపోవడంతో ఇప్పటికీ చేయలే దని పేర్కొన్నారు. పాఠశాల పక్కన మినీ స్టేడియం ని ర్మాణం జరుగుతుండగా.. కాంట్రాక్టర్ దయతల్చి నీళ్లి స్తేనే భోజనం, స్నానాలు చేస్తున్నామని వాపోయారు.

నెల నుంచి ఇదే పరిస్థితి...

పాఠశాలలోని బోరు మోటార్ నెలరోజుల క్రితం చెడిపో యింది. పాఠశాల పట్టణానికి దూరంగా ఉండడంతో పాటు తాగునీటి సరఫరాకు ఎలాంటి అవకాశం లేదు. ఇందులో 190 మంది విద్యార్థినులు ఉండగా.. ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకునేంత వరకు నీటి కష్టాలు ఎదుర్కొంటున్నారు. పాఠశాల పక్కనే మినీ స్టేడియం నిర్మాణం కోసం కాంట్రాక్టర్ బోరు నిర్మించారు. పాఠశా లలో మోటార్ చెడి పోయి నీటికోసం కష్టమవుతోందని చెప్పడంతో సదరు కాంట్రాక్టర్ పనులు జరిగే సమయంలో మోటార్ ద్వారా పాఠశాలకు నీటిని అందజేస్తున్నారు. ఉదయం ఇచ్చిన నీళ్లు అల్పాహారం తయారీకి, కాలకృత్యాలు తీర్చుకోవ డానికి మాత్రమే సరిపోతున్నాయి. దీంతో విద్యార్థినులు వంతుల వారీగా రెండురోజులకోసారి స్నానాలు చేస్తు న్నామని తెలిపారు. నీళ్లు లేక మరుగుదొడ్లు దుర్వాసన వెదజల్లుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థినులు ఉదయం అల్పాహారం తిన్న తర్వాత నీళ్లు లేకపోవడం తో ప్లేట్లు కడకగకుండానే ఉంచాల్సిన పరిస్థితి నెల కొంది. మళ్లీ మధ్యాహ్న కాంట్రాక్టర్ నీళ్లిస్తే సరి.. లేక పోతే పిల్లలు పస్తులకు కష్టాలే.



పనిచేయని ఆర్వో ప్లాంట్

విద్యార్థినులకు స్వచ్ఛమైన నీటిని అందజేసేందు కు పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ చెడిపో యింది. కిచెన్ షెడ్డు లేకపోవడంతో స్టాక్ రూం పక్కనే బయట వంట చేస్తున్నారు. పాఠశాల ప్రాం గణంలో నీరు నిచిలి బురదమయంగా మారింది. బోరు ప్రాంతంలో నీరునిలిచి చెరువును తలపి స్తోంది. తాగునీటి సరఫరా కోసం నిర్మించిన ట్యాం క్‌కు పై కప్పులు లేకపోవడంతో ప్రమాదకరంగా మారింది. విద్యార్థినులు రాత్రి సమయంలో బయ టి వెళ్తే ట్యాంక్‌లో పడే అవకాశం లేకపోలేదు.

కొందరు ఇంటికి పోతుండ్లు..



పాఠశాలలో నీటి సరఫరా సక్రమంగా లేకపోవడం తో కొందరు ఇండ్లకు పోతుండ్లు. నీరులేక మేమంతా దినదిన గండంగా గడుపుతున్నం. ఇన్‌చార్జి ఎస్‌వో రెండుసార్లు మోటార్ బాగు చేయించినా మళ్లీ ఖరాబైంది. మా గోడు వినేవారే లేరు. జిల్లా అధికారులు స్పందించి పాఠశాలలో నీటి సమస్యలను పరిష్కరించాలి. తాగేందుకు స్వచ్ఛమైన నీటిని అందించాలి.

-సౌమ్య, విద్యార్థిని

మా కష్టాలు తీర్చాలి..



నీరులేక సరిగా స్నానం చేయలేకపోతున్నం. మరుగు దొడ్లు కంపు కొడుతున్నయ్. సమయానికి తిండిలేదు. మా సమస్యలను పరిష్కరించాల్సిన ఇన్‌చార్జి ఎస్‌వో, అధికారులు సరిగా పట్టించుకుంటలేరు. మాకు ఇంగ్లిష్ టీచర్ కూడా లేదు. ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. జిల్లా కలెక్టర్ స్పందించి రెగ్యులర్ ఎస్‌వోను నియమిం చాలి. పాఠశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- మహారాణి, విద్యార్థిని

చెంచుకాలనీలో కార్డెన్‌సర్చ్

మందమర్రి(చెన్నూర్): మున్సిపాలిటీ పరిధిలోని బస్టాండ్ చెంచు కాలనీలో మందమర్రి సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం తెల్లవారు జామున కార్డెన్ సర్చ్ నిర్వహించారు. సీఐ రాంచందర్ ఆధ్వర్యంలో ఎస్సైలు ప్రదీప్‌కుమార్, ప్రేమ్‌కుమార్, శ్రీకాంత్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు. అనుమతి పత్రాలు లేని 27 ద్విచక్రవాహనాలు, రెండు ఆటోలు, ఒక ట్రాలీని స్వాధీన పరుచుకున్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ కాలనీల్లోనూ ఇంటింటి సోదా చేపట్టారు. ఈ సంద ర్భంగా సీఐ మాట్లాడుతూ.. అపరిచిత వ్యక్తులు ఎవరై నా సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాల న్నారు. అలాగే కాలనీల్లో ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సహకరించాలని ఆయన కోరారు. గుడుంబా తయారు చేసినా, విక్ర యించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా కాలనీ సమస్యలను పలువురు సీఐ దృష్టికి తీసుకువచ్చారు. వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడుతానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని పోలీసుస్టే షన్ల సిబ్బంది పాల్గొన్నారు.



పట్టుబడిన వాహనాలతో సీఐ రాంచందర్, ఎస్సైలు

విరేచనాలతో బాలుడి మృతి



మృతి చెందిన రాథోడ్ నితేష్

నార్నూర్(ఆసిఫాబాద్): మండ లంలోని కొత్తపల్లి–హె చ్‌కు చెందిన రాథోడ్ నితేష్ (2) అనే గిరిజన బాలుడు విరేచనాలతో బాధపడుతూ మంగళ వారం మృతి చెందాడు. సోమవారం సాయంత్రం చిన్నారికి మూడుసార్లు వాంతు లు, విరేచనాలు కావ డంతో కుటుంబ సభ్యు లు వెంటనే మండల కేంద్రంలోని పీహెచ్ సీకి తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని ఉట్నూర్ ప్రభుత్వ ఆస్పత్రికి రిఫర్ చేశారు. ఈక్రమంలో అక్కడ చికత్స పొందుతూ మృతి చెందినట్లు మృత్యుడి తండ్రి విజయ్ తెలిపారు.

ట్రాక్టర్ మీద పడి కూలీ మృతి

బెల్లంపల్లి: బెల్లంపల్లి మండలం సుబ్బారావుపల్లి గ్రామ శివారులో మంగళవారం ప్రమాదవశాత్తు ట్రాక్టర్ మీదపడి కూలీ మృతి చెందాడు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. కృష్ణా జిల్లా చెంగళ్లపాడుకు చెందిన షేక్ బాజీ (25) జీవనోపాధి కోసం కొన్ని నెలల క్రితం సుబ్బారావుప ల్లికి వచ్చాడు. మంగళవారం ఓ పొలంలో ట్రాక్టర్ కూరుకుపోవడంతో దానిని బయటకు తీసే క్రమంలో ట్రాక్టర్ మీద పడి బాజీ అక్కడికక్కడే మృతి చెండాడు. తాళ్ల గురిజాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఏడుగురు రౌడీషీటర్ల బైండోవర్



నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రానికి చెందిన ఏడుగురు రౌడీషీటర్లను తహ సీల్దార్ ఎదుట మంగళవారం బైండోవర్ చేసినట్లు పట్టణ సీఐ జాన్ దివాకర్ తెలిపారు. గణేశ్ ఉత్సవాలు, బక్రీద్ సందర్భంగా ముందు జాగ్రత్తగా వీరిని అదుపులోకి తీసుకొని బైండోవర్ చేసినట్లు పేర్కొ న్నారు. పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని, మత విద్వే షాలకు తావులేకుండా ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యం

ఇచ్చోడ(బోథ్): మండలకేంద్రానికి సమీపంలోని అయప్ప ఆలయం వద్ద గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యమైనట్లు ఎస్సై మోహన్ తెలిపారు. మంగళవారం ఆయన పోలీస్‌స్టేషన్‌లో వివరాలు వెల్లడించారు. అంగవై కల్యం ఉన్న గుర్తు తెలియని సుమారు 60 ఏళ్ల వ్యక్తి అయప్ప ఆలయం పక్కన చెట్ల పొదలలో వారం క్రితం ఉరేసుకొని ఆత్యహత్యకు పాల్పడి నట్లు తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు శవం పూర్తిగా కుళ్లిపోయి గుర్తు పట్టలేని విధంగా మారినట్లు పేర్కొన్నారు. పోస్టుమార్టం అనం తరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

తమ్ముడిపై కత్తితో దాడి

- పరిస్థితి విషయం
- రాజూరాలో అన్నదమ్ముల మధ్య స్థల వివాదం

ఖానాపూర్: మండలంలోని రాజూరా పంచాయతీ పరిధి చందునాయక్ తండాలో అన్నదమ్ముల మధ్య తలెత్తిన స్థల వివాదం తీవ్ర ఘర్షణకు దారి తీసింది. తమ్ముడిపై అన్న కత్తితో దాడి చేయగా అతడి పరిస్థితి విష మంగా ఉంది. పెంబి ఎస్సై సంజీవ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... తండాకు చెందిన లావుడ్యా గోపిచంద్, హరిలాల్ అనే అన్న దమ్ముల మధ్య కొంత కాలంగా ఇంటి ముందు గల వాకిలి విషయమై వివాదం నడుస్తోంది. ఇదే విషయమై సోమవారం రాత్రి అన్నదమ్ము లిద్దరూ గొడవ పడ్డారు. ఈ క్రమంలో తమ్ముడు గోపిచంద్‌ను అన్న హరిలాల్ కత్తితో పొడిచాడు. తీవ్రగాయాలైన గోపిచంద్‌ను స్థానికులు వెంటనే 108లో నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతడి పరిస్థితి విషమంగా ఉంది. ఈమేరకు హరిలాల్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఒడిశా, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, తూర్పు, పశ్చిమ తీర ప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్ గంగా పరివాహక ప్రాంతాలు, జార్ఖండ్, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, తూర్పు రాజస్తాన్, దక్షిణ హరియాణా, ఢిల్లీల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయి. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో కూడా అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తాయి.

గుంటూరు వాతావరణం

గరిష్టం కనిష్టం

35.6°/24.8°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.1	28.5
కోల్‌కతా	32.7	27.3
బెంగళూరు	28.0	21.1
ముంబై	31.3	22.2
చెన్నై	31.8	27.3

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
ఒంగోలు	36.9/25.3	కర్నూలు	34.0/24.8
గుంటూరు	35.6/24.8	రాజమండ్రి	34.0/24.5
విజయవాడ	35.4/25.2	నల్లగొండ	33.6/26.0
నెల్లూరు	35.1/26.1	శ్రీకాకుళం	33.1/26.0
ఖమ్మం	34.8/22.0	విజయనగరం	33.1/26.0
వరంగల్	34.6/25.0	హైదరాబాద్	32.9/23.1
అనంతపురం	34.6/24.5	రంగారెడ్డి	32.9/23.1
కాకినాడ	34.4/26.5	విశాఖపట్నం	32.3/26.8
తిరుపతి	34.4/24.0	మహబూబ్‌నగర్	32.3/23.6
కడప	34.3/25.0	కరీంనగర్	31.8/23.5
చిత్తూరు	34.3/24.0	నిజామాబాద్	30.6/22.5
ఏలూరు	34.0/27.5	మెదక్	30.4/20.5
తాడేపల్లిగూడెం	34.0/27.5	ఆదిలాబాద్	29.6/20.8

బుల్లితెర www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30 ఎలక్షన్ డే
ఉ.09.30 ఎలక్షన్ డే
ఉ.10.00 ఎలక్షన్ డే
ఉ.10.30 ఎలక్షన్ డే
మ.02.30 ఎలక్షన్ డే
సా.04.30 ఎలక్షన్ డే
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 అయ్యప్ప దీక్ష
ఉ.09.30 స్నేహగీతం
మ.12.00 రగడ
మ.03.00 నా ఇష్టం
రా.09.00 ఇడియట్



మూవీస్ నౌ
ఉ.06.30 ల్యాండ్ ఆఫ్ ద డెడ్
ఉ.08.20 ద బౌర్న్ అల్టిమేటం
ఉ.10.30 బిగ్ హీరో 6
మ.02.25 యాంట్-మ్యాన్
సా.06.25 సూపర్‌మ్యాన్ 3



హెచ్‌బీవో
ఉ.06.16 ప్యాసింజర్ 57
ఉ.09.25 ఫూల్స్ గోల్డ్
ఉ.11.28 స్టెప్ అప్
సా.06.55 10,000 బి.సి.
రా.09.00 గెట్ స్మార్ట్



స్టార్ గోల్డ్
ఉ.09.30 చాందినీ చౌక్ టు చైనా
మ.12.45 కృష్ణా కాటేజ్
మ.03.30 ప్రేమ్ రతన్ ధన్ పాయో
సా.06.55 సింగం
రా.10.00 విధ్వంసక్:ద డెస్ట్రాయర్



మా మూవీస్
ఉ.07.00 మళ్లీ మళ్లీ ఇది రానిరోజు
ఉ.09.00 మాస్
మ.12.00 జోకర్
మ.03.00 అల్లరి బుల్లోడు
సా.05.00 100% లవ్



జీ సినిమా
ఉ.04.45 క్యోం! హో గయా నా
ఉ.07.57 ఫటా పోస్టర్ నిఖ్‌లా హీరో
మ.02.45 ఆర్యా
సా.06.05 మేరా బద్లా: రివెంజ్
రా.09.00 ఇంటర్నేషనల్ రౌడీ

తిరుమల సమాచారం

తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీగా తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 5 కంపార్టుమెంట్లు మాత్రమే నిండాయి.


సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – 3 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు – 15 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు – 25 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు – 10 ఖాళీ ఉన్నాయి

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – 250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం – 200 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం – 230 ఖాళీ ఉన్నాయి
బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం



బాసర ఆలయ సమాచారం

బాసర: అన్నదానం.. రోజూ 12.30 గంటలకు ప్రారంభం

శ్రీసరస్వతీ అమ్మవారి ఆలయంలో నిత్యపూజలు, దర్శనవేళలు:

ఉదయం: 4గంటలకు ఆలయ ద్వారం తెరుచుట, 4.05 నుంచి 4.15 వరకు మేలుకొల్పు (గర్భాలయం శుభ్రంచేయడం), అభిషేకపూజ సామగ్రి, వాయిద్యాములతో గర్భలాయంలోనికి తీసుకరావడం, 4.15కు భక్తులకు అమ్మవారి ముఖమండప ప్రవేశం, 4.30కు అభిషేకం, తదుపరి అమ్మవారి మూలవిగ్రహదర్శనం, జలప్రాక్షణ, 6.30కు అమ్మవారికి ప్రాతఃకాల మహాహారతి, 7.30 నుంచి ఆర్జిత సేవలు.

మధ్యాహ్నం: 12.05 నుంచి 12.30 వరకు అమ్మవారికి నైవేద్య ఆరాధన, ఒంటిగంటకు ద్వార బంధనం, 2కు ద్వారం తెరుచుట, 2నుంచి సాయంత్రం 6వరకు సర్వదర్శనం, ఆర్జితసేవలు, 6.30కు అమ్మవారి ప్రదోశకాల పూజ నిర్వహించబడును.

రాత్రి: 7.05 నుంచి 7.25 వరకు అమ్మవారికి పూజలు... 7.30కు మహాహారతి, మంత్రపుష్పం, వేదస్వస్తి, 8.20కు అమ్మవారికి ఏకాంత సేవపూజ, 8.30కు ద్వారబంధనం.

ఫోన్ నంబర్లు

గదుల విచారణ	08752 255550
ఈవో	94910 00656
సూపరింటెండెంట్	94411 29737
వైశ్యసత్రం	08752 255521
బ్రాహ్మణసత్రం	08752 255522





Padi-Panta

వరి పంటలో కలుపు యాజమాన్య పద్ధతులు

డ్రమ్‌సీడర్ ద్వారా వరి నాటుకుంటే మంచిది

చెన్నూర్‌రూరల్: శ్రీవరి సాగులో డ్రమ్‌సీడర్ ద్వారా వరి నాటుకుంటే కలుపును సులభంగా నివారించవచ్చని చెన్నూర్ మండల ఏవో ప్రేమ్‌కుమార్ తెలిపారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో వర్షాలు కురవక కేవలం బోరుబావులు ఉన్న రైతులు మాత్రమే వరి పంట సాగుకు సిద్ధమయ్యారు. బోరుబావుల కింద వరి సాగు చేసే రైతులు ఈ పద్ధతి పాటిస్తే ఖర్చు తక్కువగా ఉంటుంది. శ్రీ పద్ధతిలో డ్రమ్‌సీడర్ ద్వారా వరి వరుసలో నాటిన వరిలో వరి మొక్కలు వరుసలో ఉంటాయి. దీనిలో కోనోవీడర్ ద్వారా కలుపును సులభంగా నియంత్రిచవచ్చు. నాట్లు వేసిన, వెదజల్లిన వరి పొలాల్లో కలుపును సులభంగా నియంత్రించవచ్చు. కూలీల ద్వారా కలుపును నియంత్రించవచ్చు. కూలీల ద్వారా కలుపు నియంత్రణ ఖర్చు, సమయంతో కూడుకున్నది. అందువల్ల వరి వరుసలో వేసుకున్నట్లయితే కలుపు నియంత్రణ సులువుగా ఉంటుంది. ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు మాత్రమే రసాయనిక ఎరువులు, పురుగు మందులను మాత్రం అవసరం మేరకు కలుపు రకాన్ని బట్టి వాడుకోవాలి. కలుపు నియంత్రణకు పిచికారీ చేసేందుకు తైవాన్ స్ప్రేయర్ కన్నా చేతిపంపును వాడడం మంచిది. వరి నాటిన 2నుంచి5 రోజుల తరువాత కలుపు పెరగకుండా, బుటాక్లోర్ 50వాతం ఈసీ మందును ఎకరానికి 1–1.5లీ. పిచికారి చేసుకోవాలి. వరి నాటిన 5 రోజల వరకు ఆక్సా డయార్జిల్ 80శాతం 25 కిలోల ఇసుకతో కలిపి పిచికారీ చేసుకోవాలి. నాటు వేసిన 14– 15 రోజుల తర్వాత సైమలోఫాప్ బ్యుటైల్ 10శాతం ఈసీ 80 గ్రాములు కలుపు నివారణకు పిచికారీ చేయాలి. వరి నాటిన 8 నుంచి 10 రోజల తరువాత పైరజోసల్ఫ్యూరాన్ 5శాతం 80 గ్రాములు పిచికారీ చేసుకోవాలి. నాటిన 15 రోజులకు ఇదాక్సీ సల్ఫ్యూరాన్ 15శాతం 50 గ్రాములు తీసుకుని పిచికారీ చేయాలి. 25 రోజుల నుంచి 30 రోజల్లో 2,4, డి సోడియం 80శాతం 500ల గ్రాములు పిచికారీ చేసుకోవాలి. గడ్డి, వెడల్పాటి కలుపు నివారణకు బెన్ సల్ఫ్యూరాన్ మిథైల్ 0.6శాతం+ పైటిలాక్లోర్ 6శాతం 4కి.గ్రాములు పిచికారీ చేసుకోవాలి. కలుపు మందులు పిచికారి చేసే సమయంలో ఇతర కీటకనాశనులు, ఎరువులు, జీవ ఎరువుల్లో కలుపకూడదు.



డ్రమ్‌సీడర్ ద్వారా వరినాట్లు వేస్తున్న దృశ్యం(ఫైల్)

బ్యాంకులు బంద్

మంచిర్యాలఅగ్రికల్చర్: ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణ దిశగా తీసుకుంటున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా జిల్లాలో బ్యాంకు ఉద్యోగులు బంద్ పాటించారు. యూనైటెడ్ ఫోరం ఆఫ్ యూనియన్లు ఇచ్చిన దేశవ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా మంగళవారం జిల్లాలో బ్యాంకు ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. జిల్లాలో 54 బ్యాంకుల వరకు బంద్‌లో పాల్గొన్నాయి. లావాదేవీలు నిలిచిపోయాయి. దీంతో ఖాతాదారులు ఇబ్బందులు పడ్డారు. ఇందులో ఎస్‌బీఐ ఉద్యోగుల సంఘం రీజనల్ కార్యదర్శులు కె.శ్రీనివాస్, భిక్షపతి, ఉద్యోగులు వెంకటేశ్, రాందాస్, భిక్షపతి, రామకృష్ణ, రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న బ్యాంకు ఉద్యోగులు



చికెన్ (సుగుణ)

స్కిన్	స్కిన్‌లెస్
120	140

భవిష్యం

మేషం: పనుల్లో జాప్యం. ఆరోగ్యసమస్యలు. దూరప్రయాణాలు. సోదరులతో విభేదాలు. శ్రమ తప్ప ఫలితం ఉండదు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

వృషభం: బంధువర్గం నుంచి ఒత్తిడులు. ఆధ్యాత్మిక చింతన. పనులు ముందుకు సాగవు. ప్రయాణాల్లో మార్పులు. దైవదర్శనాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.



మిథునం: నూతన వ్యక్తుల పరిచయం. శుభవార్తలు వింటారు. కొత్త విషయాలు తెలుస్తాయి. విద్యార్థుల కలలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

కర్కాటకం: శ్రమ తప్పకపోవచ్చు. కొన్ని వ్యవహారాలు ముందుకు సాగవు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఆకస్మిక ప్రయాణాలు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

సింహం: సన్నిహితులతో ఉత్సాహంగా గడుపుతారు. సేవలకు గుర్తింపు రాగలదు. ఆహ్వానాలు అందుతాయి. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

కన్య: రుణదాతల ఒత్తిడులు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువులతో తగాదాలు. అనారోగ్యం. ఊహించని ప్రయాణాలు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

తుల: ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం. ఆస్తి విషయాలలో ఒప్పందాలు. వాహనయోగం. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఒడిదుదుకులు తొలగుతాయి.

వృశ్చికం: చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. పలుకుబడి పెంచుకుంటారు. విద్య, ఉద్యోగావకాశాలు పొందుతారు. వృత్తి, వ్యాపారాలు సజావుగానే సాగుతాయి.

ధనుస్సు: పనుల్లో ఆటంకాలు. దుబారా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. దూరపు బంధువుల కలయిక. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు.

మకరం: ఆదాయానికి మించి ఖర్చులు. ప్రయాణాలు వాయిదా. పనులలో ఆటంకాలు. స్నేహితులతో కలహాలు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

కుంభం: శుభకార్యాలలో పాల్గొంటారు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలలో పురోభివృద్ధి. ఉద్యోగులకు ఒత్తిడులు తొలగుతాయి.

మీనం: చిరకాల మిత్రులను కలుసుకుంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. వాహనయోగం. వ్యాపారాలు సజావుగా సాగుతాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

– సింహంభట్ల సుబ్బారావు

హలో సాక్షి..

మంచిర్యాల టౌన్(ఆర్‌సీ)	9010204423
మంచిర్యాల సిటీ	9603505050
మంచిర్యాల క్రైం	7396097175
మంచిర్యాల అర్బన్	9866342353
మంచిర్యాల అగ్రికల్చర్	9985600781
హాజీపూర్	9849248188
శ్రీరాంపూర్	9063117769
నస్పూర్	9177778751
లక్షెట్టిపేట	9849954456
దండేపల్లి	9963306884
జన్నారం	9492132722

సాక్షి మంచిర్యాల

మన మంచిర్యాల

బుధవారం | ఆగస్టు | 23 | 2017



ఆటో అన్న అతి వద్దు..

పట్టణంలో ఆటో డ్రైవర్లపై పెరుగుతున్న ఫిర్యాదులు

- ఇష్టారీతిన వ్యవహరిస్తున్న ఆటోవాలాలు
- ఇబ్బందులకు గురవుతున్న ప్రయాణికులు



బస్టాండ్ వద్ద బస్సు దిగగానే ప్రయాణికుల ఎదుట తెచ్చి పెడుతున్న ఆటోలు

మంచిర్యాలక్రైం: ఆటో..ఎంతో మందికి బతుకు బండి. నిరుద్యోగులు, నిరుపేదల జీవనోపాధికి పెద్ద దిక్కు. కష్టపడి ఆటో నడిపితేనే కుటుంబం గడిచేది. ఇటువంటి రంగంలో స్వీయ క్రమశిక్షణ, ఆత్మగౌరవం ఎంతో ముఖ్యం. కానీ కొంత మంది ఆటో వాలాల అతి చొరవ ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారుతోంది. ఇష్టారీతిన ఆటో నడపడం, ప్రయాణికుల ముందు వెళ్లి నిలపడం, ఇబ్బందికరంగా వ్యవహరించడం పట్టణంలో రోజురోజుకూ పెరిగిపోతోంది. ట్రాఫిక్ పోలీసులకు ఆటోల మీద ఇటీవల ఫిర్యాదుల సంఖ్య పెరగడమే ఇందుకు నిదర్శనం.

మంచిర్యాల పట్టణంలోని రద్దీ ప్రాంతాలు రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్, బెల్లంపల్లి, ఐబీ చౌరస్తాలో ఆటో డ్రైవర్లు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. వేగంగా ప్రయాణికుల ముందుకు ఆటోలు తీసుకొచ్చి అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. రైల్వే స్టేషన్ పరిధిలో ఇది ఎక్కువగా జరుగుతోంది. రైలు దిగగానే ఆటోవాలాలు ప్రయాణికుల వెంట పడుతున్నారు. ప్రయాణికుడికి ఇష్టం లేకున్నా, ఆటోను పిలవకున్నా ఎక్కడికెళ్లాలి, ఎటు వెళ్లాలి, రండి అంటూ ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో అవసరమైతే పిలుస్తాం కదా ఎందుకు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ప్రయాణికులు ఆటో డ్రైవర్లతో గొడవ పడుతున్న సందర్భాలు కూడా చోటు చేసుకుంటున్నాయి. ఇక రోడ్డున నడుచుకుంటూ వెళ్తున్న వారి పట్ల సైతం ఆటోడ్రైవర్లు అతిగా ప్రవర్తిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఆటో కావాలా, ఎటు వెళ్లాలి అంటూ విసిగిస్తున్నారని ఫిర్యాదులు అందుతున్నాయి.

ఇష్టారీతి వ్యవహారం...

పట్టణంలోని ఐబీ, బెల్లంపెల్లి చౌరస్తాలో ఆర్టీసీ బస్ ఆగితే చాలు అటు వైపు నుంచి ఒకటి, ఇటువైపు నుంచి వస్తూ ఆటోలు బస్ ముందు వాలుతున్నాయి. కొన్ని సందర్భాల్లో ప్రయాణికులు బస్‌లో నుంచి దిగక ముందే వెంటపడుతున్నారు. దీనికితోడు అసభ్యకరంగా ప్రవర్తించడం కూడా ఎక్కువవుతుందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. బస్ కోసమో, వారికి సంబంధించిన వారి కోసం ఎదురుచూస్తుంటో ఆటోలతో చక్కర్లు కొడుతూ ఎక్కడికి వెళ్లాలంటూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని అంటున్నారు. ఆటో కావాలా అంటూ వెంటపడుతున్నారని ప్రయాణికులు చెబుతున్నారు. మరోవైపు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నా ట్రాఫిక్ పోలీసులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అవసరం ఉంటే పిలుస్తాం కదా



అవసరం ఉంటే ఆటోను పిలుస్తాం. కానీ పట్టణంలో కొంత మంది అవసరం లేదని చెబినా వినకుండా వెంటపడి అడుగుతుఆన్నరు. పదేపదే అడగడం వల్ల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ట్రాఫిక్ పోలీసులు పట్టించుకోవాలి.

– స్వర్ణలత, మంచిర్యాల

ఇబ్బందిగా ఉంది



రైలు దిగి బయటకు రాగానే ఆటో డ్రైవర్లు మీదకు వస్తున్నారు. ఒకేసారి నలుగురు, ఐదుగురు వస్తూ ఎటు వెళ్లాలంటూ వెంటపడుతున్నారు. ఏకంగా చేతిలో లగేజిని లాక్కుని ఆటోలో పెట్టుకునేలా వ్యవహరిస్తున్నారు.

– సత్యవతి, మంచిర్యాల

దృష్టికి తీసుకొస్తే చర్యలు

ఆటో డ్రైవర్లు ప్రయాణికుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా, వేధింపులకు గురిచేసినా ట్రాఫిక్ పోలీసుల దృష్టికి తీసుకురావాలి. దృష్టికి తీసుకొస్తే చర్యలు తీసుకుంటాం. 100 నెంబర్‌కు ఫోన్ చేసి కూడా ఫిర్యాదు చేయొచ్చు. ప్రయాణికులు నిర్భయంగా ఫిర్యాదు చేయాలి.

– అనిల్‌కుమార్, ట్రాఫిక్ సీఐ, మంచిర్యాల

రోడ్డు బాగు చేయండి





జన్నారం: కాలు కింద పెడితే మడమ మంటి బురదలో మునుగుతుంది. బైక్‌లతో పోతే స్లిప్ అయి కింద పడుతున్నాం. అధ్వానంగా ఉన్న మా రోడ్డును పట్టించుకోవాలే. మండలంలోని రేండ్లగూడ నుంచి రూప్‌నాయక్ తండా వరకూ గల మట్టి రోడ్డు చాలా బురదగా మారింది. అధికారులు పట్టించుకుని రోడ్డు బాగు చేయించాలి.

– లావుడ్యా వినోద్, రూప్‌నాయక్ తండా

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010204423

న్యూస్ బాక్స్

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు



దివ్యాంగులకు కేక్ తినిపిస్తున్న ఏఎస్సై భవాని

మంచిర్యాలక్రైం: సినీ హీరో చిరంజీవి జన్మదిన వేడుకలు పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ మనాసి దివ్యాంగుల పునరావాస కేంద్రంలో జై చిరంజీవ ప్రజాసేవ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్సై భవానిసేన్ పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం దివ్యాంగులకు స్వీట్లు, పండ్లు, కేక్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో చిరంజీవి ప్రజా సేవ సొసైటీ జిల్లా అధ్యక్షుడు కోయల్‌కార్ రమేశ్, కోశాధికారి పుప్పాల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు మహేష్‌కుమార్, యువతరం అధ్యక్షుడు తిరుపతి, క్రాంతి, అజయ్, సాయి పాల్గొన్నారు.

రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ

మంచిర్యాలఅర్బన్: ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా మంచిర్యాల నృత్యకళా సమాఖ్య ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు మంగళవారం పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకుడు హనుమండ్ల మధు, జిల్లా అధ్యక్షుడు రాకం సంతోష్, ప్రధానకార్యదర్శి సురేందర్, అర్జున్, లక్ష్మన్, సది, మనోహర్, గిరి, రమేశ్, సాగర్, వెంకటేశ్ పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

బాధిత కుటుంబాలకు పరిహారం అందజేత



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

మంచిర్యాలఅగ్రికల్చర్: పట్టణంలో ఏప్రిల్ 9న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పేలి మృతి చెందిన జుమ్మిడి రాజమ్మ కుటుంబానికి ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు సోమవారం పరిహారం అందజేశారు. పట్టణంలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌజ్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో రూ. 3.50 లక్షల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ డీఈ పి. నాగేశ్వర్‌రావు, ఏడీ స్వామి, ఏఈ శ్రీనివాస్, 8వ వార్డు కౌన్సిలర్ దెబ్బటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహా రుద్రాభిషేకం



పూజలో పాల్గొన్న ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి జనక్‌ప్రసాద్ దంపతులు

నస్పూర్: శ్రీరాంపూర్‌లోని శ్రీభక్తాంజనేయ ఆలయంలో మంగళవారం మహారుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు కొమ్మెర సత్యనారాయణశర్మ, విజయ్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. గత నెలరోజులుగా నిర్వహిస్తున్న మహారుద్రాభిషేకం పూజలు మంగళవారంతో ముగిశాయి. ముగింపు పూజా కార్యక్రమాల్లో భాగంగా సామూహిక కుంకుమ పూజలు, అన్నదానం నిర్వహించారు. ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జనక్‌ప్రసాద్ దంపతులు పాల్గొని పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు రాళ్ళబండి రాజన్న, సూర్యనారాయణ, రాజు, రాయమల్లు, సింగాపూర్ సర్పంచ్ మల్లెత్తుల రాజేంద్రపాణి, తాళ్ళపల్లి సర్పంచ్ ఐత శంకర్ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

చినుకు పడితే చిత్తడే



లక్సెట్టిపేట: మండలంలోని ఎల్లారం గ్రామ పంచాయతీ పరిధి పాత ఎల్లారం గ్రామ రోడ్డు వర్షానికి బురదమయంగా మారుతోంది. రాకపోకలు సాగించాలంటే కష్టంగా ఉంది. గ్రామానికి వెళ్లేందుకు ఉన్న ఒక్క రోడ్డు చిన్నపాటి వర్షానికి బురదమయంగా మారుతుంది. పంచాయతీ అధికారులు పట్టించుకుని రహదారికి మరమ్మతు చేయించాలి.

– బిల్ల మొగిలి, ఎల్లారం

నారాయణరావుకు లయన్స్‌క్లబ్ అంతర్జాతీయ అవార్డు



బెల్లంపల్లి: బెల్లంపల్లి లయన్స్‌క్లబ్ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ దుద్దిళ్ల నారాయణరావుకు లయన్స్‌క్లబ్ అంతర్జాతీయ అవార్డు వరించింది. క్లబ్‌లో సుదీర్ఘకాలం నుంచి పని చేస్తున్న నారాయణరావు గతేడాది రీజియన్‌లో అత్యధికంగా సభ్యత్వం చేయించినందుకుగాను అంతర్జాతీయ సిల్వర్ సెంటేరియల్ లయన్ అవార్డు దక్కింది. ఈమేరకు అంతర్జాతీయ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ నరేష్ అగర్వాల్ అవార్డును ప్రకటించారు. ఈ సందర్భంగా నారాయణరావును పలువురు అభినందించారు.

నేటితో ముగియనున్న దరఖాస్తు గడువు

కాగజ్‌నగర్‌రూరల్: బేర్‌ఫుట్ టెక్నీషియన్ ఉద్యోగాల కోసం కుమురంభీం జిల్లాలో పనిచేసేందుకు సివిల్ ఇంజినీరింగ్, డిప్లొమా ఉత్తీర్ణులైన 18 నుంచి 44 ఏళ్లలోపు ఎస్టీ, ఎస్సీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి తెలిపారు. ఎస్సీలకు ఒక పోస్టు, ఎస్టీలకు 11 పోస్టులు కేటాయించినట్లు పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు కుమురంభీం జిల్లా వాసులు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల కుటుంబాల్లో ఎవరైనా ఒకరు ఉపాధి హామీ పథకంలో పనిచేసి ఉండాలని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు www. adilabad. telangana. gov. in ద్వారా బుధవారం లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

మంచిర్యాల సీఐ పోస్టుకు జోరుగా పైరవీలు

- క్యూలో నలుగురు ఇన్‌స్పెక్టర్లు
- హైదరాబాద్ స్థాయిలో మరో సీఐ ప్రయత్నం
- గణేష్ చతుర్థి తరువాత పోస్టింగ్‌కు అవకాశం

సాక్షి, మంచిర్యాల: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సీఐ పోస్టుకు పెద్ద ఎత్తున డిమాండ్ ఏర్పడింది. ఈ పోస్టు కోసం ఎంత ఖర్చు అయినా వెచ్చించేందుకు పలువురు పోలీసు అధికారులు సిద్ధంగా ఉన్నారు. జిల్లా కేంద్రంగా ఉన్న మంచిర్యాలలో పట్టణ లా అండ్ ఆర్డర్‌కు సంబంధించి ఏకైక పోలీస్‌స్టేషన్ కావడమే డిమాండ్‌కు కారణం. ఇక్కడ ఆదాయ వనరులకు కొదవలేదు. ఇక్కడ సుమారు 22 నెలల పాటు పనిచేసిన డి.సుధాకర్‌ను ఇటీవలే బదిలీ చేశారు. సుధాకర్‌ను అకస్మాత్తుగా బదిలీ చేసి, రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు అటాచ్ చేయడం వెనుక బలమైన కారణాలే ఉన్నాయి. జిల్లా కేంద్రం కాకముందు నుంచి మంచిర్యాలలో సాగిన పలు భూదందాల్లో పోలీసుల పాత్ర కాదనలేని నిజం. భూ ఆక్రమణలకు పాల్పడ్డ పలువురు నేతలకు అండగా మంచిర్యాలలో పోలీస్ యంత్రాంగం వ్యవహరించిందనే ఆరోపణలున్నాయి. అలాగే రియల్ ఎస్టేట్ వివాదాల్లో కూడా మంచిర్యాల పట్టణ పోలీసుల పాత్ర పలు సందర్భాల్లో చర్చనీయాంశమైంది. కాగా జిల్లాలో గతంలో ఎస్‌ఐలుగా పనిచేసిన వారితో పాటు పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాల్లోని పోలీస్ స్టేషన్‌లలో పనిచేస్తున్న సీఐలు ఇక్కడి పోస్టు కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. గతంలో మందమర్రి ఎస్‌ఐగా పనిచేసిన ఓ అధికారి, ప్రస్తుతం రామగుండం కమిషనరేట్, ఖమ్మం డీఐజీ కార్యాలయానికి అటాచ్‌గా ఉన్న ఇద్దరు సీఐలు మంచిర్యాలకు వచ్చేందుకు 'మాట' తీసుకున్నట్లు తెలిసింది. తమకు పోస్టింగ్ ఇప్పిస్తే రూ.15 లక్షల వరకు ముట్టజెప్పేందుకు సిద్ధమని ఇద్దరు సీఐలు వర్తమానం పంపినట్లు సమాచారం. అదే సమయంలో ఓ అధికారి హైదరాబాద్ నుంచే పైరవీ సాగిస్తున్నట్లు తెలిసింది. ప్రస్తుతం జిల్లాలో భూదందాలపై వివాదాలు రేగిన నేపథ్యంలో ఎవరిని సీఐగా ఎంపిక చేస్తారో వేచిచూడాలి. వచ్చిన పోలీస్ అధికారి రాజకీయ ఒత్తిళ్ల నడుమ ఏమేరకు పనిచేస్తారనేది చర్చనీయాంశంగా మారింది.

ముగిసిన నవోదయ క్లస్టర్‌స్థాయి అథ్లెటిక్స్ పోటీలు



పరుగుపందెంలో పాల్గొన్న విద్యార్థులు




ప్రశంసాపత్రం అందజేస్తున్న డీటీవో శ్యాంనాయక్

కాగజ్‌నగర్‌టౌన్: కుమురంభీం జిల్లాలోని కాగజ్‌నగర్ జవహర్ నవోదయ విద్యాలయంలో ఈ నెల 21న ప్రారంభమైన నవోదయ క్లస్టర్‌స్థాయి అథ్లెటిక్ పోటీలు మంగళవారంతో ముగిశాయి. రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు. పోటీలలో ఎంపికైన విద్యార్థులు ఈ నెల 26 నుంచి 28 వరకు నెల్లూర్‌లో జరిగే సౌత్ ఇండియా అథ్లెటిక్ పోటీలలో పాల్గొంటారని జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ చక్రపాణి తెలిపారు. కార్యక్రమానికి జిల్లా రోడ్డు రవాణా అధికారి శ్యాంనాయక్ హాజరై ఎంపికైన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, మెడల్స్ అందజేశారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఓటమి గెలుపునకు నాంది అని, ఓడిపోయానని బాధపడకుండా పట్టుదలతో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జోనల్ చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింగోజి పద్మ సత్యనారాయణ, పీఈటీలు శ్యామల, మోహన్‌రావు, మధుసూదన్, జోసఫ్, సాంబశివరావు, ఉపాధ్యాయులు భాస్కర్‌శర్మ, మంజుల, విద్యార్థులు పాల్గొన్నారు.

మహారాష్ట్రకు తరలిస్తున్న మద్యం పట్టివేత

పోలీసుల అదుపులో ఇద్దరు..

మంచిర్యాలక్రైం: మంచిర్యాల నుంచి మహారాష్ట్రకు తరలిస్తున్న మద్యంతో పాటు ఇద్దరిని సోమవారం రాత్రి ఆదుపులోకి తీసుకున్నట్లు జీఆర్‌పీ ఎస్సై జితేందర్‌రెడ్డి తెలిపారు. మంచిర్యాలకు చెందిన రామగిరి మల్లేశ్, సుంకరి బాపు స్థానిక తిరుమల వైన్స్‌లో 200 క్వార్టర్ బాటిళ్లను కొనుగోలు చేసి రైలు గుండా మహారాష్ట్రకు తరలించేందుకు గాను మంచిర్యాల రైల్వే స్టేషన్‌లోని 1వ నంబర్ ప్లాట్ ఫాంపై సిద్ధంగా ఉన్నారు. ఈ మేరకు అందిన సమాచారం మేరకు తనిఖీ చేయగా వారివద్ద మద్యం బాటిళ్లు లభ్యమైనట్లు పేర్కొన్నారు. వీటి విలువ సుమారు రూ.10వేలు ఉంటుందని పేర్కొన్నారు. మహారాష్ట్రలో మద్యనిషేధం అమలులో ఉన్నందున ఇక్కడి నుంచి మద్యంను తరలించి అక్కడ అధిక ధరకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు బాపు, మల్లేశ్‌తో పాటు తిరుమల వైన్స్ యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.



గత ఐదేళ్లలో సింగరేణి కాలరీస్ సంస్థలో ప్రమాదాల వివరాలు

సింగరేణిలో బొగ్గు వెలికితీత కోసం వందల కోట్ల రూపాయలు వెచ్చించి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నా ప్రమాదాలు మాత్రం తగ్గడం లేదు. ఐదు జిల్లాల్లో విస్తరించి ఉన్న సింగరేణి కాలరీస్ కంపెనీ పరిధిలో 17 ఓపెన్ కాస్ట్ గనులు, 30 భూగర్భ గనులు ఉండగా, వీటిలో 56 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. యేటా 600 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాగించే ఈ సంస్థ ఆదాయం 2015–16లో రూ. 1066 కోట్లు.

దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బొగ్గు ఉత్పత్తి సంస్థ కోల్ ఇండియా లిమిటెడ్ పరిధిలో బీసీసీఎల్, సీసీఎల్, ఈసీఎల్, ఎంసీఎల్, ఎన్‌సీఎల్, ఎస్ఈసీఎల్, డబ్ల్యూసీఎల్, సీఎంపీడీఐతోపాటు నార్త్ ఈస్టర్న్ కోల్ ఫీల్డ్స్ కంపెనీలు వివిధ రాష్ట్రాల్లో బొగ్గు ఉత్పత్తి చేస్తున్నాయి.

ప్రమాదాల సింగరేణి!

- ★ అధునాతన పరికరాలు వినియోగించినా తగ్గని ప్రమాదాలు
- ★ కోల్ ఇండియా పరిధిలోని 8 కంపెనీల్లో తక్కువ ప్రమాదాలు
- ★ గడిచిన ఐదేళ్లలో ఏటా సగటున 10 మరణాలు
- ★ వందల సంఖ్యలో గాయాల పాలవుతున్న కార్మికులు
- ★ కోల్ ఇండియాలో ప్రతి 3 లక్షల మందిలో గాయాలైన వారు 0.2%
- ★ సింగరేణిలో ప్రతి 3 లక్షల మందికి 7 శాతానికి పైగా నమోదు




మంచిర్యాల నుంచి పోలంపల్లి ఆంజనేయులు:

సింగరేణి సంస్థలోని 30 భూగర్భ గనుల్లో 34వేల మంది కార్మికులు పనిచేస్తుండగా, బొగ్గు ఉత్పత్తి యేటా 106 లక్షల టన్నులు. ఈ భూగర్భ గనుల్లో నుంచి బొగ్గును వెలికితీసే క్రమంలోనే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. భూగర్భ గనుల్లో రూఫ్ వాల్, సైడ్ వాల్ ప్రమాదాలతోపాటు విషవాయువులు వెలువడడం, హాలేజ్ ప్రమాదాలు ఎక్కువ. వీటి నివారణకు సంస్థ అధునాతన టెక్నాలజీతో గత కొంతకాలంగా లాంగ్‌వాల్, కంటిన్యూయస్ మైనర్, బ్లాస్టింగ్ గ్యాలరీ, ఎస్టీఎల్, ఎల్‌హెచ్‌డీ పద్ధతులను వినియోగిస్తోంది. అయినా అడపాదడపా ప్రమాదాలు జరుగుతూ పదుల సంఖ్యలో కార్మికులు మరణిస్తుండగా, వందల సంఖ్యలో కార్మికులు గాయాలపాలై ఇంటికే పరిమితమవుతున్నారు.

సింగరేణి సంస్థలో భద్రత కోసం పాటిస్తున్న ప్రమాణాలు..

- ❐ సిమ్‌టార్స్, ఆస్ట్రేలియా కంపెనీ సహకారంతో సేఫ్టీ మేనేజ్‌మెంట్ సిస్టం అభివృద్ధిపై సింగరేణిలో శిక్షణ ఇప్పిస్తున్నారు.
- ❐ సేఫ్టీ వీక్, ఫస్ట్ ఎయిడ్, రెస్క్యూ కాంపిటేషన్స్‌ను కంపెనీ స్థాయిలో నిర్వహిస్తున్నారు. అలాగే సేఫ్టీ కాన్ఫరెన్స్‌ల నిర్వహణ, బొగ్గు గనుల్లో భద్రతపై స్టాండింగ్ కమిటీ సూచనలను తీసుకోవడం, ట్రైపార్టీ భద్రతా సమీక్ష సమావేశాలు జరుపుతున్నారు.
- ❐ జియో టెక్నికల్ స్టడీస్‌కు అనుగుణంగా గనుల పైకప్పు ఏర్పాటు చేయడం.
- ❐ మైనర్, లాంగ్ వాల్ టెక్నాలజీస్‌ను ప్రవేశపెట్టి పనుల సమయంలో భద్రతను పెంచడం
- ❐ రెసిన్ క్యాప్సుల్ బోల్టింగ్‌ల కోసం రూఫ్ బోల్టర్స్‌ను ఏర్పాటు చేయడం
- ❐ అన్ని భూగర్భ గనుల్లో 'మెన్ సపోర్ట్ సిస్టమ్స్' ఏర్పాటు
- ❐ భూగర్భ గనుల్లో మిథేన్, కార్బన్ మోనాక్సైడ్ వాయువుల వల్ల ప్రమాదం జరగకుండా మానిటరింగ్ సిస్టం ఏర్పాటు.
- ❐ రాడార్ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో భద్రతను పర్యవేక్షించే దిశగా ఆలోచనలు చేయడం.



కళతప్పిన 'సాగరం'

కామారెడ్డి నుంచి సేపూరి వేణుగోపాలచారి:

వరుస కరువులతో అల్లాడిన ఇందూరు ప్రజల సాగు, తాగు నీటి కష్టాలను తీర్చేందుకు నిజాంల కాలంలో నిర్మించిన జలాశయం నిజాంసాగర్ ప్రాజెక్టు. సుమారు 2.75 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించాలన్న లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు తెలంగాణలోనే మొదటి బహుళార్థసాధక ప్రాజెక్టు. సాగర గర్భం నిండా పూడిక నిండడం, ఎగువన ఆనకట్టలు కట్టడంతో ఈ ప్రాజెక్టు జీవకళ కోల్పోతోంది. పూర్తిస్థాయిలో రెండు పంటలకు నీరందించలేకపోతోంది.

మంజీరా ఉపనదిపై నిజాంసాగర్ మండలం అచ్చంపేట గ్రామం వద్ద 1923లో ప్రారంభమైన నిజాంసాగర్ నిర్మాణం 1931లో పూర్తయింది. ప్రస్తుత కామారెడ్డి జిల్లాలోని బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గాలతోపాటు నిజామాబాద్ జిల్లాకు ప్రధాన నీటి వనరుగా ఈ ప్రాజెక్టు నిలుస్తోంది. ఆయకట్టు విస్తీర్ణం 2.75 లక్షల ఎకరాలు. బోధన్, నిజామాబాద్ పట్టణాల ప్రజల తాగునీటి అవసరాలనూ తీరుస్తోంది.

వైఎస్ హయాంలో రూ. 459.5 కోట్లు..

చివరి ఆయకట్టు వరకు నీరందించాలన్న లక్ష్యంతో నిజాంసాగర్ ప్రాజెక్టు ప్రధాన కాలువ ఆధునికీకరణ పనుల కోసం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి రూ.459.5 కోట్లు మంజూరు చేశారు. ఆ నిధులతో ప్రధాన కాలువకు సిమెంట్ లైనింగ్ చేపట్టారు. పనులు చివరిదశలో ఉన్నాయి. ప్రధాన కాలువ పటిష్టం అవుతుండడంతో ప్రాజెక్టు ఆధునికీకరణపై దృష్టి సారించాలని, నీటినిల్వ సామర్థ్యం పెంచాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

భారీగా పేరుకుపోయిన మట్టి..

కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దుల్లో కురిసిన వర్షాల వల్ల వరదలతోపాటు మట్టిరావడంతో ప్రాజెక్టులోకి పూడిక చేరి నీటి నిల్వ సామర్థ్యం తగ్గింది. దీంతో ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరందించడం కష్టంగా మారింది. వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసి పూర్తిస్థాయిలో నిండినా.. రబీకి బెంగ తప్పడం లేదు. ఎగువన మంజీర నదిపై ప్రాజెక్టులు నిర్మించడంతో ప్రాజెక్టు నిండడమే గగనమవుతోంది.

ప్రాజెక్ట్ రిపోర్టు

- ప్రాజెక్టు : నిజాంసాగర్
- సమయం : 1923 -1931
- నిర్మాణం : మంజీర నది
- వ్యయం : రూ. 3.15 కోట్లు
- నీటినిల్వ(అప్పట్లో): 1,400 అ.
- 1975లో నిల్వ : 11.89 టీఎంసీలు
- 1978లో నిల్వ : 1,405 అ.
- ఆయకట్టు : 2.75 లక్షల ఎకరాలు
- ప్రధాన కాలువ : 155 కిలోమీటర్లు
- డిస్ట్రిబ్యూటరీలు : 84

"ప్రాజెక్టు వద్ద జల విద్యుదుత్పత్తి కేంద్రం, అచ్చంపేటలో చేపపిల్లల ఉత్పత్తి కేంద్రం ఉన్నాయి. 1978లో ఈ ప్రాజెక్టు ఎత్తు 4.5 అడుగుల మేరకు పెంచారు.

సర్వే చేసి రెండేళ్లైనా..

రెండేళ్ల క్రితం రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల మాదిరిగా నిజాంసాగర్ ప్రాజెక్టులో నీటినిల్వ సామర్థ్యంపై ఆంధ్రప్రదేశ్ ఇంజినీరింగ్ రిసోర్స్‌సెంటర్ అధికారులు పదిహేను రోజులపాటు సర్వే చేశారు. సర్వే పూర్తై రెండేళ్లు కావస్తున్నా.. నిజాంసాగర్ ప్రాజెక్టులో నీటినిల్వ సామర్థ్యం ఎంత ఉందన్న లెక్కను అధికారులు తేల్చలేకపోతున్నారు.

4.5 అడుగులు ఎత్తు పెంచినా..

1975 సంవత్సరంలో ప్రాజెక్టు నీటినిల్వ సామర్థ్యంపై ఇంజినీరింగ్ అధికారులు సర్వే చేశారు. 11.89 టీఎంసీలకు నీటి సామర్థ్యం పడిపోయినట్లు గుర్తించి, ప్రాజెక్టు ఎత్తు పెంచాలని సిఫారసు చేశారు. దీంతో ఎఫ్ఆర్ఎల్ లెవన్‌ను 4.5 అడుగులకు పెంచారు. 1978 సంవత్సరం నుంచి ప్రాజెక్టు నీటిమట్టం 1,405 అడుగులతో 17.8 టీఎసీంలకు చేరింది.



"నిజాంసాగర్‌కు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ అయిన సింగూరు నుంచి నీటిని హైదరాబాద్ ప్రజల తాగునీటి అవసరాలకు వినియోగిస్తుండడం, తాజాగా సింగూరు ప్రాజెక్టు పరీవాహక ప్రాంతాలకు సాగునీటిని అందించే కార్యక్రమాలు చేపట్టడంతో నిజాంసాగర్ జలకళ కోల్పోయింది.

సంవత్సరం	నీటిమట్టం	వదిలిన నీళ్లు (టీఎంసీల్లో)
2008-09	17.8	13.6
2009-10	1.6	-
2010-11	17.8	12.8
2011-12	16.7	8.2
2012-13	4.0	-
2013-14	15	-
2014-15	3.8	-
2015-16	0.4	-
2016-17	17.8	33.07
2017-18	1.3	-

ప్రతిమల తయారీ.. ఉచిత పంపిణీ


- పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు
- అవగాహన కల్పిస్తూ ముందుకు..



ఇంటింటికీ మట్టి విగ్రహాలు అందజేస్తున్న విద్యార్థులు(ఫైల్)

చెన్నూర్‌రూరల్: పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఏటా విద్యార్థులు మట్టి విగ్రహాలు తయారు చేస్తూ గ్రామంలో ఇంటింటికీ తిరిగి వాటిని ఉచితంగా అందజేస్తున్నారు. మండలంలోని సుద్దాల గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయురాలు కళ్యాణి ప్రోత్సాహంతో విద్యార్థులు ముందుకు సాగుతున్నారు. మూడేళ్లుగా వినాయక ప్రతిమలను తయారు చేస్తూ గ్రామంలో ఉచితంగా అందజేస్తున్నారు. వినాయక చవితికి ఒకటి, రెండు రోజుల ముందే చెరువుకు వెళ్లి మట్టిని తీసుకువచ్చి చిన్న, చిన్న ప్రతిమలను తయారు చేస్తున్నారు. గ్రామంలో పర్యావరణ పరిరక్షణపై ర్యాలీని చేపడుతున్నారు. గ్రామస్తులకు అవగాహన కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో ప్రతీ సంవత్సరం మట్టి విగ్రహాలను తయారు చేస్తున్నట్లు విద్యార్థులు పేర్కొంటున్నారు. ఈ ఏడాది కూడా మట్టితో విగ్రహాలను తయారు చేయించి గ్రామంలో అందజేయనున్నట్లు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఓం ప్రకాశ్, బిల్లా తిరుపతయ్య తెలిపారు. ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను పూజిస్తే పర్యావరణ పరిరక్షణకు పాటు పడిన వారవుతారని వారు పేర్కొంటున్నారు.

చిట్టి చేతులతో.. మట్టి ప్రతిమలు



తయారు చేసిన మట్టి వినాయక విగ్రహాలతో విద్యార్థులు



శిక్షణ ఇస్తున్న హెచ్‌ఎం

నెన్నెల(బెల్లంపల్లి): పర్యావరణానికి మేలు జరగాలని మైలారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాజమాన్యం మట్టి గణపతుల తయారీకి శ్రీకారం చుట్టింది. మూడేళ్లుగా విద్యార్థులతో మట్టి వినాయకులను తయారు చేయిస్తూ పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతున్నారు. చిట్టి చేతులతో తయారు చేసిన మట్టి ప్రతిమలను స్థానికులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు పాఠశాల హెచ్‌ఎం లింగయ్య తెలిపారు.

మూడేళ్లుగా తయారు చేయిస్తున్నాం..



మూడేళ్లుగా విద్యార్థులతో మట్టి ప్రతిమలను తయారు చేయించి గ్రామస్తులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నాం. మట్టి ప్రతిమల వాడకంతో పర్యావరణం దెబ్బతినకుండా ఉంటుంది. గ్రామస్తులకు సైతం పీవోపీ విగ్రహాలపై అవగాహన కల్పిస్తున్నాం.

- లింగయ్య, హెచ్‌ఎం, మైలారం

40 ఏళ్లుగా మట్టి ప్రతిమలకే పూజలు

చెన్నూర్: పట్టణానికి చెందిన కొమ్మెర దత్తామూర్తి సిద్ధాంతి, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు మంజుల, విశ్వబ్రాహ్మణ కులస్తులు గత కొన్నేళ్లుగా మట్టి వినాయక ప్రతిమలను తయారు చేస్తున్నారు. విశ్వకర్మలు 40 ఏళ్లుగా మట్టి వినాయకున్ని తయారు చేసి నవరాత్రి ఉత్సవాలను జరుపుకుంటున్నారు. గత మూడేళ్లుగా ఉపాధ్యాయురాలు మంజుల పర్యావరణ పరిరక్షణ కోసం 50 మట్టి విగ్రహాలను తయారు చేస్తారు. విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్నారు. పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నారు.

అందరి బాధ్యత..



పర్యావరణాన్ని రక్షించుకోండం అందరి బాధ్యత. రసాయనాల విగ్రహాలతో కలిగే నష్టాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలి. విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావాలి. ప్రతి ఏటా స్వయంగా 40 నుంచి 50 మట్టి విగ్రహాలను తయారు చేసి విద్యార్థులకు అందజేస్తున్నాం. అవగాహన ర్యాలీలు నిర్వహిస్తున్నం.

- మంజుల, ఉపాధ్యాయురాలు, చెన్నూర్

మట్టి గణపతికి జై



విఘ్నాలు తొలగించే దేవుడు వినాయకుడు.. ఏ పూజ చేయాలన్నా ముందు విఘ్నేశ్వరుడిని ఆరాధించాల్సిందే.. గొప్ప సంకల్పంతో అనుకున్న కోరికలు నెరవేరాలని వాడవాడలా వినాయకుల్ని ప్రతిష్ఠిస్తారు. ఆరాధనలో ప్రకృతికి, మానవాళికి హాని జరుగుతుందా అనేది గమనించాలి. రంగుల విగ్రహాల వల్ల కాలుష్యం, ఇతర అనర్థాలు చోటు చేసుకుంటున్నాయి. వీటన్నింటికీ చెక్ పెట్టాలంటే మట్టి విగ్రహాలను పూజించాలి. ప్రకృతిని ప్రేమించాలి. మట్టి విగ్రహాల మహత్యంపై 'సాక్షి' ప్రత్యేక కథనం..

మంచిర్యాలఅగ్రికల్చర్/ మంచిర్యాలఅర్బన్: ఉమ్మడి జిల్లా ప్రజలు గతంలో పాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల కొనుగోలుకు మొగ్గ చేపేవారు. ప్రస్తుతం పర్యావరణానికి హాని కలుగకూడదని మట్టి విగ్రహాలనే వాడుతున్నారు. అంతే కాకుండా పలు పాఠశాలల విద్యార్థులు మట్టి విగ్రహాలను తయారు చేస్తూ పర్యావరణంపై ప్రజల్లో చైతన్యం కల్గిస్తున్నారు. మట్టి విగ్రహాలను వినియోగించాలని కొన్ని ప్రైవేటు పాఠశాలలు స్వచ్ఛంద సంస్థలు ప్రచారం చేస్తున్నాయి.

ప్రాణహాని..

వాగులు, వంకలు, జలపాతాలలో వినాయకులను నిమజ్జనం చేస్తారు. రసాయనాలతో తయారు చేసిన వినాయక ప్రతిమలతో నీరు కాలుష్యం అవుతుంది. విషపూరితపు రసాయనాలు నీటిలోని జీవరాసుల ప్రాణాలను హరిస్తాయి. రసాయనాలున్న నీటిని పశువులు తాగితే ప్రాణానికి నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. అంతేకాకుండా ఆ నీటిని ఎవరైనా తాగితే చర్మవ్యాధులు, అనేక ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయి.

పీవోపీతో అనర్థాలు

- రసాయనాలతో చేసిన వినాయక విగ్రహాలు త్వరగా నీటిలో కరుగవు.
- విగ్రహాలకు వినియగించిన కెమికల్స్ నీటిపై తెట్టులా పేరుకుపోతాయి.
- నీటిలో నివసించే జీవరాసులు మరణిస్తాయి.
- ఆ నీటిని తాగిన ప్రజలకు వ్యాధులు వస్తాయి.

మట్టి ప్రతిమలతో మేలు..

నీటిలో మట్టి విగ్రహాలు సులువుగా కరిగిపోతాయి.
మట్టి విగ్రహాలు నీటిని కలుషితం చేయవు.
జలచరాలకు హాని జరగదు. పర్యావరణంపై ఎలాంటి ప్రభావం ఉండదు.
నిమజ్జనం చేసిన తర్వాత విగ్రహాల మట్టిని తీసుకెళ్లి పూల కుండీల్లో వేస్తే మరింత మంచిది.

30 ఏళ్లుగా

నెన్నెల మండలానికి
పురుషోత్తం 30 సం
తయారు చేస్తున్నా
కేందరలో ఇతను చే
నిర్వహించేవారు. వి
గానే బంకమట్టి, స
తయారు చేస్తున్నా
మూడు ఫీట్ల విగ్రహ
పాటు చుట్టపక్కల
గ్రామ ప్రజలంతా
వాడకూ ఒక విగ్రహ
విగ్రహాలు రంగ ప్ర
చేయడం మానుకు

ఆదర్శం ఈ యువత

ఆదిలాబాద్‌కల్చరల్: ప్లాస్టర్ ఆఫ్ పారిస్(రంగు) ప్రతిమలతో పర్యావరణానికి నష్టం వాటిల్లే ప్రమాదం ఎక్కువగా ఉంది. నీరు, గాలి, కాలుష్యమవుతాయి. వీటివల్ల పర్యావరణానికే కాకుండా మానవాళికి కూడా అనేక అనర్థాలు జరిగే అవకాశం ఉంది. హంగూ ఆర్భాటాలకు పోకుండా మట్టి ప్రతిమలనే పూజిస్తూ జిల్లా కేంద్రానికి చెందిన యువకులు ఆదర్శంగా నిలుస్తున్నారు.

పర్యావరణ సేవకుడు గణేష్..

పట్టణంలోని కుమార్‌పేట గణేష్ మండలిలో కొన్నేళ్లుగా మట్టి ప్రతిమల్నే ప్రతిష్ఠిస్తున్నా
ఆదిలాబాద్ జిల్లాలోనే ఈ ప్రత్యేకతతో కూడిన విగ్రహాన్ని పట్టణంలో చించరవాడ కాల
చెందిన ప్రముఖ కళాకారుడు ఊరే గణేష్ ప్రతి ఏడాదిటా తయారు చేస్తున్నారు. అతి
యిన విగ్రహం జిల్లాలో ఇది ఒక్కటే. ప్రస్తుతం 41 అడుగుల ఎత్తుతో నిర్మించే ఈ భారీ
మట్టితో తయారు చేస్తున్నారు. ప్రతీ ఏడాది మట్టి విగ్రహాన్ని తయారు చేయడం వీరి
గణేష్ మట్టిని వినియోగిస్తూ విగ్రహాన్ని తయారు చేస్తూ తనకంటూ ప్రత్యేకతను చాటు
న్నారు. పర్యావరణాన్ని పరిరక్షించాలని ఉత్తమ సంకల్పంతో ఇలా తయారు చేస్తున్నా
ఈ విగ్రహాన్ని మట్టితో తయారు చేసి, అదే స్థలంలో నిమజ్జనం చేస్తారు. విగ్రహం త
గట్టి మట్టిని వాడుతూ ఆదర్శంగా నిలుస్తున్నాడు ఊరేగణేష్. దీంతో పాటు పట్టణ య
సంఘాల అధ్యక్షుడిగా ఉంటూ పట్టణంలో పలు సేవ కార్యక్రమాలు కూడా చేపడుతున

- మట్టి ప్రతిమల ఆరాధనే శ్రేయస్కరం
- పర్యావరణానికి మేలు
- కాలుష్యానికి చెక్



వివిధ ఆకృతుల్లో వినాయకుడు..

రంగులు పూసే భారీ విగ్రహం వల్ల పర్యావరణానికి హాని కల్గుతోంది. ఇది వరకు చాక్‌లెట్ కవరుతో చేసిన వినాయకుడు, పూసాల వినాయకుడు, రావి ఆకులు, సుద్ద ముక్కలు, పిండి, రకరకాల పర్యావరణహిత వినాయ కులను తయారు చేసి పూజించిన సందర్భాలున్నాయి. మట్టితో చేసిన ప్రతిమకే పూజ చేసి నిమజ్జనం చేస్తే పర్యావరణానికి మేలుతో పాటు గణనాథుడికి సంప్రదాయంగా పూజలు చేసినట్లు అవుతుందని పెద్దలు చెబుతున్నారు.

శాస్త్రీయత కోణం..

పూర్వం చెరువులో మట్టిని శుద్ధి చేసిన తర్వాత ఆమట్టితో విగ్రహలను తయారు చేసేవారు. దీంతో చెరువులో పూడికతీత కొంత మేర జరిగేది. పూజల అనంతరం విగ్రహాన్ని అదే చెరువులో నిమజ్జనం చేసేవారు. దీంతో నీటిలోని సూక్ష్మక్రిములు నశించేవి. మట్టి విగ్రహల వల్ల సాధ్యమైనంత వరకు పూర్తి విగ్రహం కరిగేది. నీరు కలుషితమయ్యేది కాదు. జీవరాశులకు ఎలాంటి ప్రమాదం జరిగేది కాదు.

కాలుష్యాన్ని తగ్గించేందుకు..





మట్టి విగ్రహాలపై అవగాహన కల్పిస్తున్న స్టేట్ ప్రాజెక్ట్ అధికారి విద్యాసాగర్

విద్యార్థులకు అందజేస్తూ..

మొదట్లో వినాయక చవితి ఉత్సవాలకు పూర్తిగా మట్టి విగ్ర హాలను తయారు చేసే వారు. క్రమంగా రంగుల విగ్రహాల వాడకం పెరిగాయి. దీంతో పాటు పర్యావరణ కాలుష్యం కూడా పెరిగింది. కాలుష్యాన్ని తగ్గించేందుకు నేషనల్ గ్రీన్ కోర్ సంస్థ ముందుకు వచ్చింది. నిర్మల్‌లోని జుమ్మెరాత్‌పేట ఉన్నత పాఠశాలలో నేషనల్ గ్రీన్ కోర్ ఆధ్వర్యంలో విద్యా ర్థులకు మట్టి విగ్రహాల తయారీలో పూర్తి అవగాహన కల్పించారు. దీంతో విద్యార్థులు స్వంతగా మట్టి ప్రతిమలు తయారు చేస్తూ ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నారు

– సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్

ప్రకృతి సేవలో ఆరేళ్లు..



డిగ్రీ కళాశాలలో మట్టి ప్రతిమలు తయారు చేస్తున్న విద్యార్థులు

బెల్లంపల్లి: మట్టితో వినాయకుడి ప్రతిమలను తయారు చేయడంలో బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు నేర్పరులు. ఆరేళ్ల నుంచి ప్రతీ ఏడాది మట్టి ప్రతిమలు తయారు చేస్తూ ఉచితంగా ప్రజలకు అందిస్తున్నారు. ప్రకృతికి హాని జరగకుండా తమవంతుగా సేవ చేస్తూ ఆద ర్శంగా నిలుస్తున్నారు. బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జీతీయ సేవా సథకం (ఎన్‌ఎస్‌ఎస్) ద్వారా మట్టి వినాయక ప్రతిమల తయారీకి అంకురార్పణ జరిగింది. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి గజ్జెల్లి మోహన్ ప్రత్యేక చొరవతో విద్యార్థులు మట్టి విగ్రహలను తయారు చేయడం ప్రారం భించారు. తొలుత విద్యార్థులకు మట్టి విగ్రహాల తయారీ ప్రాధాన్యాన్ని వివరించారు. రసాయనిక పదార్థాలతో తయారు చేసిన ప్రతిమలను మండపాల్లో ప్రతిష్టించి, చెరువుల్లో నిమజ్జనం చేయడం వల్ల కలిగే అనర్థాలను వివరించడంతో విద్యార్థులు మట్టి ప్రతిమల తయారీకి మొగ్గు చూపారు. ఒక రిద్దరికి విగ్రహాల తయారీలో తర్ఫీదు ఇవ్వడంతో క్రమంగా మిగతా విద్యార్థులు నేర్చుకున్నారు. ప్రతి ఏడాది సుమారు 200 వరకు మట్టి ప్రతిమలను తయారు చేసి ఉచితంగా భక్తులకు అందిస్తు న్నారు. మరో పక్క ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో కరపత్రాలతో మట్టి విగ్రహాల ప్రాధాన్యాన్ని వివరిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు.

అదే మార్గంలో..

డిగ్రీ విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకుని ఇతర సంస్థలు కూడా అదే మార్గాన్ని అనుసరిస్తున్నాయి. పవర్‌ఆఫ్ బెల్లంపల్లి, గ్రీన్‌కోర్, సంఘమిత్ర యూత్ క్లబ్, బజారు ఏరియా జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీలు నిర్వహించి మట్టి ప్రతిమలు తయారు చేస్తూ అవగాహన కల్పిస్తున్నారు. సింగ రేణి కాలరీస్ తరపున కూడా రెండేళ్ల నుంచి మట్టి విగ్రహాల పంపిణీ నిర్వహించడం జరుగుతోంది. ఏదేమైనా కాలానుగుణంగా మట్టి విగ్రహాల ఏర్పాటుకు భక్తులు ఆసక్తి చూపడం శుభపరిణామం గా పేర్కొనవచ్చు.

పర్యావరణం పరిరక్షణ కోసమే..



వినాయకుడి మట్టి ప్రతిమల తయారీలో వినియోగించే రసాయనిక పదార్థాల వల్ల పర్యావరణానికి ఎంతగానో హాని జరుగుతోంది. వాతావ రణం, గాలి, నీరు కలుషితం అవుతోంది. చర్మవ్యాధులు వస్తున్నాయి. అందువల్ల మట్టితో ప్రతిమలను తయారు చేయడం డిగ్రీ కళాశాలలో ప్రారంభించారు. ఇప్పటికి ఆరేళ్లకాలం గడుస్తోంది. మా స్ఫూర్తితో ఇతర సంస్థలు కూడా అదే బాటలో నడుస్తున్నాయి.

- జి.మోహన్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి, బెల్లంపల్లి

...మట్టి విగ్రహాలు



1987లో తయారు చేసిన మట్టి విగ్రహం

...కి చెందిన ఆర్‌ఎంపీ వైద్యుల కాసం ...ంవత్సరం నుంచి మట్టి విగ్రహాలు ...కు. 20 సంవత్సారలు పాటు మండల ...సిన విగ్రహంతోనే నవరాత్రి పూజలు ...వినాయక చవితి నెల రోజుల ముందు ...ాధారణ రంగులతో విగ్రహాన్ని ...కు. ఎలాంటి నగదు ఆశించకుండా తన ఇంట్లోనే విగ్రహానికి రూపాన్ని దిద్దేవాడు. ...ాం మొదలు కొని 6 ఫీట్ల విగ్రహం వరకు తయారు చేశారు. మండల కేంద్రంతో ... ఖర్జీ, తదితర గ్రామాలకు విగ్రహాలను తయారు చేసి ఇస్తుండేవారు. గతంలో ...కలిసి ఒకే విగ్రహం ఏర్పాటు చేసి పూజలు నిర్వహించే వారు. ప్రస్తుతం వాడ ...ాం ఏర్పాటు చేయడం. క్రమేపీ మారుతున్న కాలంతో పీవోపీతో తయారు చేసే ...వేశం చేయడంతో గత కొన్ని సంవత్సరాలుగా పెద్ద విగ్రహాలను తయారు ...న్నారు.

పీవోపీ విగ్రహాలతో ప్రమాదం..




నేను స్వ గ్రామంతో పాటు పక్క గ్రామాలకు సైతం మట్టి విగ్రహాలను తయారు చేసి ఇచ్చాను. వినాయక విగ్రహాలు తయారం చేయడం అంటే భక్తితో పాటు చిన్ననాటి నుంచి చాలా ఆసక్తి ఉండేది. 1987 నుంచి ఇప్పటి 45 పెద్ద విగ్రహాలు, 80 వరకు చిన్న సైజు విగ్రహాలను తయారు చేశాను. రసాయనిక రంగుల విగ్ర హాల వాడకం పెరిగిపోవడంతో మట్టి విగ్రహాలు తయారు చేయడం తగ్గించాను. మా ఇంట్లో నేను తయారు చేసిన ప్రతిమతోనే 36 ఏళ్లుగా పూజలు నిర్వహిస్తున్నాం. చుట్టపక్కల వారికి కూడా తయారు చేసి ఇస్తున్నాను.

- కాసం పురుషోత్తం, నెన్నెల

...రు. ...నికి ...ద్ద ఎత్త ... విగ్రహాన్ని ...శిష్టత. ఊరే ...కుంటు ...కు. ఎత్తయిన ...యారీలో వరి ...వజన ...న్నాడు.



మట్టి విగ్రహాలకే ప్రాధాన్యం..



పట్టణంలోని కొత్తకుమ్మరి వాడకు చెందిన గజానన్ ఐదేళ్లుగా మట్టి విగ్రహాల తయారీకే ప్రాధాన్యమిస్తున్నారు. కొన్నేళ్ల కిందట మహారాష్ట్ర నుంచి వచ్చిన తన బావ శివాజీతో సహకారంతో విగ్ర హాలను తయారు చేస్తున్నారు. ఎటువంటి విగ్రహాలనైనా డిజైన్‌లతో అలంకరించడమే కాకుండా విగ్రహాల విభిన్న రీతిలో తయారు చేయడం వీరి ప్రత్యేకత. అందుకుగానూ మట్టితోనే విగ్రహాలను ఆర్డ ర్‌పై తయారు చేసి ఇస్తారు. మట్టి, వరిగట్టి, కట్టె, ఇనుప సామగ్రి ఆధారంగా విగ్రహాలను తయారు చేస్తూ పర్యావరణ సేవ చేస్తు న్నాడు. ప్లాస్టర్‌ప్యారీస్ విధానాలకు తాము వ్యతిరేకమని, పర్యావర ణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని విగ్రహాలను తయారు చేస్తున్నట్లు వారు పేర్కొంటున్నారు.



న్యూస్ బాక్స్

వయోవృద్ధులకు ఖాళీ క్వార్టర్ కేటాయించాలి

జీఎంకు వయోవృద్ధుల సంక్షేమ సంఘం వినతి



జీఎంకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

బెల్లంపల్లి: వయోవృద్ధులకు సింగరేణి కంపెనీ ఖాళీ క్వార్టర్‌ను కేటాయించాలని కోరుతూ వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మందమర్రి జీఎం రాఘవులుకు మంగళవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. వయోవృద్ధుల కార్యక్రమాల నిర్వహణ కోసం కంపెనీ ఖాళీగా ఉన్న క్వార్టర్‌ను మంజూరు చేయాలని కోరారు. సింగరేణిలో 40 ఏళ్లుగా పని చేసి దిగిపోయిన కార్మికులు వృద్ధాప్యంలో ఇళ్లకే పరిమితమవుతున్నారని తెలిపారు .తద్వారా మానసికంగా ,శారీరకంగా కృంగిపోతున్నారని పేర్కొన్నారు. వారి మానసిక ఆనందం కోసం మానవతాదృక్పథంతో క్వార్టర్‌ను మంజూరు చేసి ఆదుకోవాలని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం పట్టణ కన్వీనర్ జి.వెంకటయ్య, నాయకులు బొంద్యాలు , మల్లయ్య, లక్ష్మీనారాయణ, రాజన్న ,పాల్గొన్నారు.

'ఏఐటీయూసీతోనే ట్రేడ్‌మెన్ హక్కుల సాధన'

మందమర్రి(చెన్నూర్): సింగరేణి వ్యాప్తంగా ట్రేడ్‌మెన్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంతో పాటు వారి హక్కులు సాధించడం ఏఐటీయూసీతోనే సాధ్యమవుతుందని ఆ యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి శేషయ్య స్పష్టం చేశారు. స్థానిక యూనియన్ కార్యాలయంలో ఏరియా ట్రేడ్‌మెన్ సమావేశం మంగళవారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గతంలో ట్రేడ్‌మెన్‌కు హెల్పర్లు కావాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమ్మె చేస్తే కొంత మంది కార్మిక విద్రోహశక్తులు విచ్ఛిన్నం చేశాయని అన్నారు. రాందాసు అధ్యక్షత జరిగిన సమావేశంలో శర్మ, డొక్కు శ్రీనివాస్, ఆర్.రాజనర్సు, నిరంజనచారి, సారయ్య, భానయ్య, పాల్గొన్నారు.

రేపు మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

మందమర్రి/రెబ్బెన: సింగరేణి ప్రాంతాల్లోని కార్మికులు, కార్మికేతర కుటుంబాలకు ఈ నెల 24న మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేస్తున్నట్లు డీజీఎం(పర్సనల్) గోవిందరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని యాజమాన్యం చేపట్టినట్లు పేర్కొన్నారు. 24న మందమర్రిలోని సీఈఆర్ క్లబ్‌లో, రామకృష్ణాపూర్‌లోని ఠాగూర్‌స్టేడియంలో విగ్రహాల పంపిణీ ఉంటుందని తెలిపారు. అలాగే సోమగూడెం వాసులకు అక్కడి డిస్పెన్సరీ, బెల్లంపల్లి ప్రాంతం వారికి ఏజంట్ కార్యాలయంలో ఉచితంగా మట్టి విగ్రహాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. కార్మికులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

క్వాలిటీ ఉంటేనే ఇన్సెంటివ్!

- ఉత్పత్తి లక్ష్యంతో పాటు నాణ్యత ఉండాలని నిబంధన
- ఈ నెల ఇన్సెంటివ్ నిలిపివేత
- లబోదిబోమంటున్న కార్మికులు



శ్రీరాంపూర్ ఓసీపీలో డంపర్‌లో బొగ్గు నింపుతున్న షవల్(ఫైల్)

శ్రీరాంపూర్(మంచిర్యాల): అధిక ఉత్పత్తి కోసం కార్మికులను ప్రోత్సహిస్తు వారితో అధిక పని చేయిస్తున్న యాజమాన్యం వారికి అందాల్సిన ఇన్సెంటివ్‌ను అందకుండా కొర్రీలు పెడుతుంది. దీనిపై కార్మికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎంతో కష్టపడి ఉత్పత్తి లక్ష్యాలు సాధిస్తే ఇవ్వాల్సిన ఇన్సెంటివ్ క్వాలిటీకి ముడిపెట్టి ఆర్థికంగా నష్టం చేయడంపై కార్మికులు లబోదిబోమంటున్నారు. ఈ నిబంధనను కార్మికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. బెల్లంపల్లి రీజియన్ పరిధిలోని బెల్లంపల్లి, మందమర్రి, శ్రీరాంపూర్ డివిజన్ గనుల్లో ఉత్పత్తి లక్ష్యాలను సాధించిన కార్మికులకు ఈ నెల ఇన్సెంటివ్ రాలేదు. క్వాలిటీ లేని బొగ్గును తీశారనె సాకుపెట్టి ఇన్సెంటివ్‌ను ఆపేశారు.

కంపెనీ ఏటా నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధన కోసం కార్మికులను ప్రోత్సహిస్తూ పని చేయించుకుంటోంది. ఇందు కోసం వారికి ఆర్థికంగా కొంత ప్రయోజనం చేకుర్చే ఇన్సెంటివ్‌ను ఇస్తుంది. ప్రతి నెల గనిలో కార్మికులు ఆ గనికి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని 100 శాతం సాధిస్తే ఇన్సెంటివ్ ఇస్తారు. ఇది చాలా కాలంగా ఉంది. ఇన్సెంటివ్ వస్తుందనే ఆశతో కార్మికులు ఎంతో శ్రమకోర్చి ఉత్పత్తి లక్ష్యాలు సాధిస్తూ వస్తున్నారు. ఇది కేవలం బొగ్గు ఉత్పత్తి ఆధారంగానే ఉండేది. ఏప్రిల్ వరకు ఇలాగే నడిచినా.. మే నుంచి దీన్ని బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధనతో పాటు క్వాలిటీ దెబ్బతినరాదని నిబంధన పెట్టారు. మూడు నెలల నుంచి ఉత్పత్తి లక్ష్యంతో పాటు నిర్దేశించిన క్వాలిటీ తగ్గితే ఇన్సెంటివ్ ఇవ్వమని చెప్పుతు వచ్చిన యాజమాన్యం ఈ నెల(జూలై మాసానిది) ఇవ్వకుండా ఆపేసి నిబంధన సాకు చూపింది. కంపెనీ వ్యాప్తంగా ఇదే సమస్య ఉన్నా ఈ రీజియన్‌లో దీని ప్రభావం ఎక్కువగా ఉంది. బెల్లంపల్లి రీజియన్‌లోని అన్ని ఓసీపీల్లో ఈ నెల నుంచి ఇన్సెంటివ్ ఇవ్వడం లేదు

ఎస్టీపీపీ ఓ క్వాలిటీ..ఓసీపీల్లో మరోక్వాలిటీ

శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి డివిజన్లలోని ఓసీపీల్లో సుమారు 1500 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. ఈ ఓసీపీల్లోనే ఇన్సెంటివ్ సమస్య ఉంది. ఇక్కడి నుంచి వచ్చిన బొగ్గును జైపూర్‌లోని 1200 మెగావాట్ల సింగరేణి థర్మల్ పవర్ స్టేషన్‌కు రవాణా చేస్తున్నారు. భూగర్భ గనుల బొగ్గును ఇతర పరిశ్రమలకు పంపిస్తున్నారు. గనిలో నిర్దేశించిన బొగ్గు ఒక గ్రేడ్ ఉంటుంది. దీని ఆధారంగా కంపెనీలో ఆ గ్రేడ్‌ను నిర్దేశిస్తున్నారు. దీన్ని ఎస్టీపీపీకి చేర్చిన తరువాత అక్కడి అధికారులు మళ్లీ గ్రేడ్ టెస్ట్ చేయడంతో తక్కువగా వస్తుందని గ్రేడ్ తగ్గిస్తున్నారు. ఉదాహరణకు శ్రీరాంపూర్ ఓసీపీలో క్వాలిటీ వారు శాప్లింగ్ చేసినప్పుడు జీ–8 గ్రేడ్ వచ్చింది. ఇదే బొగ్గు ఎస్టీపీపీకి రవాణా అయిన తరువాత అక్కడి అధికారులు నాణ్యత పరీక్షించి జీ–9 వచ్చిందని రికార్డు చేస్తున్నారు. దీంతో గ్రేడ్ తగ్గిందని పేర్కొంటు అధికారులు ఇన్సెంటివ్‌కు ఎసరు పెడుతున్నారు. 80శాతం క్వాలిటీ వస్తేనే ఇన్సెంటివ్ ఇస్తూ, అంత కంటే తక్కువ వస్తే అది ఎలా తగ్గుతూ వస్తుందో దానికి ప్రకారం ఇన్సెంటివ్ కోత పెడతున్నారు. ఈ నెల శ్రీరాంపూర్ వంటి ఓసీపీలో పూర్తిగా ఇన్సెంటివ్ రాలేదు. దీంతో ఓసీపీల్లో పని చేసే కార్మికులు లబోదిబోమంటున్నారు.

క్వాలిటీతో సంబంధం లేకుండా ఇన్సెంటివ్ ఇవ్వాలి..

క్వాలిటీతో సంబంధం లేకుండా ఇన్సెంటివ్ ఇవ్వాలని గుర్తింపు సంఘం టీబీజీకేఎస్ నాయకులు మంద మల్లారెడ్డి, జీ మహిపాల్‌రెడ్డి, బండి రమేశ్, ఖలిందర్‌ఖాన్, అమ్జద్‌అలీ, పెరక సత్యనారాయణ, పీ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఉత్పత్తి లక్ష్యాలతోనే ఇన్సెంటివ్ ఇవ్వాల్సి ఉండగా యాజమాన్యం ఇన్సెంటివ్‌ను ఎగ్గొట్టడానికి క్వాలిటీని జత చేసిందన్నారు. క్వాలిటీ చూసుకోవాల్సిన బాధ్యత కంపనీదే అన్నారు. ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

'వారసత్వ' హామీని నిలబెట్టుకోని టీబీజీకేఎస్

- డిపెండెంట్‌ను సాధించే వారికే పట్టం కట్టండి
- వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి రాంబాబు

మందమర్రి(చెన్నూర్): సింగరేణిలో వారసత్వ ఉద్యోగాల సాధనను గుర్తింపు కార్మిక సంఘం టీబీజీకేఎస్ నిలబెట్టుకోలేదని వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సునార్‌కర్ రాంబాబు విమర్శించారు. స్థానిక విలేకరులతో మంగళవారం ఆయన మాట్లాడారు. టీబీజీకేఎస్ నిర్వాకం వల్లే ఎన్నికలు ఆలస్యమయ్యాయని, ఇన్నాళ్లు డిపెండెంట్ ఉద్యోగాలు సాధిస్తామని చెప్పి కార్మికులను మోసం చేశారని విమర్శించారు. తాజాగా గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో డిపెండెంట్ ఉద్యోగాలు సాధించే యూనియన్‌కు కార్మికులు పట్టం కట్టాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తమ అనుబంధ యూనియన్‌కు లబ్ధిచేకూర్చేలా కుటిల యత్నాలు చేస్తోందని విమర్శించారు. నేటికి కార్మికుల లాభాల ప్రకటన చేయకపోవడం శోచనీయమన్నారు. డిస్మిస్ కార్మికులను మానవతాదృక్పథంలో అవకాశం కల్పించి ఆదుకోవాలని యాజమాన్యాన్ని కోరారు. ఆయన వెంట పార్టీ జిల్లా కార్యదర్శి పుట్టబత్తుల సంపత్, బెల్లంపల్లి పట్టణాధ్యక్షుడు బిడ్డల లక్ష్మీరాజం తదితరులున్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న రాంబాబు

మట్టి వినాయకులను పూజించాలి

ఇన్‌చార్జి జీఎం పీవీ సత్యనారాయణ

శ్రీరాంపూర్(చెన్నూర్): గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పర్యావరణ హితమైన మట్టి వినాయకులనే పూజించాలని శ్రీరాంపూర్ ఏరియా ఇన్‌చార్జి జీఎం పీవీ సత్యనారాయణ తెలిపారు. మంగళవారం ఆయన తన చాంబర్‌లో విలేకరులతో మాట్లాడారు. కార్మికవాడల్లో అందరూ మట్టి గణేశ్ విగ్రహాలనే ప్రతిష్టించి పూజించాలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారీస్‌తో చేసిన విగ్రహాలు నిమజ్జనం అనంతరం కాలుష్యకారకాలుగా మారుతాయన్నారు. మట్టి విగ్రహాలను ప్రోత్సహించడం కోసం ఈ నెల 24న నస్పూర్ కాలనీ సేవా భవన్ వద్ద మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సమయపాలన పాటించాలి

జీఎం కార్యాలయంలోని అధికారులు, ఉద్యోగులు సమయపాలన పాటించాలని ఇన్‌చార్జి జీఎం పేర్కొన్నారు. ఉదయం ఆయన కార్యాలయంలోని అన్ని డిపార్ట్‌మెంట్లను తనిఖీ చేశా రు. ఉద్యోగుల హాజరుపట్టిని పరిశీలించారు. సమయపాలన పాటిస్తే కార్యాలయానికి పనుల మీద వచ్చే కార్మికులకు ఇబ్బందులు ఉండవన్నారు. డీజీఎం(పర్సనల్) జే చిత్తరంజన్‌కుమార్, డీవైపీఎం తుకారాం పాల్గొన్నారు.



పీవీ సత్యనారాయణ

సింగరేణి దిష్టిబొమ్మ దహనం

ఇందారంలో ఓపెన్‌కాస్ట్ వద్దు..: ఓసీపీ వ్యతిరేక కమిటీ



సింగరేణి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

జైపూర్(చెన్నూర్): మండలంలోని ఇందారం గ్రామంలో సింగరేణి ఓపెన్‌కాస్టు ప్రాజెక్టు ఏర్పాటును ఆమోదించడంపై ఓసీపీ ప్రాజెక్టు వ్యతిరేక కమిటీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు ఇందారం–టేకుమట్ల రహదారిపై మంగళవారం యాజమాన్య దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఇందారం గ్రామాన్ని బొందలగడ్డగా మార్చడానికి సింగరేణి కుట్ర పన్నుతోందని, ప్రజలు వ్యతిరేకిస్తున్నా యాజమాన్యం ఓసీపీ ఏర్పాటును ఆమోదించడం సరికాదన్నారు. వెంటనే ఈ యోచనను విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కమిటీ యువత అధ్యక్షుడు శ్రీపతిరావు, నాయకులు అరికె సంతోశ్‌యాదవ్, రేగుంట గట్టయ్య, ప్రశాంత్, సురేశ్, నవీన్, కిరణ్, మధుకర్, సంతోశ్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

ఏకోదంత ముపాస్మహే..!

- పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు
- మట్టివినాయకుల తయారీపై సింగరేణి శ్రద్ధ
- కోల్‌కతా కళాకారులతో అందంగా ముస్తాబు
- ఈ నెల 25 నుంచి గణేష్ ఉత్సవాలు

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పెద్ద పెద్ద విగ్రహాలను పోటాపోటీగా ఏర్పాటు చేస్తారు. అందంగా ఉండే ప్రతిమలవైపే భక్తులు మొగ్గుచూపుతారు. వాటి తయారీకి ఉపయోగించే రసాయనాల వల్ల పర్యావరణానికి ఎంతో కీడు జరుగుతోంది. ఆ ముప్పు వాటిల్లకుండా సింగరేణి యాజమాన్యం తనవంతు కృషి చేస్తోంది. కోల్‌కతా నుంచి కళాకారులను రప్పించి పెద్దపల్లి జిల్లాలోని రామగుండం-2 ఏరియాలో మట్టి విగ్రహాలను తయారు చేయిస్తోంది. కార్మిక వాడల్లో పంపిణీ చేస్తోంది.



యైటింక్లయిన్‌కాలనీ(పెద్దపల్లి జిల్లా): ఏడేళ్ల క్రితం సింగరేణి యాజమాన్యం సొంతంగా లారీలను ఉపయోగించి మట్టివినాయకులను కోల్‌కతా నుంచి ప్రాంతానికి తెప్పించింది. వినాయక ఉత్సవ కమిటీలకు నామమాత్రపు ధరలకు అందజేసింది. కొంతభారంగా ఉండడంతో అక్కడి నుంచి కళాకారులను రప్పించి ఇక్కడే మట్టి విగ్రహాలలను తయారు చేయిస్తోంది. కార్మికులకు పంపిణీ చేస్తోంది. కొద్దిగా పెద్ద విగ్రహాలయితే నామమాత్రపు ధరలకు విక్రయిస్తోంది. ఏడేళ్ల క్రితం 40 విగ్రహాలు తయారు చేయించింది. ఏటేటా విగ్రహాల సంఖ్య పెంచుతోంది. ఈ సంవత్సరం 100 మట్టి విగ్రహాలను తయారు చేశారు. సింగరేణి ప్రాంతంలో భక్తులు కూడా మట్టి విగ్రహాలవైపే మొగ్గుచూపుతున్నారు.

ఇతర ప్రాంతాల నుంచీ ఆర్డర్లు..

మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు భక్తులు ముందుకు వస్తున్నారు. ఈసారి యైటింక్లయిన్ కాలనీతో పాటు పెద్దపల్లి, మంథని, గోదావరిఖని, ఎన్టీపీసీ ప్రాంతాల నుంచి భక్తులు మట్టి వినాయకుల కోసం ముందే ఆర్డర్ ఇచ్చారు. ఇలా అన్ని ప్రాంతాలకు అవసరమైనంత మేరకు మట్టి వినాయకులను అందంగా రూపొందిస్తున్నారు.

మట్టి విగ్రహాల తయారీలో..

మట్టి విగ్రహాల తయారీలో పర్యావరణానికి ఎలాంటి హాని కలగని వస్తువులను వాడుతున్నారు. విగ్రహాలు తయారు చేసేందుకు గోదావరి మట్టి, కోల్‌కత్తా నుంచి ప్రత్యేకంగా తెప్పించిన మట్టి, వెదురు బొంగులు, వరిగడ్డి, సుతిలి, మొలలు, వాటర్ పెయింటింగ్ వాడుతున్నారు. వినాయకులకు అలంకరించే దుస్తులను సైతం కలకత్తా నుంచి ప్రత్యేకంగా తెప్పించారు. ఈవిగ్రహాలను నీటిలో నిమజ్జనం చేయటం వల్ల పర్యావరణానికి ఎలాంటి హానీ ఉండబోదని నిపుణులు పేర్కొంటున్నారు. పూర్తిగా తయారైన తర్వాత వాటర్ విగ్రహాలకు వాటర్ పెయింట్స్ వేస్తారని, చూసేందుకు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల్లాగే కనిపిస్తాయని, వాటర్ పెయింట్స్‌తో పర్యావరణనానికి కూడా హానీ ఉండదని చెబుతున్నారు.

మట్టి విగ్రహాలు ఏర్పాటు చేస్తేనే విద్యుత్

సింగరేణి కార్మికవాడలు, అధికారుల నివాస ప్రాంతాల్లో ఏర్పాటు చేసే గణేష్ మండపాలకు సింగరేణి విద్యుత్ సౌకర్యం కల్పిస్తుంది. ఈ క్రమంలో మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసుకుంటేనే అనుమతి ఇస్తామని సంస్థ ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. లేకుంటే విద్యుత్ కనెక్షన్ ఇచ్చేది లేదని స్పష్టం చేసింది.

వంద విగ్రహాలు తయారు చేశాం.



భక్తుల అభిరుచులకు అనుగుణంగా విగ్రహాలను తీర్చిదిద్దుతున్నాం. ఈసారి బాహుబలి, హన్మంతునిపై వినాయకుడు విహరించే విగ్రహాలను ప్రత్యేకంగా తయారు చేశాం. యైంటిక్లయిన్ కాలనీతోపాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా ఈ సంవత్సరం ఆర్డర్లు వచ్చాయి. మూడు నెలల నుంచి ఇదే పనిలో ఉన్నాం.

– సుజయ్‌పాల్, కోల్‌కత్తా

మట్టి విగ్రహాలకే విద్యుత్ అనుమతి



మట్టి విగ్రహాలను నెలకొల్పుతేనే సంస్థ పరంగా విద్యుత్ అనుమతి ఇస్తాం. లేని పక్షంలో విద్యుత్ కనెక్షన్ ఇచ్చే ప్రసక్తేలేదు. పర్యావరణ పరిరక్షణకు ఎన్నో వ్యయప్రయాసల కోర్చి విగ్రహాల తయారీ ఇక్కడ చేపట్టాం. అందరూ సహకరించాలి. మట్టి వినాయకులనే పూజించాలి.

– విజయబాబు, ఆర్జీ–2 జీఎం

ఎస్టీపీపీ కాంట్రాక్ట్ కార్మికుల బాధ్యత సింగరేణిదే

జాతీయ కనీస వేతన సలహామండలి చైర్మన్ గోవర్ధన్



మాట్లాడుతున్న గోవర్ధన్

జైపూర్(మంచిర్యాల జిల్లా): సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్టీపీపీ) కాంట్రాక్ట్ కార్మికుల బాధ్యత సింగరేణి యాజమాన్యమే తీసుకోవాలని జాతీయ కనీస వేతన సలహా మండలి చైర్మన్ ఆవుల గోవర్ధన్ సూచించారు. కనీస వేతనాలను తక్షణం అమలు చేయాలని చెప్పారు. జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంటులో మంగళవారం ఆయన పర్యటించారు. స్థానిక అతిథి గృహం ఆవరణలో ఆయా ఏజెన్సీల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులతో ముఖాముఖిగా చర్చించారు. కాంట్రాక్ట్ కార్మికులు తమ సమస్యలను విన్నవించారు. అర్హత ఉన్నా స్కిల్డ్ వేతనాలు చెల్లించడం లేదని, పని స్థలాల్లో కనీస సౌకర్యాలు కల్పించడం లేదని, ప్రతి నెలా వేతనాలు సక్రమంగా అందించడం లేదని చైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం గోవర్ధన్ మాట్లాడుతూ జనవరి 19వ తేదీ నుంచి పెరిగిన వేతనాల ప్రకారం పెండింగ్ వేతనాలను చెల్లించాలని సూచించారు. కార్మికులకు బోనస్ చెల్లించాలని, అన్నిరకాల సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. కాంట్రాక్ట్ కార్మిక కుటుంబాల కోసం ఈఎస్ఐ ఆస్పత్రి ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఎస్టీపీపీ ఈడీ సంజయ్‌కుమార్‌సూర్, జీఎం రాజేశ్‌తో సమావేశమై పవర్ ప్లాంట్ విద్యుత్ ఉత్పత్తి, కార్మికుల సమస్యలు తదితర అంశాలపై చర్చించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను సన్మానించారు. సీఐటీయూ నాయకులు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. బీఎంఎస్ రాష్ట్రకార్యదర్శి పులి రాజిరెడ్డి, జాతీయ కమిటీ సభ్యులు భూర్ల లక్ష్మీనారాయణ, బీజేపీ దళితమోర్చ రాష్ట్ర కార్యదర్శి వెంకటరమణ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, డీవైజీఎం పర్సనల్ సాయికృష్ణ, పర్సనల్ మేనేజర్ చారి, లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ జెండా ఎగురవేస్తాం

యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబు



మాట్లాడుతున్న సాయిబాబు

సెంటినరీకాలనీ(పెద్దపల్లి జిల్లా): సింగరేణిలో గుర్తింపు సంఘంగా సీఐటీయూ జెండా ఎగురవేసి తీరుతామని ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబు తెలిపారు. మంగళవారం సీఐటీయూ 4వ రాష్ట్ర మహాసభలను సెంటినరీకాలనీలోని కమ్యూనిటీహాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ సర్కార్ ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్ని 44 కార్మిక చట్టాలను కార్పొరేట్ సంస్థలకు అనుగుణంగా సవరిస్తోందని ఆరోపించారు. ఇప్పటికే బొగ్గు రంగంలో 20 శాతం వాటాలను విక్రయించిందన్నారు. కార్మిక సమస్యలపై ఒక్క సీఐటీయూకు మాత్రమే చిత్తశుద్ధి ఉందన్నారు. కోలిండియాలో బొగ్గుగని కార్మికుల డిమాండ్ల సాధన, వేజ్ బోర్డులో సంఘం క్రియాశీలక పాత్ర పోషించడాన్ని సంస్థలో విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపు నిచ్చారు. ఎన్నికల్లో అన్ని ఏరియాల్లో గెలుపునకు ఇక్కడి నుంచే నాంది పలకాలని ఆయన అన్నారు.

పోరాటాల ఘనత సీఐటీయూదే..

సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు టి. రాజారావు మాట్లాడుతూ జేబీసీసీఐ నుంచి సింగరేణిని విడదీయాలనే కుట్రను భగ్నం చేసి, కార్మిక సంఘాలను ఐక్యం చేసి జేబీసీసీఐలో కొనసాగే విధంగా విజయం సాధించిన ఘనత సీఐటీయూదేనని అన్నారు. సకల జనుల సమ్మె వేతనాల చెల్లింపు సందర్భంగా లెక్కింపులో అవకతవకలను వెలికితీసి, పది వేల మంది కార్మికుల్లో 3500మందికి తిరిగి చెల్లింపులు చేపట్టేవిధంగా కృషిచేశామన్నారు. సెక్యూరిటీ, షాంపిల్ మజ్దూర్, పారా మెడికల్ సిబ్బందికి కేడర్ స్కీం అమలు చేయాలని కొత్తగూడెం హెడ్డాఫీస్ వద్ద ధర్నా నిర్వహించగా.. కేడర్ స్కీం అమలైందన్నారు. సీఐటీయూసీ గౌరవ అధ్యక్షుడు రాజారావు, ఎస్‌సీఈయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహారావు, నాయకులు మధు, బుర్ర తిరుపతి, బేగ్, కొమరయ్య, ఎస్ఎస్ రెడ్డి, ఎం. శ్రీనివాస్, మొగిలి, సుధాకర్, కుమార్ పాల్గొన్నారు.

హెచ్‌ఎంఎస్‌ను గెలిపించండి

సంఘం ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్

యైటింక్లయిన్‌కాలనీ(పెద్దపల్లి జిల్లా): కార్మికుల పక్షాన నిలబడి పోరాడే తమనే ఎన్నికల్లో గెలిపించాలని హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక యూనియన్ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణిలో గుర్తింపు యూనియన్‌గా గెలిచే సత్తా హెచ్‌ఎంఎస్‌కే ఉందన్నారు. ప్రశ్నించే నాయకత్వంపై గొంతు నొక్కే ప్రయత్నంలో భాగంగా యాజమాన్యం బదిలీల అస్త్రాన్ని ప్రయోగించిందన్నారు. దీన్ని కార్మిక వర్గం గమనిస్తోందన్నారు. టీబీజీకేఎస్ గుర్తింపు యూనియన్‌గా ఉన్న కాలంలో కార్మికులకు చేసిందేమి లేదన్నారు. వారసత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసిందని ఆరోపించారు. గుర్తింపు సంఘం ఎన్నికలను కూడా వాయిదా వేయాలని కుట్రపన్నిందన్నారు. నాయకత్వ విభేదాలతో ముందుకు సాగుతున్న టీబీజీకేఎస్‌ను కార్మికులు నమ్మవద్దన్నారు. ఈ సందర్భంగా యూనియన్‌లో చేరిన వకీల్‌పల్లిగనికి చెందిన 17మంది కార్మికులకు కండువాలు కప్పి ఆహ్వానించారు. నాయకులు దశరథంగౌడ్, వీరస్వామి, ఆయాజ్, పినకాసి మొగిలి, కొమ్ము మధునయ్య తదితరులు పాల్గొన్నారు.



కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానిస్తున్న రియాజ్





మంచిర్యాలలో..
శ్రీవెంకటేశ్వర–
జయ జానకి నాయక
ఏషియన్ శ్రీనివాస –
ఫిదా
లక్ష్మి – నేనే రాజు నేనే మంత్రి
మయూరి – నిన్నుకోరి
సీసీసీ...
తిరుమల(స్క్రీన్–1)–
జయ జానకి నాయక
దేవి(స్క్రీన్–2) –
లై

మట్టి విగ్రహాలతో పర్యావరణం



మంచిర్యాలటౌన్: పట్టణంలోని సెవెన్‌హిల్స్ హైస్కూల్ విద్యార్థులు తయారు చేసిన మట్టి వినాయక విగ్రహాలను మంగళవారం పాఠశాలలో ప్రదర్శనకు ఉంచారు. పాఠశాల నిర్వాహకురాలు గోనె భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం విద్యార్థులతో మట్టి వినాయకులు తయారీ, వాటి ప్రాధాన్యతను చెబుతున్నామని పేర్కొన్నారు. ప్రతియేటా మట్టి వినాయకులను పూజించేలా చూడాలని కోరుతున్నట్లు వెల్లడించారు.



జన్నారం: వినాయక చవితి నేపథ్యంలో మట్టి విగ్రహాలనే వాడాలని కోరుతూ మండలంలోని కలమడుగు వివేకానంద పాఠశాల విద్యార్థులు మంగళవారం ప్రచారం చేశారు. విద్యార్థులు తయారు చేసిన మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం యాసీన్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

30న సీపీఎస్‌కు వ్యతిరేకంగా ధర్నా

జన్నారం: సీపీఎస్‌కు వ్యతిరేకంగా ఈనెల 30న ధర్నా నిర్వహిస్తున్నట్లు సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దాముక కమలాకర్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట పోస్టర్లు విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల పాలిట శత్రువుగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసే వరకూ ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచాలన్నారు. ధర్నాకు అధి సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో శివకృష్ణ, నాయకులు కట్ట రాజమౌళి, మురళబు, రమేశ్, బాబు, సంతోష్, తదితరులున్నారు.

నాటు సారా విక్రయిస్తున్న మహిళ అరెస్ట్

మంచిర్యాలక్రైం: పట్టణంలోని ఎన్టీఆర్ నగర్‌లో నాటు సారా స్థావరాలపై ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. దాడుల్లో నాటు సారా విక్రయిస్తున్న విష్ణుభక్తుల రాజేశ్వరిని ఆదుపులోకి తీసుకునా 5లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్లు సీఐ నరేందర్ తెలిపారు. రాజేశ్వరిని ఇటీవల తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినా పద్ధతి మార్చుకోకపోవడంతో బ్రీచ్ కేసుగా నమోదు చేసి జైలుకు పంపినట్లు వెల్లడించారు. దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై శారద, సిబ్బంది సలీం, లింగన్న, సురేష్, శ్రీనివాస్, రజిత, మౌనిక, తిరుమల, మహేష్ పాల్గొన్నారు.

పాత్రికేయుల సమస్యలు పరిష్కరించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

లక్సెట్టిపేట: పాత్రికేయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రింట్‌మీడియా జర్నలిస్టుల ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ ఇప్పటికీ అక్రిడేషన్, హెల్త్ కార్డులు లేవన్నారు. జర్నలిస్టులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయడంతో పాటు కుటుంబానికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో పాత్రికేయులు ప్రసన్నకుమార్, రాజేశ్వర్, మధు, సంతోష్, కుమార్, శ్రీనివా స్, క్రిష్ణ, తిరుమలేష్, సతీష్, తిరుపతి ఉన్నా రు.

జన్నారంలో ధర్నా..

జన్నారం: అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహసీల్ ఎదుట జర్నలిస్టులు ధర్నా చేపట్టారు. తహసీల్దార్ మనోహర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. సీనియర్ జర్నలిస్టులు చిలువేరు నర్సయ్య, వేణుగోపాల్ మా ట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న అక్రిడేషన్ కార్డులను వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాలో జర్నలిస్టులు కిరణ్, ప్రశాం త్, వెంకటి, పవన్, రమేశ్, గోపాల్‌రెడ్డి తదితరులున్నారు.

మట్టి వినాయకులనే వాడాలి

కలెక్టర్ ఆర్వీ కర్ణన్



మట్టి వినాయకులతో పాటు మొక్కను అందజేస్తున్న కలెక్టర్ కర్ణన్, సేవా సంస్థ సభ్యులు

మంచిర్యాలటౌన్: ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ రసాయనాలతో చేసిన వినాయకులతో పర్యావరణానికి హాని కలుగుతుందని, దీనికి ప్రత్యామ్నాయంగా మట్టి విగ్రహాలను వాడాలని జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్ సూచించారు. అభినవ సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ బెల్లంపల్లి, మంచిర్యాలలో 600ల మట్టి విగ్రహాలతో పాటు ఒక మొక్కను జతచేసి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో యువజన క్రీడా సంక్షేమాధికారి శ్రీకాంత రెడ్డి, సంతోశ్‌కుమార్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ సెంటర్ వ్యవస్థాపకుడు డాక్టర్ కవితహజం, సేవా సంఘం అధ్యక్షుడు ప్రవీణ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

మట్టివినాయకులపై అవగాహన సదస్సు

మంచిర్యాలసిటీ: పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్(బాలుర)లో మట్టి వినాయకుల విగ్రహాల తయారీపై జిల్లాలోని హెచ్‌ఎంలకు, ఎంఈవోలకు డీఈవో కార్యాలయం, గ్రీన్ కోర్ కమిటీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో కె రవికాంత్‌రావు, గ్రీన్‌కోర్ కమిటీ జిల్లా కోఆర్డినేటర్ గుండేటి యోగేశ్వర్ మాట్లాడుతూ మట్టి వినాయకులను వాడడం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు అనేక లాభాలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థి దశ నుంచే ఈ ఉద్యమం రావాలన్నారు.

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

మంచిర్యాలటౌన్: పట్టణంలోని వివేకవర్ధిని డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. లయన్స్‌క్లబ్ గర్మిళ్లశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాలోని ఫొటోగ్రాఫర్ల నుంచి ప్రకృతి, సంస్కృతి, ఇతర అంశాలపై పోటీలు నిర్వహించినట్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు జి.సుధాకర్ తెలిపారు.

ప్రకృతి అంశంలో ఉట్నూర్‌కు చెందిన కిశోర్ కుమార్, సంస్కృతిలో నూనె సురేశ్, జనరల్ కేటగిరిలో ఆదిలాబాద్‌కు చెందిన వి.సుధీర్ ప్రథమ బహుమతులు అందుకున్నారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జోన్ చైర్ పర్సన్ వొల్లాల సత్తయ్య, కార్యదర్శి జగన్, కోశాధికారి మోహన్, డీసీ చంద్రమోహన్, వీవీడీసీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాకతీయలోనే డిగ్రీ కళాశాలలు కొనసాగించాలి

మంచిర్యాలక్రైం: మంచిర్యాల, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని డిగ్రి కళాశాలను కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలోనే కొనసాగించాలని తెలంగాణ విద్యార్థి జేఏసీ డిమాండ్ చేసింది. స్థానిక ఐటీఐ ఆవరణలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ దశాబ్దాలుగా కొనసాగుతున్న కళాశాలలను రాష్ట్ర ప్రభుత్వం శాతవాహన యూనివర్సిటీలో కలిపేందుకు కుట్ర పన్నుతుందన్నారు. ప్రభుత్వం దీన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థి జేఏసీ చైర్మన్ తోట రాజేశ్, కన్వీనర్ చిప్పకుర్తి శ్రీనివాస్, నాయకులు నరేష్, యువరాజ్, గోపాల్‌రావు, నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్‌ఎఫ్ మండల కమిటీ ఎన్నిక

లక్సెట్టిపేట: విద్యార్థి సంఘం ఏఐఎస్‌ఎఫ్ మండల నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నట్లు సీపీఐ మండల కార్యదర్శి మేదరి దేవవరం, అన్నం శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షుడిగా సాయి కిరణ్, ప్రధాన కార్యదర్శిగా వంశీ, సభ్యులుగా హరీష్, సంతోష్, శ్రావణ్, మహేష్, నవీన్ తదితరులను ఎన్నుకున్నట్లు వెల్లడించారు.

అదృశ్యమైన వ్యక్తి కుటుంబ సభ్యులకు అప్పగింత

మంచిర్యాలక్రైం: మూడు రోజుల క్రితం కోటపల్లి మండలం బ్రహ్మణపల్లికి చెందిన శివయ్య (30) ఇంట్లో నుండి అదృశ్యమయ్యాడు. కోటపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా మంచిర్యాల పోలీసులకు అందిన సమాచారం మేరకు పాత మంచిర్యాల శివార్లో అనుమానస్పదంగా తిరుగుతన్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై శ్రీనివాస్‌యాదవ్, సిబ్బంది అదుపులోకి తీసుకొని శివయ్యను కుటుంబ సభ్యులకు అప్పగించించారు.

కొనసాగుతున్న ఎంఆర్ వ్యాక్సినేషన్



దండేపల్లి: ఎంఆర్ వ్యాక్సినేషన్ మండలంలో కొనసాగుతోంది. మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు మంగళవారం మీజిల్స్ రూబెల్లా టీకాలను వైద్య సిబ్బంది వేశారు. కార్యక్రమాల్లో దండేపల్లి, తాళ్లపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

లక్సెట్టిపేట: ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు వెంటనే పరిష్కరించాలని నవతెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు గొల్లపెల్లి చంద్రశేఖర్ మాట్లాడుతూ పాఠశాలల్లో టీచర్ పోస్టులు వెంటనే భర్తీ చేయడంతో పాటు ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలన్నారు. ఫీజు దోపిడీకి పాల్పడుతున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. ధర్నాలో బోరె నవీన్ ఉన్నారు.

అథ్లెటిక్స్‌లో మార్టిన్స్ విద్యార్థి ప్రతిభ

నస్పూర్: రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో సీసీసీ నస్పూర్ మార్టిన్స్ గ్రామర్ హైస్కూల్‌కు చెందిన ఎ.రాహుల్ తృతీయ బహుమతి సాధించాడు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన అండర్– 19 5000 మీటర్ల రేస్‌వాక్ పోటీలో రాహుల్ తృతీయ స్థానంలో నిలిచాడు. మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సబిహాసుల్తానా, వైస్‌ప్రిన్సిపాల్ వసీం రాజా, సాధన స్పోర్ట్స్ క్లబ్ కార్యదర్శి పెంచాల శ్రీధర్ రాహుల్‌ను అభినందించారు.

సాక్షి
బుధవారం। ఆగస్టు | 23 | 2017

Portal Updates:
www.sakshieducation.com
→ Forest officers, IBPS PO Exam Material, Previous Papers
→ NABARD: Officer in Grade A, Grade B Main Exam Call Letter
→ UG Scholarships 2017 at AICTE, New Delhi

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

'రెడ్ రివర్' అని ఏ నదిని పిలుస్తారు?



ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు



జనరల్ స్టడీస్
ఇండియన్ జాగ్రఫీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. కింది వాటిలో పశ్చిమ కనుమల్లో జన్మించని నది ఏది?
   1) గోదావరి 2) కృష్ణా
   3) శరావతి 4) మహానది
2. కృష్ణానది ఏ ప్రాంతంలో సముద్రంలో కలుస్తుంది?
   1) అంతర్వేది 2) దివిసీమ
   3) హంసలదీవి 4) కృష్ణపట్నం
3. కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
   1) కోసి నదిని 'బిహార్ దుఃఖదాయని' అని పిలుస్తారు
   2) దామోదర్ నదిని 'బెంగాల్ దుఃఖదాయని' అని పిలుస్తారు
   3) గండక్ నదిని 'అసోం దుఃఖదాయని' అని పిలుస్తారు
   4) భారత్‌లో అతి పొడవైన నది గంగా
4. ప్రపంచంలో అతిపెద్ద డెల్టా అయిన 'సుందర్‌బన్స్ డెల్టా' ఏ నదుల వల్ల ఏర్పడింది?
   1) సింధూ, బ్రహ్మపుత్ర
   2) బ్రహ్మపుత్ర, గంగా
   3) సింధూ, గంగా
   4) గంగా, యమున
5. కింది వాటిలో ఏ రెండు నదులు దాదాపుగా ఒకే ప్రాంతంలో జన్మిస్తాయి?
   1) గంగా, సింధూ
   2) గంగా, బ్రహ్మపుత్ర
   3) బియాస్, తపతి
   4) సింధూ, బ్రహ్మపుత్ర
6. కృష్ణానది జన్మస్థానం ఏది?
   1) మానస సరోవరం
   2) మహాబలేశ్వరం
   3) త్రయంబకేశ్వర్
   4) చిక్‌బల్లాపూర్
7. కింది వాటిలో ఉత్తరం వైపు ప్రవహించే నది ఏది?
   1) కావేరి 2) నర్మద
   3) చంబల్ 4) బ్రహ్మపుత్ర
8. కింది వాటిలో ఉత్తర భారతదేశం నుంచి దక్కన్ పీఠభూమిని విభజించే నది ఏది?
   1) చంబల్ 2) కృష్ణా
   3) గోదావరి 4) నర్మద
9. 'జయమంగళి' అనేది ఏ నదికి ఉపనది?
   1) కృష్ణా 2) తుంగభద్ర
   3) మంజీర 4) పెన్నా
10. అలక్‌నంద, భాగీరథి నదులు ఏ ప్రాంతంలో కలుస్తాయి?
    1) దేవ ప్రయాగ 2) రుద్ర ప్రయాగ
    3) రిషికేష్ 4) కరణ్ ప్రయాగ
11. బంగ్లాదేశ్‌లో గంగానదిని ఏమని పిలుస్తారు?
    1) కర్ణావతి 2) భాగీరథి
    3) జమున 4) పద్మ
12. కింది వాటిలో గంగానది ఒడ్డున లేని నగరం ఏది?
    1) వారణాసి 2) అలహాబాద్
    3) కాన్పూర్ 4) లక్నో
13. జతపరచండి.
    జాబితా-I
    i) కుమవున్ హిమాలయాలు
    ii) నేపాల్ హిమాలయాలు
    iii) పంజాబ్ హిమాలయాలు
    iv) అసోం హిమాలయాలు
    జాబితా-II
    a) ఇండస్, సట్లెజ్ మధ్య
    b) కాళీ, తీస్తా మధ్య
    c) తీస్తా, బ్రహ్మపుత్ర మధ్య
    d) సట్లెజ్, కాళీ మధ్య
    1) i-c, ii-d, iii-b, iv-a
    2) i-c, ii-b, iii-d, iv-a
    3) i-d, ii-b, iii-a, iv-c
    4) i-d, ii-c, iii-a, iv-b
14. సాత్పురా, వింధ్య పర్వతాల మధ్య ప్రవహించే నది ఏది?
    1) నర్మద 2) గండక్
    3) తపతి 4) గోదావరి
15. భారతదేశంలో బ్రహ్మపుత్ర నది మొదట ఏ రాష్ట్రంలో ప్రవేశిస్తుంది?
    1) అసోం 2) త్రిపుర
    3) సిక్కిం 4) అరుణాచల్‌ప్రదేశ్
16. కింది వాటిలో పశ్చిమం వైపు ప్రవహిస్తున్న నది ఏది?
    1) గోదావరి 2) నర్మద
    3) కావేరి 4) కృష్ణ
17. నదులు, వాటి జన్మస్థానాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
    1) జీలం – వెరినాగ్
    2) చీనాబ్ – బారాలప్చాలా
    3) రావి – రోహ్‌తంగ్ కనుమ
    4) సట్లెజ్ – రూపానగర్
18. బ్రహ్మపుత్ర నది భారతదేశంలో ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తుంది?
    1) సిక్కిం, అసోం
    2) అసోం, మేఘాలయ
    3) అసోం, అరుణాచల్‌ప్రదేశ్
    4) అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం
19. 'రెడ్ రివర్' అని ఏ నదిని పిలుస్తారు?
    1) గంగా 2) కృష్ణా
    3) కావేరి 4) బ్రహ్మపుత్ర
20. 'భీమ' దేనికి ఉపనది?
    1) కృష్ణా 2) గోదావరి
    3) నర్మద 4) కావేరి
21. గోదావరి నదికి మరో పేరు?
    1) ఉత్తర గంగ 2) తూర్పు గంగ
    3) దక్షిణ గంగ 4) పశ్చిమ గంగ
22. కింది వాటిలో బంగాళాఖాతంలో కలవని నది ఏది?
    1) గోదావరి 2) కృష్ణా
    3) తపతి 4) కావేరి
23. లక్నో నగరం ఏ నది ఒడ్డున ఉంది?
    1) గోమతి 2) సట్లెజ్
    3) గంగా 4) సరయు
24. బ్రహ్మపుత్ర నది పొడవు (సుమారుగా)?
    1) 1900 కి.మీ. 2) 2900 కి.మీ.
    3) 3900 కి.మీ. 4) 2800 కి.మీ.
25. కింది వాటిలో గోదావరి నది ఉపనది ఏది?
    1) ఇంద్రావతి 2) స్వర్ణముఖి
    3) చిత్రావతి 4) కుందేరు
26. కింది వాటిలో భారతదేశంలో జన్మించని నది ఏది?
    1) బియాస్ 2) చీనాబ్
    3) రావి 4) సట్లెజ్
27. జోగ్ జలపాతం ఏ నదిపై ఉంది?
    1) తపతి 2) శరావతి
    3) కావేరి 4) భీమ
28. వెంబనాడ్, లోక్‌తక్ సరస్సులు వరసగా ఏయే రాష్ట్రాల్లో ఉన్నాయి?
    1) తమిళనాడు, రాజస్థాన్
    2) కేరళ, మణిపూర్
    3) కేరళ, ఒడిశా
    4) ఒడిశా, రాజస్థాన్
29. ఆరావళి పర్వతాల్లో జన్మించి, కాంభే గల్ఫ్‌లోకి ప్రవహించే నది ఏది?
    1) నేత్రావతి 2) లూని
    3) సబర్మతి 4) తపతి
30. కింది వాటిలో 'లూని' నది దేనిలోకి ప్రవహిస్తుంది?
    1) గంగాడెల్టా 2) కేరళతీరం
    3) కచ్‌తీరం 4) గోదావరి డెల్టా
31. కింది వాటిలో చైనా, భారత్‌లో ప్రవహించే నది ఏది?
    1) గంగ 2) యుమున
    3) బ్రహ్మపుత్ర 4) దామోదర్ నది
32. శ్రీనగర్ ఏ నది ఒడ్డున ఉంది?
    1) రావి 2) సట్లెజ్
    3) జీలం 4) చీనాబ్
33. 'లూనీ' నది జన్మస్థానం ఏది?
    1) సాంబార్ సరస్సు
    2) అష్టముడి సరస్సు
    3) లోనార్ సరస్సు
    4) అన్నాసాగర్ సరస్సు
34. దేశంలోని నగరాలు, అవి ఉన్న నదీ తీరాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
    1) అయోధ్య – సరయు
    2) సూరత్ – తపతి
    3) పనాజి – కావేరి
    4) లుథియానా – సట్లెజ్
35. కావేరి నది ఏయే రాష్ట్రాల్లో ప్రవహిస్తోంది?
    1) ఆంధ్రప్రదేశ్, తమిళనాడు
    2) కర్ణాటక, ఆంధ్రప్రదేశ్
    3) ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర
    4) కర్ణాటక, తమిళనాడు
36. అమరావతి నది ఏ నదికి ఉపనది?
    1) కావేరి 2) కృష్ణా
    3) పెన్నా 4) గోదావరి
37. కింది వాటిలో సరికానిది ఏది?
    1) నర్మదా నది అమర్ కంటక్ వద్ద జన్మిస్తోంది
    2) తపతి నది ముల్తాయి వద్ద జన్మిస్తోంది
    3) తుంగభద్ర నది నందిదుర్గ కొండల్లో జన్మిస్తోంది
    4) మహానది చత్తీస్‌గఢ్ దండకారణ్యంలోని 'శిహావా' ప్రాంతంలో జన్మిస్తోంది
38. తోచి, గిల్గిట్, హుంజా అనేవి ఏ నదికి ఉపనదులు?
    1) సింధూ 2) యమున
    3) గంగ 4) బ్రహ్మపుత్ర
39. నాసిక్ నగరం ఏ నది ఒడ్డున ఉంది?
    1) గోమతి 2) గోదావరి
    3) నర్మద 4) తపతి
40. కింది వాటిలో ఏ నది ప్రఖ్యాతి చెందిన 'మార్బ్యాల్ ఫాల్స్'గా తయారవుతోంది?
    1) నర్మద 2) తపతి
    3) శరావతి 4) కావేరి
41. భారతదేశంలో ఏ నది వల్ల ఎక్కువగా వరదలు సంభవిస్తాయి?
    1) గోదావరి 2) గోమతి
    3) బ్రహ్మపుత్ర 4) కావేరి
42. కింది వాటిలో ఏ నదీతీరం అత్యధిక నీటి పరీవాహక ప్రాంతాన్ని కలిగి ఉంది?
    1) గంగ 2) బ్రహపుత్ర
    3) యమున 4) గోదావరి
43. కింది వాటిలో సరికానిది ఏది?
    1) కోల్‌కతా – హుగ్లీ
    2) మధురై – కావేరి
    3) ఢిల్లీ – యమున
    4) రూర్కెలా – బ్రహ్మణీ
44. అసోంలో ఏ నది వల్ల తీవ్ర వరదలు సంభవిస్తాయి?
    1) గోమతి 2) గంగ
    3) బ్రహ్మపుత్ర 4) యమున
45. బ్రహ్మపుత్ర నది జన్మస్థానం ఏది?
    1) గంగోత్రి 2) పశ్చిమ కనుమలు
    3) టిబెట్ పీఠభూమి
    4) పూర్వాంచల్ పర్వతాలు
46. చిత్రావతి ఏ నదికి ఉపనది?
    1) పెన్నా 2) గోదావరి
    3) కృష్ణా 4) తుంగభద్ర
47. కెన్ నది జన్మస్థానం ఏది?
    1) బండార్ పుంచ్ శిఖరం
    2) జనపావో కొండలు
    3) వరాహ పర్వతాలు
    4) కైమూర్ కొండలు
48. కింది వాటిలో సరికానిది ఏది?
    1) కెన్‌నదిని 'కర్ణావతి' అని పిలుస్తారు
    2) వంశధార నదిని 'లాంగుల్యా' అని పిలుస్తారు
    3) గండక్‌నదిని బిహార్‌లో 'నారాయణి' అని పిలుస్తారు
    4) బ్రహ్మపుత్ర నదిని బంగ్లాదేశ్‌లో 'జమున' అని పిలుస్తారు
49. పూర్ణ, బేతుల్, పాట్కి అనేవి ఏ నదికి ఉపనదులు?
    1) మహానది 2) పెన్నా
    3) తపతి 4) నర్మద
50. 'నాళ్' సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?
    1) మహారాష్ట్ర 2) రాజస్థాన్
    3) గుజరాత్ 4) జమ్ము-కశ్మీర్
51. కింది వాటిలో సరికానిది ఏది?
    1) గౌహతి – బ్రహ్మపుత్ర
    2) జంషెడ్‌పూర్ – సువర్ణరేఖ
    3) శ్రీరంగపట్నం – పెన్నా నది
    4) కటక్ – మహానది
52. బరాకర్, కోనార్ ఏ నదికి ఉపనదులు?
    1) మహానది 2) దామోదర్
    3) యమున 4) సబర్మతి
53. కింది వాటిలో ఏ నదిని 'నేత్రావతి' అని పిలుస్తారు?
    1) బెట్వా 2) చంబల్
    3) కోసి 4) యమున
54. చంబల్, బెట్వా, కెన్‌లు ఏ నదికి ఉపనదులు?
    1) నర్మద 2) తపతి
    3) యమున 4) దామోదర్
55. కింది వాటిలో పెన్నా నదికి ఉపనది కానిది ఏది?
    1) కుందేరు 2) సిగిలేరు
    3) లోకపావని 4) చెయ్యేరు
56. సోన్ నది గంగానదిలో ఎక్కడ కలుస్తుంది?
    1) అలహాబాద్ 2) పాట్నా
    3) రుద్ర ప్రయాగ 4) చాప్రా
57. నర్మదానది దేశంలో ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది?
    1) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్
    2) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్
    3) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్
    4) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్
58. దిబాంగ్, లోహిత్ ఏ నదికి ఉపనదులు?
    1) గంగా 2) సింధు
    3) యమున 4) బ్రహ్మపుత్ర
59. గంగా నది ఏ రాష్ట్రంలో అత్యధిక దూరం ప్రవహిస్తోంది?
    1) పశ్చిమ బెంగాల్
    2) ఉత్తరప్రదేశ్ 3) బిహార్
    4) ఉత్తరాఖండ్
60. కింది వాటిలో సరైంది ఏది?
    1) దామోదర్ నది చోటానాగ్‌పూర్ పీఠభూమిలోని 'టోరి' అనే ప్రాంతంలో జన్మిస్తోంది
    2) చంబల్ నది మధ్యప్రదేశ్‌లోని 'మౌ' అనే ప్రదేశంలో జన్మిస్తోంది
    3) పెన్నా నది కర్ణాటకలో నంది దుర్గ కొండల్లో జన్మిస్తోంది
    4) పైవన్నీ సరైనవే

సమాధానాలు

1) 4	2) 3	3) 3	4) 2	5) 4
6) 2	7) 3	8) 4	9) 4	10) 1
11) 4	12) 4	13) 3	14) 1	15) 4
16) 2	17) 4	18) 3	19) 4	20) 1
21) 3	22) 3	23) 1	24) 2	25) 1
26) 4	27) 2	28) 2	29) 3	30) 3
31) 3	32) 3	33) 4	34) 3	35) 4
36) 1	37) 3	38) 1	39) 2	40) 1
41) 3	42) 1	43) 2	44) 3	45) 3
46) 1	47) 4	48) 2	49) 3	50) 3
51) 3	52) 2	53) 1	54) 3	55) 3
56) 2	57) 3	58) 4	59) 2	60) 4

What is the percentage earning..

N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

Model Questions

Directions (Q.No. 1 - 5) In each of these questions two equations are given. You have to solve these equations and give answer.

a) If $x < y$ b) If $x > y$
c) If $x = y$ d) If $x \geq y$
e) If $x \leq y$

1. I. $x(x + 7) = 30$
II. $y = \left(\frac{100}{9}\right)^{1/2}$

2. I. $3x^2 - 16x + 21 = 0$
II. $6y^2 + 25y + 21 = 0$

3. I. $2x^5(x^{-2}) = 128$
II. $\frac{1}{3}y^9 = \frac{1}{24}y^{11}$

4. I. $20x^2 - 108x + 144 = 0$
II. $25y^2 - 90y + 72 = 0$

5. I. $2x^2 + 18x + 36 = 0$
II. $y^2 - 3y - 18 = 0$

6. Ram sold an article with 2.5% loss. If he sold it 100/- more then Ram get 7.5% profit. What will be the selling price of article if Ram wants to earn 12.5% profit?
a) 1200 b) 1000
c) 1205 d) 1125
e) None of these

7. A takes 4 days to complete 1/3rd of a job. B takes 3 days to complete 1/6th of the same work and C takes 5 days to complete half of the job. If all of them work together for 3 days and A & C quit, how long will it take for B to complete the remaining work done?
a) 6 days b) 8.1 days
c) 5.1 days d) 7 days
e) None of these

8. Arun borrowed a sum of money from Jayant at the rate of 8% per annum simple interest for the first four years, 10% per annum for the next 6 years and 12% per annum for the period beyond 10 years. If he pays a total of Rs. 12160 as interest only at the end of 15 years, how much money



IBPS RRB Special
Quantitative Aptitude

did he borrow?
a) Rs. 8000
b) Rs. 10000 c) Rs. 12000
d) Rs. 9000
e) None of these

9. Kalyani took a loan at simple interest rate of 6% in the first year with an increase of 0.5 % in each subsequent year. She paid interest of Rs. 3375 after 4 years. How much loan did she take?
a) Rs. 15000
b) Rs. 12500 c) Rs. 16000
d) Rs. 12000
e) None of these

10. Peter earned 50% more than sum of Ravi and Rajesh whereas Rajesh earnings are one third of that of Peter. What is the percentage earning of Ravi more than Rajesh?
a) 10% b) 15%
c) 50% d) 0%
e) 100%

11. In one litre of mixture of alcohol and water, water is 30%. The amount of alcohol that must be added to the mixture, so that the part of water in the mixture becomes 15%, is:
a) 1000 ml b) 700 ml
c) 300 ml d) 900 ml
e) None of these

12. A box contains 2 blue caps, 4 red caps, 5 green caps and 1 yellow cap. If one cap is picked at random, what is the probability that it is either blue or yellow?
a) $\frac{2}{9}$ b) $\frac{1}{4}$
c) $\frac{3}{8}$ d) $\frac{6}{11}$
e) None of these

13. A and B enter into a partnership with their capitals in the ratio 3 : 5. At the end of 4 months, A withdraws his capital. If they receive the profits in the ratio 4 : 5, find how long B's capital was used?
a) 2 months
b) 5 months c) 4 months
d) 3 months
e) None of these

14. The cost price of article B is 20% more than that of article A. Articles A and B were marked up by 50% and 25% respectively. Article A was sold at discount of 5% and article B was sold at a discount of 9%. If the selling price of article A was Rs. 30/- more than the selling price of article B, what was the cost price of article A?
a) Rs. 600/- b) Rs. 400/-
c) Rs. 500/- d) Rs. 540/-
e) None of these

Directions (Q. No. 15-19) : What should came in place of the question mark (?) in the following number series?

15. 6, 7, 16, 51, 208, ?, 6276
a) 1045 b) 941
c) 836 d) 1254
e) None of these

16. 3, 5, 8, 12, 17, ?, 30
a) 25 b) 27
c) 22 d) 24
e) None of these

17. 1, 8, 27, 64, ?, 216, 343
a) 145 b) 160
c) 125 d) 180
e) None of these

18. 4, 6, 12, ?, 90, 315, 1260
a) 42 b) 36
c) 24 d) 30
e) None of these

19. 18, 21, 16, 23, 12, 25, ?
a) 24 b) 8
c) 14 d) 10
e) None of these

Key & Solutions

1. I. $x^2 + 7x - 30 = 0$
$x^2 + 10x - 3x - 30 = 0$
$x(x + 10) - 3(x + 10) = 0$
$x = -10, 3$
II. $y = \sqrt{\frac{100}{9}} = \frac{10}{3} = 3.33$
Hence, $x < y$ ***Ans: a***

2. I. $3x^2 - 16x + 21 = 0$
$3x^2 - 9x - 7x + 21 = 0$
$(3x - 7)(x - 3) = 0$
$x = 3, \frac{7}{3}$
II. $6y^2 + 25y + 21 = 0$
$6y^2 + 18y + 7y + 21 = 0$
$y = -\frac{7}{6}, -3$
Hence, $x > y$ ***Ans: b***

3. I. $2x^5 (x^{-2}) = 128$
$2x^3 = 128$
$x = 4$
II. $y^9 = \frac{y^{11}}{8}$
$8 = y^2$
$y = 2\sqrt{2}$
Hence, $x > y$ ***Ans: b***

4. I. $20x^2 - 108x + 144 = 0$
$20x^2 - 60x - 48x + 144 = 0$
$20x (x - 3) - 48(x - 3) = 0$
$x = 3, 2.4$
II. $25y^2 - 90y + 72 = 0$
$25y^2 - 60y - 30y + 72 = 0$
$5y (5y - 12) - 6(5y - 12) = 0$
$y = 2.4, 1.2$
Hence, $x \geq y$ ***Ans: d***

5. I. $2x^2 + 18x + 36 = 0$
$x^2 + 9x + 18 = 0$
$x^2 + 6x + 3x + 18 = 0$
$x(x + 6) + 3(x + 6) = 0$
$x = -6, -3$
II. $y^2 - 3y - 18 = 0$
$y^2 - 6y + 3y - 18 = 0$
$y(y - 6) + 3(y - 6) = 0$
$y = 6, -3$
Hence, $x \leq y$
Ans: e

6. $\frac{107.5}{100}C - \frac{97.5}{100}C = 100$
∴ C = 1000
∴ Selling price
$= \frac{112.5}{100} \times C \Rightarrow \frac{112.5}{100} \times 1000 \Rightarrow 1125$
Ans: d

7. A ⇒ $\frac{1}{3}$ rd work in 4 days
A ⇒ total work in
3 × 4 = 12 days.
B ⇒ $\frac{1}{6}$ th work in 3days
B ⇒ total work in
6 × 3= 18 days
C ⇒ half the work in 5 days
C ⇒ total work in
2 × 5 = 10 days
LCM of 12, 18, 10 is 180 units
A's 1 day's work = 15 units
B's 1 day's work = 10 units
C's 1 day's work = 18 units
A, B and C's 3 day's work = 3 (15 + 10 + 18) = 129 units
Remaining work = 180 – 129 = 51 units
B completes the remaining work in 5.1 days.
Ans: c

8. (4 years) (6 years) (5 years)
8 × 4 + 10 × 6 + 12 × 5
32 + 60 + 60 = 152%
152% ⇒ 12,160
Principle ⇒ 100%
$= 12160 \times \frac{100}{152} = 8000$ ***Ans: a***

9. Total interest % = 6 + 6.5 + 7 + 7.5 = 27%
∴ 27% ⇒ 3375
Principle ⇒ 100%
$= \frac{3375 \times 100}{27} = 12500$ ***Ans: b***

10. Peter $= \frac{150}{100}(\text{Ravi} + \text{Rajesh}) \rightarrow (1)$
Rajesh $= \frac{\text{Peter}}{3} \rightarrow (2)$
By substituting eq. (2) in (1)
3Rajesh = 1.5 Ravi +1.5 Rajesh
1.5 Ravi = 1.5 Rajesh
Ravi = Rajesh
Their earnings are equal.
Ans: d

11. In 1000 ml of mixture
Alcohol = 700 ml
Water = 300 ml
Let x ml of alcohol is mixed
According to question
$= \frac{300}{1000 + x} \times 100 = 15 \Rightarrow x = 1000\text{ml}$
Ans: a

12. 2B, 4R, 5G, 1Y
$P(B \text{ or } Y) = \frac{2C_1}{12C_1} + \frac{1C_1}{12C_1} = \frac{2}{12} + \frac{1}{12}$
$= \frac{3}{12} \Rightarrow \frac{1}{4}$ ***Ans: b***

13. A : B
3 × 4 : 5 × t
Profit ratio $= \frac{4}{5}$
$\Rightarrow \frac{12}{5t} = \frac{4}{5}$
t = 3 months ***Ans: d***

14. Let the cost price of article A = Rs. x
Cost price of article
$B = x \times \frac{120}{100} = \frac{6x}{5}$
Marked price of article
$A = x \times \frac{150}{100} = \frac{3x}{2}$
Marked price of article
$B = \frac{6x}{5} \times \frac{125}{100} \Rightarrow \frac{3x}{2}$
According to question,
$\frac{3x}{2} \times \frac{95}{100} - \frac{3x}{2} \times \frac{91}{100} = 30$
$\frac{3}{2}x \times \frac{4}{100} = 30$
∴ x = Rs.500/- ***Ans: c***

15. 6, 7, 16, 51, 208, **?=1045**, 6276
(+1)×1 (+1)×2 (+1)×3 (+1)×4 (+1)×5 (+1)×6
∴ ? = (208 + 1) × 5 = 1045
Ans: a


16. 3, 5, 8, 12, 17, **? = 23**, 30
+2 +3 +4 +5 +6 +7
∴ ? = 17 + 6 = 23 ***Ans: e***

17. 1 ⇒ 1^3, 8 ⇒ 2^3, 27 ⇒ 3^3,
64 ⇒ 4^3, ? = 5^3 ⇒ 125
216 ⇒ 6^3, 343 ⇒ 7^3
∴ ? = 5^3 = 125 ***Ans: c***

18. 4, 6, 12, **?=30**, 90, 315, 1260
×1.5 ×2.0 ×2.5 ×3.0 ×3.5 ×4
∴ ? = 12 × 2.5 = 30
Ans: d

19. 18, 21, 16, **23**, 12, 25, ?=8
+3 -5 +7 –11 +13 –17
Here 3, 5, 7, 11, 13, 17 are prime numbers
∴ ? = 25 – 17= 8 ***Ans: b***

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





నాన్నా చెప్పవా?

ఒంటె పాలను తాగవచ్చా?



ఆవుల పాలకన్నా ఒంటె పాలు పుష్టిని, ఆరోగ్యాన్ని కలిగిస్తాయి. అందుకే ఒంటెలను పెంచే ప్రాంతాలలో చాలా మంది తమ పిల్లలకు ఒంటె పాలను తాగిస్తుంటారు. ఆవు పాలతో పోల్చినప్పుడు ఒంటె పాలకు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ఒంటెలు ఎడారుల వంటి చాలా కఠోరమైన పరిసరాలలో జీవించే కారణంగా అవి తమ సంతానం కోసం అనేకవిధాలుగా మేలు చేసే పాలను ఉత్పత్తి చేసి అందిస్తాయి. ఆవుపాలు కేవలం 12 గంటలలోనే పులిసిపోతే ఒంటె పాలు మాత్రం రెండు రోజులపాటు (48 గంటలు) పాడవకుండా ఉంటాయి. రుచిలో ఆవుపాల కొంచెం ఉప్పగా ఉండే ఒంటె పాలు పోషకాల విషయంలో మాత్రం చాలా సుసంపన్నంగా ఉంటాయి. ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో సి-విటమిను 3 రెట్లు ఎక్కువగాను, ఇనుము 10 రెట్లు ఎక్కువగాను ఉంటాయి. అదేవిధంగా ఆరోగ్యకరమైన ఆమ్లాలు బి-విటమిన్ కూడా ఒంటె పాలలో పుష్కలంగాఉంటాయి. వ్యాధి కారక సూక్ష్మజీవులకు, వైరస్‌లకు వ్యతిరేకంగా పని చేసే స్వభావం ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో పది రెట్లు ఎక్కువగా ఉంటుంది. అయితే ఆవుపాలలో కొవ్వు శాతం 4.5% ఉంటే ఒంటె పాలలో అది కేవలం 2% మాత్రమే ఉంటుంది. ఇలా ఒక పక్క వివిధ పోషకాలను, విటమిన్లను పుష్కలంగా కలిగి ఉంటూ మరోపక్క హానికారకమైన కొవ్వులాంటి పదార్థాలు తక్కువగా ఉండే కారణంగా డయాబెటిస్, గుండె జబ్బులు వంటివి ఉన్న వారికి గతంలో పోషకాహార లోపంతో శరీరం క్షీణించిన వారికి, రోగ రోధక శక్తి తక్కువగా ఉండి అది పెంచుకోవలసిన అవసరం ఉన్న వారికి ఒంటెపాలు చాలా మంచివని వైద్య నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు. కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ... జీర్ణకోశంలో వచ్చే గడ్డలు, ఇతర అపసవ్యతలు, జలుబు, క్షయ, ఉబ్బసం, రికెట్స్, హెపటైటిస్ వంటి పలు రుగ్మతలను నయం చేసుకునేందుకు ఒంటెపాలను ఓ చక్కటి ఔషధంలా వాడుకుంటారు.

మీకు తెలుసా?

మిడత వెనకకాళ్లను తరుచూ తడిమితే మనతో స్నేహం చేస్తుంది



బ్రిటన్‌లో 90% జనాభా వారంలో కనీసం ఒక్కసారైన పిజ్జా తింటారు



1939లో సంభవించిన ఒక్క ఉరుముతోనే 835 గొర్రెలు చనిపోయాయి




నీడలను గుర్తించండి


పైన కొన్ని బొమ్మలు ఉన్నాయి. కింద వేరు వేరు స్థానాల్లో వాటి నీడలు ఉన్నాయి. ఏ బొమ్మ నీడ దేనిదో గుర్తించి బొమ్మలతో వాటి నీడలను జతచేయండి.




లెక్కించండి.. రంగులు వేయండి

ఇక్కడ ఉన్న బొమ్మల్లో ఏవి ఎన్ని ఉన్నాయో లెక్కించి, కింద రంగులలో ఇచ్చిన బొమ్మల దగ్గర రాయండి. అన్నిటికీ కింద ఇచ్చిన మాదిరిగా రంగులు వేయండి.





కింద ఇచ్చిన ఏనుగు బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



మంచిర్యాల | బుధవారం | ఆగస్టు | 23 | 2017 సాక్షి

లక్ష్యంతో చదివితే విజయం

కలెక్టర్ ఆర్వీ కర్ణన్



పాల్గొన్న విద్యార్థులు, అవగాహన కల్పిస్తున్న కలెక్టర్ ఆర్వీ కర్ణన్ (ఇన్‌సెట్లో)

మంచిర్యాలటౌన్: విద్యార్థులు లక్ష్యసాధనతో చదివితే ఏదైనా సాధించవచ్చని జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎఫ్‌సీఏ ఫంక్షన్ హాలులో సివిల్, పోటీ పరీక్షల అభ్యర్థులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచి వివిధ పోటీ పరీక్షలపై అవగాహన కల్గి ఉండాలన్నారు. ఇంటర్మీడియట్, డిగ్రీ స్థాయిలోని విద్యార్థులు వారి జీవిత లక్ష్యం ఎంచుకొని ప్రణాళిక ప్రకారం చదవాలన్నారు. విజయం సాధించాలంటే ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలన్నారు. సివిల్స్ పరీక్షలకు అవసరమైన మెటీరియల్ అంబేద్కర్ స్టడీ సెంటర్‌లో ఉన్నట్లు, వాటిని చక్కగా ఉపయోగించుకోవాలన్నారు. సివిల్ పరీక్షలు, గ్రూప్ పరీక్షలపై జిల్లా కలెక్టర్ ఆహ్వానం మేరకు నిర్మల్ అసిస్టెంట్ కలెక్టర్ వి.క్రాంతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి ఏడాది 1100 మందిని సివిల్స్‌లో ఎంపిక చేస్తారని, దేశవ్యాప్తంగా సివిల్స్‌లో 20 లక్షల మంది హాజరవుతారన్నారు. ప్రణాళిక ప్రకారం చదివితే విజయం తప్పకుండా వరిస్తుందన్నారు. అనంతరం అంబేద్కర్ స్టడీ సర్కిల్‌కు వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి, డీఐఈవో బీనారాణి, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రచన, ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జైకిషన్ ఓజా, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్‌రావు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల సంఘం అధ్యక్షుడు లక్ష్మణ్‌రావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్టోబర్ 2లోగా పూర్తి చేయాలి

మంచిర్యాలటౌన్: అక్టోబర్ రెండో తేదీలోగా జిల్లాలో పూర్తి స్థాయిలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించి లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన పంచాయతీ సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మించుకునేలా పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులతో, వార్డు మెంబర్లతో ఆయా గ్రామాల్లో అవగాహన కల్పించి పూర్తి స్థాయిలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మండల స్థాయిలో, డివిజన్‌స్థాయిలో అవగాహన సదస్సు నిర్వహించి వ్యక్తిగత మరుగుదొడ్ల లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. పారిశుధ్యం, తాగునీటి సమస్య లేకుండా జీపీ కార్యదర్శులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామపంచాయతీ పరిధిలో 40 వేల మొక్కలు హరిత హారం కార్యక్రమంలో నాటడం లక్ష్యంగా తీసుకుని పూర్తిస్థాయిలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. కార్యక్రమం విజయవంతానికి సర్పంచులు, వార్డు మెంబర్లకు టార్గెట్‌లు ఇవ్వాలన్నారు. ఇందులో జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్, అధికారులు పాల్గొన్నారు.

వీగిన అవిశ్వాసం

- బలపరీక్షలో నెగ్గిన తీగల్‌పహాడ్ ఉప సర్పంచ్

నస్పూర్(మంచిర్యాల): నస్పూర్ మండలం తీగల్‌పహాడ్ పంచాయతీ ఉప సర్పంచ్ తిప్పని తిరుపతిపై ఆవిశ్వాస తీర్మానం వీగిపోయింది. పలువురు వార్డు సభ్యులు ఉప సర్పంచ్‌పై అవిశ్వాస తీర్మానం కోరుతూ ఆర్డీవోకు లేఖ రాశారు. దీనిపై స్పందించిన ఆర్డీవో అవిశ్వాస బలపరీక్ష కోసం సమావేశం ఏర్పాటు చేశారు. మంగళవారం జీపీ కార్యాలయంలో జరిగిన బలపరీక్షలో తిరుపతి తన బలాన్ని నిరూపించుకున్నారు. మంచిర్యాల ఇన్‌చార్జి ఆర్డీవో శ్యామల దేవి సమక్షంలో బల పరీక్ష నిర్వహించారు. పంచాయతీలో 18మంది వార్డు సభ్యులు ఉన్నారు. అవిశ్వాసం నెగ్గాలంటే 13 మంది సభ్యుల మద్దతు అవసరం. ఇందులో 11 మంది సభ్యులు, సర్పంచ్ మాత్రమే హాజరు కావడంతో అవిశ్వాసం వీగిపోయినట్లు ఇన్‌చార్జి ఆర్డీవో ప్రకటించారు. ఆర్ఐ మాధవి, సర్పంచ్ తేలేటి కిష్టయ్య, పంచాయతీ కార్యదర్శి అజ్మత్‌అలీ, కారోబార్ మోహన్‌రావు తదితరులున్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడు యోగేశ్వర్‌కు సన్మానం



యోగేశ్వర్‌ను సన్మానిస్తున్న డీఈవో, ఎంఈవో

మంచిర్యాలసిటీ: మంచిర్యాల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల జీవ శాస్త్రం ఉపాధ్యాయుడు గుండేటి యోగేశ్వర్ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన సందర్భంగా మంగళవారం డీఈవో కార్యాలయంలో డీఈవో డాక్టర్ కె.రవికాంత్‌రావు, జిల్లాలోని ఎంఈవోలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవార్డులు అందుకోవడం అభినందనీయమన్నారు. పాఠాలు చెప్పడానికే పరిమితం కాకుండా, అదనంగా సమాజ సేవ చేయడం మంచి ఉద్దేశ్యమన్నారు. కార్యక్రమంలో ఎంఈవోలు జాడి పోచయ్య, జగన్, శ్రీనివాస్ తదిత రులున్నారు.

అక్రిడిటేషన్లు ఇవ్వాలని ఒక్కరోజు దీక్ష



కలెక్టరేట్ కార్యాలయం ఎదుట దీక్ష చేస్తున్న నాయకులు

మంచిర్యాలటౌన్: జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులను వెంటనే అందజేయాలని కోరుతూ టీయూడబ్ల్యూజే(ఐజేయూ) నాయకులు మంగళవారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రూపిరెడ్డి ప్రకాశ్‌రెడ్డి, యెర్రం ప్రభాకర్ మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు వెంటనే అక్రిడిటేషన్లు జారీ చేయాలని కోరారు. దీక్షా శిబిరాన్ని ఇన్‌చార్జి ఆర్డీవో శ్యామలాదేవి, డీపీఆర్వో సంపత్‌కుమార్ సందర్శించి, వారం రోజుల్లోగా అక్రిడిటేషన్లను అందరికీ వచ్చేలా కలెక్టర్ హామీ ఇచ్చారని తెలుపుతూ దీక్షను విరమింపజేశారు. ఇందులో ఐజేయూ సభ్యులు మంగపతి చంద్రశేఖర్, కోశాధికారి చొక్కారపు శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవరాజ్, టీయూడబ్ల్యూజే(ఐజేయూ) మీడియా జిల్లా అధ్యక్షుడు సంపత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సంతోశ్ కుమార్, జిల్లా కన్వీనర్ లక్కాకుల శ్రీనివాస్, సభ్యులు డేగ సత్యం, నేరెళ్ల రమేశ్, రవి, సతీశ్ కుమార్ పాల్గొన్నారు.

డిపో ఎదుట ఈయూ నిరాహార దీక్ష



నిరాహార దీక్షలో కార్మికులు

మంచిర్యాలఅర్బన్: ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కారించాలని ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం మంచిర్యాల డిపో ఎదుట ఆసంఘం నాయకులు, కార్మికులు నిరహారదీక్ష చేపట్టారు. ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి లక్ష్మన్ డివిజన్ అధ్యక్షుడు మురళి, కార్యదర్శి ఎల్‌సీ మౌళి, డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ బీఎస్‌రెడ్డి, నాయకులు రాములు, రాజన్న, యు.ఎల్‌పతి, శ్రీనివాస్ కూర్చున్నారు. దీక్షా శిబిరాన్ని జిల్లా సమితి సభ్యులు మల్లయ్య, శంకరయ్య, నాయకులు మహేందర్‌రెడ్డి, నర్సన్న, అంజి, శంకర్, సత్తయ్య రాజేశం పాల్గొన్నారు.

సాక్షి
మంచిర్యాల
మన చెన్నూర్
బుధవారం | ఆగస్టు | 23 | 2017



హలో సాక్షి..
చెన్నూర్ (ఆర్సీ) : 87908 11433,
చెన్నూర్‌రూరల్: 96661 54367,
మందమర్రి: 81063 85108,
జైపూర్: 85209 45664,
రామకృష్ణాపూర్: 99892 36655
భీమారం: 9441166869,
కోటపల్లి: 9014415943,
మందమర్రి రూరల్: 9949703181

రహదారులను బాగుచేయండి



అంగ్రాజ్‌పల్లికి వెళ్లే దారిలో ఏర్పడిన గుంత

చెన్నూర్‌రూరల్: మండలంలోని అంగ్రాజ్‌పల్లి నుంచి గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా మారింది. రోడ్డు పక్కనే గుంతలు ఏర్పడి అందులో వర్షపు నీరు నిలుస్తుంది.దీంతో ఎదురుగా పెద్ద వాహనాలు వచ్చే సమయంలో ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న వారిపై గుంతలోని నీరంతా పడుతుంది.

వాట్సప్ చేయండి

మీ దృష్టికి వచ్చిన సమస్యలు.. మీ చుట్టూ జరిగే అవినీతి అక్రమాలు.. ఆసక్తికర విశేషాలు ఏవైనా సరే... లక్షలాది మందితో పంచుకోవాలనుకుంటున్నారా? అయితే వాటిని మాకు పంపండి. దీనికోసం మీరు చేయాల్సిందల్లా మీరు గమనించిన అంశాల్ని మీ ఫోన్‌లో బంధించి మాకు వాట్సప్ చేయడమే. ప్రాధాన్యతను బట్టి వాటిని మేం ప్రచురిస్తాం. మరెందుకాలస్యం క్లిక్‌మనిపించండి.. వాట్సప్ చేయండి.

మా ఫోన్‌నంబర్ 8790811433

అభ్యసనాభివృద్ధే లక్ష్యం

- సామర్థ్యాల మెరుగుకు చర్యలు
- 60 రోజులపాటు పాఠశాలల్లో అమలు
- సత్ఫలితాలిస్తున్న చర్యలు

కోటపల్లి: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల్లో కనీస సామర్థ్యం పెంపు కోసం విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం అభ్యసనాభివృద్ధి(త్రీ ఆర్స్) కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ పాఠశాలల్లో అగస్టు 1నుంచి అభ్యసనాభివృద్ధిపై బోధన విజయవంతంగా కొనసాగుతోంది. ఎంఈవో బెజ్జంకి జగన్ అభ్యసనాభివృద్ధి కార్యక్రమాన్ని పకడక్బందీగా అమలు పరిచేందుకు పాఠశాలలను పర్యవేక్షిస్తున్నారు. విద్యార్థుల్లో కనీస సామర్థ్యాల పెంపు కోసం చేపట్టిన ఈ కార్యక్రమ లక్ష్యం బాగానే ఉన్నా ఫలితం ఎలా ఉంటుందోననే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

కనీస సామర్థ్యాలు..

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు లోపించడంతో సామర్థ్యాన్ని పెంపొందించడం కోసం ప్రభుత్వం త్రీ ఆర్స్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.ఇందులో భాగంగా ఉదయం సమయంలో జనరల్ సబ్జెక్టులు బోధిస్తూనే మధ్యాహ్నం తర్వాత మూడు పీరియడ్లను త్రీ ఆర్స్‌పై విద్యార్థులకు బోధించేందుకు కేటాయించారు. ఎవరైతే బేస్‌లైన్ టెస్టులో వెనుకబడి ఉన్న విద్యార్థులను, బేస్ లైన్ టెస్టులో ముందు ఉన్న విద్యార్థులను రెండు గ్రూప్‌లుగా విభజించి, రెండు రకాల బోధనను చేస్తున్నారు. వెనుకబడిన విద్యార్థుల కోసం తెలుగు, ఆంగ్లం, గణితం రెగ్యులర్ సబ్జెక్టు ఉపాధ్యాయుడిచే బోధన కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమం ఉద్దేశం బాగానే ఉన్నా ప్రాథమిక స్థాయిలో ప్రతి తరగతికి ఒక్క ఉపాధ్యాయుడు లేకపోవడం తదితర కారణాలతో క్షేత్రస్థాయిలో ఫలితాలు అంతంతమాత్రంగానే ఉన్నాయని కొందరు ఉపాధ్యాయులు వాపోతున్నారు. విద్యాశాఖపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో గతంలో కన్నా ప్రస్తుతం అమలవుతున్న త్రీ ఆ ర్స్ కార్యక్రమం బాగుందని మరికొందరు ఉపాధ్యాయులు తమ అభిప్రాయాన్ని తెలిపారు.



రాజారం పాఠశాలలో సామర్థ్యాలను పరీక్షిస్తున్న ఎంఈవో

కార్యక్రమం ముఖ్య ఉద్దేశం..

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కనీసం చదవడం, రాయడం రావడం లేదని వివిధ రిపోర్టుల ద్వారా తెలుసుకున్న విద్యాశాఖ అధికారులు కొన్ని సంవత్సరాల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో త్రీ ఆర్స్‌ను ప్రవేశపెట్టారు. ప్రతీ ఏడాది అగస్టు 1నుంచి 60రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగుతుంది. ఇందులో ప్రాథమిక స్థాయిలో 3,4,5 తరగతులు, ఉన్నత పాఠశాల స్థాయిలో 6,7,8,9 తరగతులకు త్రీ ఆర్స్‌పై బోధన కొనసాగుతుంది.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

కోటపల్లి: మండలకేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) ఆధ్వర్యంలో ఎస్సీ హస్టల్‌ను సందర్శించిచారు. మండల కేంద్రంలో హాస్టల్ నుంచి తహసీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా బయలుదేరి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ మధుసూదన్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు డూర్కె మోహన్ మాట్లాడుతూ హాస్టల్ భవనం శిథిలావస్థలో ఉన్నందున వర్షం పడితే బిల్డింగ్ షాక్ వస్తుందని, గదులన్నీ ఉరుస్తున్నాయని పేర్కొన్నారు. జిల్లా కార్యదర్శి అరిగెల మహేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

లైన్‌గడ్డలో నల్లాల ద్వారా తాగునీటి సరఫరా

చెన్నూర్: పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం వెనుక గల లైన్‌గడ్డ కాలనీలో బోరుకు మోటార్ ఏర్పాటు చేసి నల్లాల ద్వారా మంచి నీటి సరఫరా చేస్తున్నట్లు సర్పంచ్ సాధనబోయిన కృష్ణ తెలిపారు. కొత్తగా ఏర్పాటు చేసిన మోటార్‌ను మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు పేరాల అర్జున్, గడ్డం మల్లయ్య, రాజబాపు, టీఆర్‌ఎస్ నాయకులు తుమ్మ రమేశ్, సద్ది శ్రీనివాస్, చకినారపు మల్లేశ్, మల్లికార్జున్ యాదవ్, పాయిరాల బాపు పాల్గొన్నారు.

ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

జైపూర్: గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతవాతావరణంలో నిర్వహించాలని అందుకు నిర్వాహకులు అన్నివిధాలుగా జాగ్రత్తలు పాటించాలని శ్రీరాంపూర్ సీఐ నారాయణనాయక్ తెలిపారు. జైపూర్ మండలం ఇందారం గ్రామంలో శాంతికమిటీ సమావేశం మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గణేశ్ మండపాల నిర్వహకులకు పలు సూచనలు ఇచ్చారు. సమావేశంలో ఎస్సై రమేశ్, ఏఎస్సై, జనమైత్రి పోలీస్ అధికారి గంగన్న, స్థానిక సర్పంచ్ జక్కుల వెంకటేశ్, నాయకులు సుంకరి శ్రీనివాస్, జైనోద్దీన్ పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

ఆర్థిక స్వావలంబనకే గొర్రెల పంపిణీ

భీమారం: ఆర్థిక స్వావలంబన కోసమే యాదవులకు ప్రభుత్వం గొర్రెలను పంపిణీ చేసిందని మంచిర్యాల పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరక్టర్ కుమారస్వామి అన్నారు. మంగళవారం భీమారం మండలం కాజిపల్లి, నర్సింగాపూర్, దాంపూర్ గ్రామాల్లో పర్యటించి యాదవులతో మాట్లడారు. ఎప్పుడూలేని విధంగా ప్రభుత్వం పెద్ద ఎత్తున గొర్రెలను పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. దీని ద్వారా గొర్రెల సంపద పెరగడమే కాకుండా యాదవులు ఆర్థికాభివృద్ధి చెందుతారని అన్నారు. ప్రతి గొర్రెకు ఉచితంగా చికిత్స అందించడం జరుగుతుదని ఈ విషయంలో ఆందోళన చెందవద్దని కోరారు. మహారాష్ట్రలోని పుణె ప్రాంతానికి చెందిన గొర్రెలు ఇక్కడి వాతావరణానికి తట్టుకోలేకపోతున్నాయనే ఉద్దేశంతో సిర్వంచ ప్రాంతం గొర్రెలను అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈమేరకు పశువైద్య శిబిరం ఏర్పాటు చేసి చికిత్స అందించారు. ఇందులో వైద్యులు సతీశ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెటర్నరీ ఏడీ కుమారస్వామి

వికలాంగులకు రిజర్వేషన్ ప్రకటించాలి

మందమర్రి: స్థానిక సంస్థల్లో, చట్టసభల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ వర్కింగ్ కమిటీ సభ్యులు పెద్దపల్లి సత్యనారాయణ, నాయకులు రాచర్ల రాజయ్య, జిల్లా నాయకులు బీవీ అప్పారావు డిమాండ్ చేశారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల 28వ తేదీన వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆవిర్భవించి 10 సంవత్సరాలు పూర్తి చేసుకుందని చెప్పారు. నవంబర్ 26వ తేదీన హైదరాబాద్‌లో విశ్వరూప మహాసభ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ మహాసభను విజయవంతం చేయాలని వారు కోరారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి మందమర్రి మండల అధ్యక్షుడు ఇందూరి రమేశ్, పట్టణాధ్యక్షుడు రాంశ్రీనివాస్, నాయకులు కోట తిరుపతి, మేడె లింగన్న, నాగవత్ భూమా, గోపాల్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పెద్దపల్లి సత్యనారాయణ

వృద్ధ కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి



కళాకారులను సన్మానిస్తున్న నాయకులు

చెన్నూర్: వృద్ధ కళాకారులను ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని తెలంగాణ జానపద కళాకారుల సంఘం పట్టణ, మండల అధ్యక్షులు దాసరి మొగిలి, చల్లా వెంకటేశ్ అన్నారు. ప్రపంచ జానపద కళాకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్త బస్టాండ్ సమీపంలో సీనియర్ కళాకారులు కొడిపె బక్కయ్య, చల్లా రామయ్యను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రోజు రోజుకు జానపద కళాకారులకు గుర్తింపు లేకుండా పోతుందన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన కళాకారులను ప్రభుత్వం గుర్తించి ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో కళాకారుల సంఘం నాయకులు తాటికొండ శ్రీనివాస్, శంకర్, క్రాంతికుమార్, రాజయ్య, భవాని, గడ్డం లాలు, లచ్చయ్య, వెంకటయ్య, మధుకర్, సౌమ్య, లక్ష్మి, తిరుమల, శ్రీధర్ పాల్గొన్నారు.





నక్షత్రం
శ్రీనివాసటాకీస్
11.00,2.00,6.00, 9.00



చెట్టును నరికేస్తున్న కూలీలు

పచ్చని చెట్టు.. గొడ్డలి వేటు

భీమారం: దాదాపుప 60 సంవత్సరాల నుంచి ప్రయాణికులకు నీడ నిస్తున్న చెట్లను జాతీయ రహదారి విస్తరణలో భాగంగా నరికివేస్తున్నారు. నిజామాబాద్ నుంచి జగ్దల్‌పూర్ వరకు నిర్మిస్తు జాతీయ రహదారి లో ఇప్పుడు రసూల్‌పల్లి నుంచి భీమారంవరకు రోడ్డు విస్తర్ణలో భీమారం వద్ద ఉన్న మహా వృక్షాలను ఆదివారం నుంచి నరికి వేస్తున్నారు.

Zone Guide

ఘనంగా తెలంగాణ జానపద దినోత్సవం

కోటపల్లి: కోటపల్లి మండలం మల్లంపేట గ్రామంలో ఉమ్మడి జిల్లాల ఇన్‌చార్జి అనుమళ్ల మధు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర జానపద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం సాయన్న, మండల ప్రధాన కార్యదర్శి కాత్రల రాజన్న, మండల అధ్యక్షుడు అంగ రాజన్న, సర్పంచ్ సల్వాలా మధునక్క, నీలం మధుకర్, అక్కల మధుకర్ పాల్గొన్నారు.

బాధితులకు విప్ పరామర్శ



పరామర్శిస్తున్న విప్ ఓదెలు

రామకృష్ణాపూర్: మందమర్రి ఏరియాలోని కాసిపేట గనిలో ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడి స్థానిక ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులు ముత్యం కొమురయ్య, కొలిపాక పోషంలను మంగళవారం ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు పరామర్శించారు. కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులకు సూచించారు. విప్ వెంట టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గాండ్లసమ్మయ్య, జె.రవీందర్, తిరుపతిరెడ్డి ఉన్నారు.

అమరణ దీక్షకు మద్దతుగా వినతి పత్రం

చెన్నూర్: జిల్లాలో పని చేస్తున్న జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని మంచిర్యాల జిల్లా కేంద్రంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో ఆమరణ దీక్ష చేపట్టిన జిల్లా అధ్యక్షుడు ప్రకాశ్‌రెడ్డికి మద్దతుగా మంగళవారం స్థానిక పాత్రికేయులు వీఆర్వో రాజన్నకు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్తీక్, రాంబాబు, పవన్‌బజాజ్, బాబ్లు డోబా, సతీశ్ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎంఆర్ వ్యాక్సినేషన్

రామకృష్ణాపూర్: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్యాతనపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అమరవాది గ్రామంలో మంగళవారం మీజిల్స్, రుబెల్లా టీకాలు వేశారు. మీజిల్స్, రుబెల్లా వ్యాధుల బారిన పడకుండా 9 నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ తప్పక ఇప్పించాలని క్లబ్ సభ్యులు గ్రామస్తులకు సూచించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పట్టణ అధ్యక్షుడు అరుకొల్ల సంపత్, వనం సత్యం, శ్రీనివాస్‌రెడ్డి, ఏ.సత్యనారాయణ, సురేందర్, వెంకటేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సర్వీసు రూల్స్‌ను రూపొందించాలి

చెన్నూర్: ఉమ్మడి సర్వీసు రూల్స్‌పై రాష్ట్రపతి ఆమోదం తెలిపిన ప్రభుత్వం అమలు చేయక పోవడం దారుణమని, వెంటనే సర్వీస్ రూల్స్‌ను అమలు చేసి ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శాంతకుమారి అన్నారు. స్థానిక పద్మనగర్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ నెల 28న జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్నామని చె ప్పారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గొల్ల రామన్న, జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్, కోశాధికారి రాజువీరు, ఎస్. శంకరయ్య, మహేశ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శాంతకుమారి

మహాధర్నా వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

చెన్నూర్: కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని వచ్చే నెల 1న హైదరాబాద్‌లో తలపెట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ స్థానిక మండల వనరుల కేంద్రం ఎదుట మంగళవారం సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీఎస్‌టీఈఏ టీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జోడు మధు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాగేందర్, గౌరవ అధ్యక్షుడు రమణారావు, నాయకులు నాగరాజు, కృష్ణ, సతీశ్, సంతోశ్, ముషీర్, శ్రీనివాస్, వివేక్, దిలీప్, శ్యామ్, పీఆర్టీయూ, టీయూటీఎఫ్, డీటీఎఫ్, ఎస్టీయూ సంఘాల నాయకులు శ్రీధర్, పుట్ట శ్రీనివాస్, మేకల రామస్వామి, రాములు, పవన్‌కుమార్, బాస్కర్‌రెడ్డి, అంబాల శ్రీనివాస్, రజనీకాంత్, సతీశ్, మాంతయ్య పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

నిత్యవసర సరుకులు అందజేత

మందమర్రి: స్థానిక మదర్ థెరిసా సొసైటీ ఆధ్వర్యంలో అనాథ పిల్లలకు మంగళవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కిరాణా సరుకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సొసైటీ నిర్వాహకురాలు భువనేశ్వరి మాట్లాడుతూ తాము అనాథ పిల్లలకు ఉచితంగా విద్య అందిస్తున్నట్లు చెప్పారు. అనాథ పిల్లల చేత హరితహారం, ఇతర సామాజిక కార్యక్రమాలు చేపడుతుండడం అభినందనీయమని లయన్స్‌క్లబ్ సభ్యులు కొనియాడారు. కార్యక్రమంలో క్లబ్ జోనల్ కమిటీ సభ్యులు కొంపెల్లి రమేశ్, జిల్లా చైర్మన్ సొత్కు సుదర్శన్, అధ్యక్షుడు కుదిరె అంజయ్య, కార్యదర్శి మాటేటి శ్రీనివాస్, కోశాధికారి మార్కండేయ, డైరెక్టర్లు సామల సత్యనారాయణ, తుమ్మ శ్రీశైలం పాల్గొన్నారు.



సరుకులు అందజేస్తున్న సభ్యులు

కేజీబీవీ టీచర్లు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

కోటపల్లి: జిల్లాలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో పనిచేసే టీచర్లు, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా అధ్యక్షురాలు శాంతికుమారి ఆధ్వర్యంలో ఈనెల 28న మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట చేపట్టే ఆందోళన కార్యక్రమాల కరపత్రాలను మంగళవారం మండలకేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోళ్ల రామన్న, జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్, జిల్లా కోశాధికారి రాజవేణు, జిల్లా కార్యదర్శి శంకరయ్య, నాయకులు మహేశ్, ఇ.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

ఇంటర్వ్యూ



ఇంతియాజ్ అహ్మద్, తహసీల్దార్
అంశం: సాదాబైనామా

ప్రశ్న: మండలంలో సాదాబైనామా క్రమబద్ధీకరణ కోసం ఎన్ని దరఖాస్తులు వచ్చాయి?

జవాబు: మండలంలోని 11 రెవెన్యూ గ్రామాలుండగా వాటి నుంచి 1301 సాదాబైనామా క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తులు వచ్చాయి.

ప్రశ్న: ఎన్ని క్రమబద్ధీకరించబడ్డాయి?

జవాబు: మొత్తం దరఖాస్తులను అన్ని విధాలుగా పరిశీలించడం జరిగింది. వాటిలో 202 మాత్రమే క్రమబద్ధీకరణకు అనుకూలంగా ఉండడం వలన వాటికే అవకాశం కల్పించాం.

ప్రశ్న: మిగిలిన వాటిని ఎందుకు క్రమబద్ధీకరించ లేదు?

జవాబు: 1099 క్రమబద్ధీకరణ కోసం చేసుకున్న దరఖాస్తుదారుల్లో కిరికిరిలు, కోర్టు కేసులు, కాస్తులో లేని వారు, సాదాబైనామా సరిగా లేని వారు ఉన్నారు.

ప్రశ్న: సాదాబైనామాలు క్రమబద్ధీకరించని వాటి పరిస్థితి ఏమిటి?

జవాబు: అట్టి భూమి పట్టాదారుల పేరునే ఉంటుంది.

ప్రశ్న: పట్టణంలోని పరిస్థితి ఏమిటి?

జవాబు: పట్టణంలోని క్రమబద్ధీకరణ కోసం 265 దరఖాస్తులు వచ్చాయి. 1/70 యాక్ట్ ప్రకారంగా ఎలాంటి క్రమబద్ధీకణ జరగదు.

– మందమర్రిరూరల్



చంబర్ సరి చేయరూ



హన్మాన్‌బస్తీలో పగిలిపోయిన చంబర్

బెల్లంపల్లి: బెల్లంపల్లి మున్సిపాలిటీ 25వ వార్డు హన్మాన్‌బస్తీలో తాగు నీటి సరఫరా చేసే చంబర్ పగిలిపోయింది. చంబర్ కుంగిపోయి ప్రమాదకరంగా మారింది. నెలలు గడుస్తున్నా మరమ్మతు చేయడం లేదు. కొత్త చంబర్ ఏర్పాటు చేయకపోవడంతో ఇబ్బందులు కలుగుతున్నాయి. ఇప్పటికైనా చంబర్‌ను సరిచేసి ఇక్కట్లు లేకుండా చూడాలని ఆ బస్తీకి చెందిన రతీష్ అనే యువకుడు కోరుతున్నాడు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9701909596

అంతర్గతం అస్తవ్యస్తం..

సాక్షి విజిట్

గ్రామాల్లో అంతర్గత రోడ్లు అస్తవ్యస్తంగా మారాయి. రెండు రోజుల క్రితం భారీ వర్షం కురవడంతో రోడ్లు చిత్తడిగా మారాయి. అడుగుతీసి అడుగువేయలేని విధంగా బురదమయంగా మారి గ్రామస్తులను ఇక్కట్లకు గురిచేస్తున్నాయి. రోడ్ల దుస్థితిపై 'సాక్షి' విజిట్.



భీమిని: మండలంలోని ఖర్జీభీంపూర్ గ్రామానికి వెళ్లే రోడ్డు వర్షానికి పూర్తిగా బురదమయంగా మారింది. విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంబులెన్స్ కూడా రాకపోతుండడంతో ఇక్కట్లకు గురవుతున్నారు.



వేమనపల్లి: మండలంలోని చామనపల్లి పరిధి బమ్మెన గ్రామ రోడ్లు నరకప్రాయంగా మారాయి. అటవీ మార్గంలో రోడ్డు పూర్తిగా బురదమయంగా మారింది. పల్లె వెలుగుతో పాటు వాహనాల రాకపోకలు లేక రవాణా స్తంభించిపోతోంది.



తాండూర్: మండలంలోని కొత్తపల్లి మేజర్ పంచాయతీ రాజీవ్‌నగర్ కాలనీ రోడ్డులో అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి నెలకొంది. రాత్రిళ్లు ఈ రోడ్డుగుండా వెళ్లే వారు ప్రమాదాలబారిన పడుతున్నారు.



నెన్నెల: మండలంలోని చిత్తాపూర్ బీసీ వాడలో అంతర్గత రహదారులు బురదమయంగా మారి నడవలేని దుస్థితిలో ఉన్నాయి. చినుకు పడితే చాలు చిత్తడిగా మారి నరకం చూపుతున్నాయి.



కాసిపేట: మండలంలోని గోండుగూడకు వెళ్లే రోడ్డు దుస్థితి ఇది. పల్లంగూడ పంచాయతీ పరిధి తంగళ్లపల్లి సమీపంలో ఉన్న ఈ గ్రామ రోడ్లు మోకాలిమంటి బురదతో నిండి ఉన్నాయి.

న్యూస్ బాక్స్

కొనసాగుతున్న ఎంఆర్ వ్యాక్సినేషన్



బెల్లంపల్లి: ఎస్‌ఆర్ పాఠశాలలో టీకాలు వేస్తున్న సిబ్బంది

వేమనపల్లి: మండలంలోని మారుమూల గ్రామాలైన సూరారం, జిల్లెడ, బుయ్యారం, జక్కెపల్లి గ్రామాల్లో వైద్య సిబ్బంది మంగళవారం ఎంఆర్ టీకాలు అందజేశారు. వైద్యాధికారి రష్‌పాల్ ఆధ్వర్యంలో సుమారు 312 మంది చిన్నారులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో హెల్త్‌సూపర్‌వైజర్‌లు సరోజ, అచ్యుత్, హెల్త్‌అసిస్టెంట్‌లు ఆర్ బాపు, లింగన్న, షణ్ముఖచారి, ఏఎన్‌ఎంలు తిరుపతమ్మ, రాజేశ్వరి, మంజుల, ఉమాదేవి, మాధవి, ఆశావర్కర్లు లలిత, అంగన్వాడీ కార్యకర్తలు పద్మ, పుల్లక్క, సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి: బెల్లంపల్లి సింగరేణి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించారు. ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు టీకా వేయించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం వంగళ ఉమారాణి, కరస్పాండెంట్ చక్రపాణి, వైద్య సిబ్బంది తదిరతులు పాల్గొన్నారు.

ఎస్‌ఆర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో టూటౌన్ ఎస్‌హెచ్‌వో జె.సురేష్, హెచ్‌ఎం శేఖర్ తదితరులు పాల్గొన్నారు. సెయింట్ విన్సెంట్ ఉన్నత పాఠశాలలోనూ రుబెల్లా , తట్టు వ్యాక్సిన్ వేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు విన్సెంట్, రాజలింగం, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

పారిశుధ్య నిర్వాహణకు పెద్దపీట వేయాలి

- ఐసీడీఎస్ పీడీ రవూఫ్‌ఖాన్

భీమిని: గ్రామాల్లో పారిశుధ్య నిర్వాహణకు ప్రజాప్రతినిధులు పెద్దపీట వేయాలని ఐసీడీఎస్ పీడీ రవూఫ్‌ఖాన్ సూచించారు. కన్నెపల్లి మండల కేంద్రంలోని బారె వాడలో మంగళవారం ఆయన పర్యటించి మాట్లాడారు. విష జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. తాగునీటి క్లోరినేషన్ చేయించాలన్నారు. పంచాయతీ కార్యదర్శి అందుబాటులో లేకపోవడంతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రతిరోజూ అందుబాటులో ఉండి పారిశుధ్య నిర్వాహణ సక్రమంగా చేపట్టాలన్నారు. లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతకు ముందు జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేయించారు. ఆయన వెంట ఉప సర్పంచ్ రోషన్‌అలీ తదితరులు ఉన్నారు.



మురుగు గుంతలను పరిశీలిస్తున్న పీడీ

జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపిక



పోటీలకు ఎంపికైన విద్యార్థులు

తాండూర్: మండలానికి చెందిన ఏడుగురు విద్యార్థులు జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపికయ్యారు. స్థానిక జెడ్పీహెచ్‌ఎస్, విద్యాభారతి ఉన్నత పాఠశాలకు చెందిన కొల్లూరి అంజలి, ఎ.సృశిత, కె.అరుణ, ఎస్.అభిరామ్, పి.ఆదర్శ్, సిహెచ్.వెంకటస్వామి, స్వస్తిక్ ఎంపికైన వారిలో ఉన్నారు. వీరికి మంగళవారం తహసీల్దార్ రామచంద్రయ్య సన్మానం చేశారు. కార్యక్రమంలో ఏఎస్సై సాగర్, శిక్షకురాలు శ్రీలత, డిప్యూటీ తహసీల్దార్ మాణిక్‌రావు, విద్యాభారతీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్, ఆర్ఐ శ్యాంలాల్ తదితరులు పాల్గొన్నారు.

చాకేపల్లిలో 'హరితహారం'

బెల్లంపల్లి: మండలంలోని చాకేపల్లిలో మంగళవారం హరిత హారం కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛభారత్ జిల్లా అధ్యక్షుడు కె.గోవర్ధన్ నేతృత్వంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఖాళీ స్థలాల్లో, రోడ్ల వెంట విస్తారంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో స్వచ్ఛ భారత్ జిల్లా అధ్యక్షుడు కె.గోవర్ధన్, బీజేపీ జిల్లా కార్యదర్శి దూది ప్రకాష్, సి.హెచ్. శ్రీనివాస్, ఎం.రాములు, మధు తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

మురుగు గుంతలు పూడ్చాలి



తాండూర్: మండల కేంద్రంలోని బుధవారం సంత ప్రాంతంలో రోడ్డుకిరువైపులా ఉన్న మురికి నీటి గుంతలను పూడ్చివేయించాలి. వీటిపై ఎవరూ శ్రద్ధ కనబర్చడం లేదు. రోడ్డుకు రెండు వైపులా కొత్తపల్లి, తాండూర్ గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్నాయి. అయినా ఎవరూ పట్టించుకోవడం లేదు. అధికారులు స్పందించి గుంతలు పూడ్చి నీరు నిల్వ లేకుండా చూడాలి.

\- మహంకాళి శ్రీనివాస్, తాండూర్ ఐబీ





నేనే రాజు నేనే మంత్రి
రామకృష్ణ (బెల్లంపల్లి)
11.15, 2.15, 6.15, 9.15

జయ జానకి నాయక
బాలాజీ (బెల్లంపల్లి)
11.15, 2.15, 6.15, 9.15

జయ జానకి నాయక
వెంకటరమణ 70ఎంఎం
(కాగజ్‌నగర్)11.00,2.00,
6.00, 9.00



మరిగోళ్లను నిమజ్జనానికి ఊరేగింపుగా తీసుకెళ్తున్న చిన్నారులు

కొత్తపల్లిలో మరిగోళ్ల నిమజ్జనం..

వేమనపల్లి: గ్రామాల్లో చిన్నారులు సరదాగా ఉపయోగించే మరుగోళ్ల(పాకోళ్ల)కు పొలాల, బడుగ పండగతో సెలవు పలికారు. నేతకాని, మహర్ కులస్తులకు మరిగోళ్లను నిమజ్జనం చేసే ఆచారం అనాదిగా వస్తుంది. సాధారణంగా వర్షాకాలం వచ్చిందంటే చిన్నారులు కర్రలతో చేసిన మరిగోళ్లు తొక్కుతారు. గ్రామ దేవతలైన ముసలమ్మ, ముసలయ్యల ఇల్లారు వద్దకు వాటిని తీసుకెళ్లి మొక్కులు అర్పిస్తారు. మంగళవారం చిన్నారులు మరుగోళ్లను నిమజ్జనం చేశారు.

మట్టి ఎద్దుల విగ్రహాలు నిమజ్జనం



పూజలు చేస్తున్న నేతకానిలు

తాండూర్: పొలాల అమావాస్య సందర్భంగా మండలంలోని అచ్చులాపూర్ గ్రామం కొమ్ముగూడెంలో మట్టి ఎద్దుల విగ్రహాల నిమజ్జనం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. నేతకాని కులస్తులు సామూహికంగా చెరువు వద్దకు వెళ్లి నిమజ్జనం చేశారు. అంతకు ముందు ఇళ్లలో ప్రత్యేక పూజలు చేశారు. వ్యవసాయరంగంలో చేదోడు వాదోడుగా నిలుస్తున్న ఎద్దులు ఆయురోగ్యాలతో జీవించాలని ఆక్షాంక్షించారు.

బాధిత కుటుంబానికి చేయూత

భీమిని: కన్నెపల్లి మండల కేంద్రంలో గత వారం విషజ్వరంతో మృతి చెందిన దోగుంట అంజలి కుటుంబ సభ్యులకు టీఆర్‌ఎస్ యూత్ మండల అధ్యక్షుడు సుంకరి తిరుపతి చేయూతనందించారు. యూత్ సభ్యులతో కలిసి రూ.8వేలు విలువ చేసే కిరాణా సామాగ్రి అందజేశారు. నాయకులు చండ సత్యనారాయణ, శ్రీనివాస్, బాపురావు పాల్గొన్నారు.

అడవి పందుల దాడిలో గాయాలు

తాండూర్: మండల కేంద్రం శివారులోని బతుకమ్మ కుంట చెరువు సమీపంలో ఉన్న చేలలో అడవి పందులు దాడిచేసిన ఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. తాండూర్‌కు చెందిన బండి పుష్పలత–రవీందర్ దంపతులు పంటచేలో మంగళవారం పనులు చేసుకుంటున్నారు. అడవి పందుల గుంపు ఒక్కసారిగా వారిపై దాడి చేసింది. ఇది గమనించిన పక్కచేలో ఉన్న కారెంగుల సత్తయ్య అక్కడికి రావడంతో అతనిపై కూడా పందులు దాడి చేశాయి. వీరిని 108లో బెల్లంపల్లి ఆస్పత్రికి తరలించి అక్కడి నుంచి మంచిర్యాలకు తీసుకెళ్లారు.

ఇందిరాగాంధీ శతజయంతోత్సవాలు



ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

బెల్లంపల్లి: మాజీ ప్రధాని ఇందిరాగాంధీ శతజయంతి వేడుకలను పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. నాయకులు ఇందిరా చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వివిధ రంగాల్లో రాణిస్తున్న ఐదుగురు మహిళలను సన్మానించారు. దేశానికి ఇందిరాగాంధీ చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి ఎం.సూరిబాబు, నియోజకవర్గ ఇన్‌చార్జి సిహెచ్.శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ.అఫ్జల్, పట్టణ అధ్యక్షుడు కె.శ్రీనివాస్, మండల అధ్యక్షుడు జె.బానయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కె. సతీష్, ఓబీసీ సెల్ జిల్లా కార్యదర్శి జి.జయరాం, నాయకులు రవి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రుణాల కోసం లబ్ధిదారుల ఎంపిక

నెన్నెల: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీపై అందిస్తున్న రుణాల కోసం మంగళవారం లబ్ధిదారుల ఎంపిక గ్రామసభలు నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు నందులపల్లి, కుశ్నపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన గ్రామసభల్లో ఎంపీడీవో రాధాకృష్ణ పాల్గొని మాట్లాడారు. నెన్నెల డీజీబీ పరిధిలో 15 యూనిట్లు, ఆవుడం బ్యాంకు పరిధిలో 17 యూనిట్లు మంజూరైనట్లు తెలిపారు. సబ్సిడీ రాగానే రుణాలు అందజేస్తామన్నారు. లబ్ధిదారులు రుణాలను వినియోగించుకుని ఉపాధి పొందాలన్నారు. గ్రామసభల్లో సర్పంచ్‌లు ఆస్మాబేగం, సాగర్‌గౌడ్, స్వప్న, కో ఆప్షన్ సభ్యుడు ఇబ్రహీం, బ్యాంకర్లు, కార్యదర్శి పద్మనాభం, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఘనంగా జానపద కళల దినోత్సవం



భీమిని: ఒగ్గు కళాకారులతో కలిసి కేక్ కట్ చేస్తున్న కన్నెపల్లి ఎస్సై

భీమిని: ప్రపంచ జానపద కళల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. కన్నెపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్సై లక్ష్మణ్ పాల్గొని కేక్ కట్ చేశారు. అంతరించిపోతున్న ఒగ్గు కళలను ఆదరించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఒగ్గు కథల ద్వారా సామాజికాంశాలను తెలియజేస్తున్న కళాకారులను అభినందించారు. కార్యక్రమంలో ఒగ్గు కళాకారుల సంఘం అధ్యక్షుడు వీరపోశ మల్లు, ఉపాధ్యక్షుడు మొండయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రాచీన కళలను కాపాడుకోవాలి...

నెన్నెల: మండలంలోనా కోనంపేటలో నిర్వహించిన జానపద కళాకారుల దినోత్సవంలో జెడ్పీటీసీ సభ్యురాలు కొడిపె భారతి పాల్గొని కేక్ కట్ చేశారు. ఆమె మాట్లాడుతూ నెట్ సేవలు మారుమూల ప్రాంతాలకు చేరినా గ్రామీణ కళారూపం సజీవంగానే ఉందన్నారు. ఒగ్గు కథ, చిరుతల రామాయణం, భాగవతం, బుర్రకథలకు నేటికీ పల్లెల్లో ఆదరణ తగ్గలేదన్నారు. గ్రామీణ కళాకారుల కోసం కేసీఆర్ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. కార్యక్రమంలో కళాకారుల సంఘం మండల అధ్యక్షుడు గుంటి శ్రీశైలం, సర్పంచ్ చిన్నక్క, కళాకారులు ఏనుగుల శంకర్, మల్లయ్య, రమేశ్, శంకర్, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేమనపల్లి: మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో జానపద కళకారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఈరు భీమయ్య పాల్గొని కేక్ కట్ చేసి మాట్లాడారు. ఈనెల 26న జిల్లా కేంద్రంలో కళాకారులతో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సంఘం మండల ఇన్‌చార్జి కొండి మల్లేష్, నాయకులు తిరుపతి, బీరయ్య, రాజన్న, శ్రీను, కొముర‌య్య తదితరులు పాల్గొన్నారు.

పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలి



నెన్నెల: యువకులనుద్దేశించి మాట్లాడుతున్న ఎస్సై చందర్

నెన్నెల: గణేశ్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్సై భూక్య చందర్ సూచించారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన గణేశ్ ఉత్సవ కమిటీ, యువకులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఉత్సవ కమిటీ సభ్యులు మండపం ఏర్పాటుకు పోలీసు శాఖ అనుమతి తీసుకోవాలన్నారు. మండపం వద్ద డీజేలకు అనుమతి లేదని తెలిపారు. విద్యుత్ వినియోగానికి ఆ శాఖ అనుమతి తప్పనిసరి అని వెల్లడించారు. అనుమానస్పదమైన వ్యక్తులు పూజకు వస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆస్మాబేగం, ఎంపీడీవో రాధాకృష్ణ, కో ఆప్షన్ సభ్యుడు ఇబ్రహీం, కార్యదర్శి పద్మనాభం పాల్గొన్నారు.

కన్నెపల్లి పోలీస్ స్టేషన్‌లో..

భీమిని: కన్నెపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్సై లక్ష్మణ్ వివిధ గ్రామాల సర్పంచ్‌లు, గణేశ్ మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. వినాయక చవితి, బక్రీద్ పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. గణేశ్ మండపాల వద్ద అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

ఇంటర్వ్యూ

పండుగలకు పోలీస్ బందోబస్తు

అంశం : శాంతిభద్రతలు

లక్ష్మణ్, ఎస్సై, కన్నెపల్లి



భీమిని: గణేశ్ నవరాత్రులు, బక్రీదు పండుగలను ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని కన్నెపల్లి ఎస్సై లక్ష్మణ్ సూచిం చారు. పండుగల నేపథ్యంలో చేపడుతున్న బందోబస్తు, సూచనలపై 'సాక్షి' ఆయనను పలకరించింది.

సాక్షి: గణేశ్ మండపాల ఏర్పాటుకు సూచనలు.?

ఎస్సై: గణేశ్ మండపాల నిర్వాహకులు ముందుగా పోలీసుల అనుమతులు పొందాలి. విద్యుత్ కనెక్షన్ కోసం ట్రాన్స్‌కో వారి అనుమతి తీసుకోవాలి. మండపాల అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడొద్దు. ఇప్పటికే శాంతి కమిటీ సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నాం. గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు, ఆయా మతాలకు చెందిన పెద్దలను భాగస్వామ్యం చేస్తున్నాం.

సాక్షి: చందాల పేరుతో బలవంతపు వసూళ్లపై చర్యలు.?

ఎస్సై: విరాళం అంటేనే ఇష్టపూర్వకంగా ఇవ్వడం. ఒకవేళ నిర్వాహకులు బలవంతంగా వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

సాక్షి: డీజేలు, మైక్‌లకు అనుమతి ఇస్తున్నారా.?

ఎస్సై: ఎక్కడ కూడా డీజేలకు అనుమతి ఇవ్వడం లేదు. మైక్ సిస్టమ్‌లకు అనుమతి తీసుకొని శాంతియుతంగా నడుచుకోవాలి. నవరాత్రి ఉత్సవాలకు ప్రత్యేకంగా భద్రత ఏర్పాట్లు చేపడతున్నాం. పతి రోజూ సిబ్బందితో రాత్రి గస్తీ ఏర్పాటు చేస్తాం.

బుధవారం | ఆగస్టు | 23 | 2017 సాక్షి

ప్రతిమల తయారీ.. ఉచిత పంపిణీ

• పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు • అవగాహన కల్పిస్తూ ముందుకు..



ఇంటింటికీ మట్టి విగ్రహాలు అందజేస్తున్న విద్యార్థులు(ఫైల్)

చెన్నూర్‌రూరల్: పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఏటా విద్యార్థులు మట్టి విగ్రహాలు తయారు చేస్తూ గ్రామంలో ఇంటింటికీ తిరిగి వాటిని ఉచితంగా అందజేస్తున్నారు. మండలంలోని సుద్దాల గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయురాలు కళ్యాణి ప్రోత్సాహంతో విద్యార్థులు ముందుకు సాగుతున్నారు. మూడేళ్లుగా వినాయక ప్రతిమలను తయారు చేస్తూ గ్రామంలో ఉచితంగా అందజేస్తున్నారు. వినాయక చవితికి ఒకటి, రెండు రోజుల ముందే చెరువుకు వెళ్లి మట్టిని తీసుకువచ్చి చిన్న, చిన్న ప్రతిమలను తయారు చేస్తున్నారు. గ్రామంలో పర్యావరణ పరిరక్షణపై ర్యాలీని చేపడుతున్నారు. గ్రామస్తులకు అవగాహన కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో ప్రతీ సంవత్సరం మట్టి విగ్రహాలను తయారు చేస్తున్నట్లు విద్యార్థులు పేర్కొంటున్నారు. ఈ ఏడాది కూడా మట్టితో విగ్రహాలను తయారు చేయించి గ్రామంలో అందజేయనున్నట్లు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఓం ప్రకాశ్, బిల్లా తిరుపతయ్య తెలిపారు. ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను పూజిస్తే పర్యావరణ పరిరక్షణకు పాటు పడిన వారవుతారని వారు పేర్కొంటున్నారు.

చిట్టి చేతులతో.. మట్టి ప్రతిమలు



తయారు చేసిన మట్టి వినాయక విగ్రహాలతో విద్యార్థులు
శిక్షణ ఇస్తున్న హెచ్‌ఎం

నెన్నెల(బెల్లంపల్లి): పర్యావరణానికి మేలు జరగాలని మైలారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాజమాన్యం మట్టి గణపతుల తయారీకి శ్రీకారం చుట్టింది. మూడేళ్లుగా విద్యార్థులతో మట్టి వినాయకులను తయారు చేయిస్తూ పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతున్నారు. చిట్టి చేతులతో తయారు చేసిన మట్టి ప్రతిమలను స్థానికులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు పాఠశాల హెచ్‌ఎం లింగయ్య తెలిపారు.

మూడేళ్లుగా తయారు చేయిస్తున్నాం..



మూడేళ్లుగా విద్యార్థులతో మట్టి ప్రతిమలను తయారు చేయించి గ్రామస్తులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నాం. మట్టి ప్రతిమల వాడకంతో పర్యావరణం దెబ్బతినకుండా ఉంటుంది. గ్రామస్తులకు సైతం పీవోపీ విగ్రహాలపై అవగాహన కల్పిస్తున్నాం.

- లింగయ్య, హెచ్‌ఎం, మైలారం

40 ఏళ్లుగా మట్టి ప్రతిమలకే పూజలు

చెన్నూర్: పట్టణానికి చెందిన కొమ్మెర దత్తామూర్తి సిద్ధాంతి, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు మంజుల, విశ్వబ్రాహ్మణ కులస్తులు గత కొన్నేళ్లుగా మట్టి వినాయక ప్రతిమలను తయారు చేస్తున్నారు. విశ్వకర్మలు 40 ఏళ్లుగా మట్టి వినాయకున్ని తయారు చేసి నవరాత్రి ఉత్సవాలను జరుపుకుంటున్నారు. గత మూడేళ్లుగా ఉపాధ్యాయురాలు మంజుల పర్యావరణ పరిరక్షణ కోసం 50 మట్టి విగ్రహాలను తయారు చేస్తారు. విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్నారు. పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నారు.

అందరి బాధ్యత..



పర్యావరణాన్ని రక్షించుకోండం అందరి బాధ్యత. రసాయనాల విగ్రహాలతో కలిగే నష్టాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలి. విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావాలి. ప్రతి ఏటా స్వయంగా 40 నుంచి 50 మట్టి విగ్రహాలను తయారు చేసి విద్యార్థులకు అందజేస్తున్నాం. అవగాహన ర్యాలీలు నిర్వహిస్తున్నాం.

- మంజుల, ఉపాధ్యాయురాలు, చెన్నూర్

మట్టి గణపతికి జై..

• మట్టి ప్రతిమల ఆరాధనే శ్రేయస్కరం
• పర్యావరణానికి మేలు
• కాలుష్యానికి చెక్

విఘ్నాలు తొలగించే దేవుడు వినాయకుడు.. ఏ పూజ చేయాలన్నా ముందు విఘ్నేశ్వరుడిని ఆరాధించాల్సిందే.. గొప్ప సంకల్పంతో అనుకున్న కోరికలు నెరవేరాలని వాడవాడలా వినాయకుల్ని ప్రతిష్ఠిస్తారు. ఆరాధనలో ప్రకృతికి, మానవాళికి హాని జరుగుతుందా అనేది గమనించాలి. రంగుల విగ్రహాల వల్ల కాలుష్యం, ఇతర అనర్థాలు చోటు చేసుకుంటున్నాయి. వీటన్నింటికీ చెక్ పెట్టాలంటే మట్టి విగ్రహాలను పూజించాలి. ప్రకృతిని ప్రేమించాలి. మట్టి విగ్రహాల మహత్యంపై 'సాక్షి' ప్రత్యేక కథనం..



తయారు చేసిన మట్టి ప్రతిమ

మంచిర్యాలఅగ్రికల్చర్/ మంచిర్యాలఅర్బన్: ఉమ్మడి జిల్లా ప్రజలు గతంలో పాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల కొనుగోలుకు మొగ్గు చేపేవారు. ప్రస్తుతం పర్యావరణానికి హాని కలుగకూడదని మట్టి విగ్రహాలనే వాడుతున్నారు. అంతేకాకుండా పలు పాఠశాలల విద్యార్థులు మట్టి విగ్రహాలను తయారు చేస్తూ పర్యావరణంపై ప్రజల్లో చైతన్యం కల్గిస్తున్నారు. మట్టి విగ్రహాలను వినియోగించాలని కొన్ని ప్రైవేటు పాఠశాలలు స్వచ్ఛంద సంస్థలు ప్రచారం చేస్తున్నాయి.

ప్రాణహాని..

వాగులు, వంకలు, జలపాతాలలో వినాయకులను నిమజ్జనం చేస్తారు. రసాయనాలతో తయారు చేసిన వినాయక ప్రతిమలతో నీరు కాలుష్యం అవుతుంది. విషపూరితపు రసాయనాలు నీటిలోని జీవరాసుల ప్రాణాలను హరిస్తాయి. రసాయనాలున్న నీటిని పశువులు తాగితే ప్రాణానికి నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. అంతేకాకుండా ఆ నీటిని ఎవరైనా తాగితే చర్మవ్యాధులు, అనేక ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయి.

పీవోపీతో అనర్థాలు

- రసాయనాలతో చేసిన వినాయక విగ్రహాలు త్వరగా నీటిలో కరుగవు.
- విగ్రహాలకు వినియగించిన కెమికల్స్ నీటిపై తెట్టులా పేరుకుపోతాయి.
- నీటిలో నివసించే జీవరాసులు మరణిస్తాయి.
- ఆ నీటిని తాగిన ప్రజలకు వ్యాధులు వస్తాయి.

మట్టి ప్రతిమలతో మేలు..

నీటిలో మట్టి విగ్రహాలు సులువుగా కరిగిపోతాయి.
మట్టి విగ్రహాలు నీటిని కలుషితం చేయవు.
జలచరాలకు హాని జరగదు. పర్యావరణంపై ఎలాంటి ప్రభావం ఉండదు.
నిమజ్జనం చేసిన తర్వాత విగ్రహాల మట్టిని తీసుకెళ్లి పూల కుండీల్లో వేస్తే మరింత మంచిది.

వివిధ ఆకృతుల్లో వినాయకుడు..

రంగులు పూసే భారీ విగ్రహం వల్ల పర్యావరణానికి హాని కల్గుతోంది. ఇదివరకు చాక్‌లెట్ కవరుతో చేసిన వినాయకుడు, పూసాల వినాయకుడు, రావి ఆకులు, సుద్ద ముక్కలు, పిండి, రకరకాల పర్యావరణహిత వినాయకులను తయారు చేసి పూజించిన సందర్భాలున్నాయి. మట్టితో చేసిన ప్రతిమకే పూజ చేసి నిమజ్జనం చేస్తే పర్యావరణానికి మేలుతో పాటు గణనాథుడికి సంప్రదాయంగా పూజలు చేసినట్లు అవుతుందని పెద్దలు చెబుతున్నారు.

శాస్త్రీయత కోణం..

పూర్వం చెరువులో మట్టిని శుద్ధి చేసిన తర్వాత ఆమట్టితో విగ్రహలను తయారు చేసేవారు. దీంతో చెరువులో పూడికతీత కొంత మేర జరిగేది. పూజల అనంతరం విగ్రహాన్ని అదే చెరువులో నిమజ్జనం చేసేవారు. దీంతో నీటిలోని సూక్ష్మక్రిములు నశించేవి. మట్టి విగ్రహల వల్ల సాధ్యమైనంత వరకు పూర్తి విగ్రహం కరిగేది. నీరు కలుషితమయ్యేది కాదు. జీవరాశులకు ఎలాంటి ప్రమాదం జరిగేది కాదు.

30 ఏళ్లుగా మట్టి విగ్రహాలు



1987లో తయారు చేసిన మట్టి విగ్రహం

నెన్నెల మండలానికి చెందిన ఆర్‌ఎంపీ వైద్యుల కాసం పురుషోత్తం 30 సంవత్సరం నుంచి మట్టి విగ్రహాలు తయారు చేస్తున్నాడు. 20 సంవత్సారలు పాటు మండల కేందరలో ఇతను చేసిన విగ్రహంతోనే నవరాత్రి పూజలు నిర్వహించేవారు. వినాయక చవితి నెల రోజుల ముందుగానే బంకమట్టి, సాధారణ రంగులతో విగ్రహాన్ని తయారు చేస్తున్నాడు. ఎలాంటి నగదు ఆశించకుండా తన ఇంట్లోనే విగ్రహానికి రూపాన్ని దిద్దేవాడు. మూడు ఫీట్ల విగ్రహం మొదలు కొని 6 ఫీట్ల విగ్రహం వరకు తయారు చేశారు. మండల కేంద్రంతో పాటు చుట్టపక్కల ఖర్జీ, తదితర గ్రామాలకు విగ్రహాలను తయారు చేసి ఇస్తుండేవారు. గతంలో గ్రామ ప్రజలంతా కలిసి ఒకే విగ్రహం ఏర్పాటు చేసి పూజలు నిర్వహించే వారు. ప్రస్తుతం వాడవాడకూ ఒక విగ్రహం ఏర్పాటు చేయడం. క్రమేపీ మారుతున్న కాలంతో పీవోపీతో తయారు చేసే విగ్రహాలు రంగ ప్రవేశం చేయడంతో గత కొన్ని సంవత్సరాలుగా పెద్ద విగ్రహాలను తయారు చేయడం మానుకున్నారు.

పీవోపీ విగ్రహాలతో ప్రమాదం..



నేను స్వ గ్రామంతో పాటు పక్క గ్రామాలకు సైతం మట్టి విగ్రహాలను తయారు చేసి ఇచ్చాను. వినాయక విగ్రహాలు తయారం చేయడం అంటే భక్తితో పాటు చిన్ననాటి నుంచి చాలా ఆసక్తి ఉండేది. 1987 నుంచి ఇప్పటి 45 పెద్ద విగ్రహాలు, 80 వరకు చిన్న సైజు విగ్రహాలను తయారు చేశాను. రసాయనిక రంగుల విగ్రహాల వాడకం పెరిగిపోవడంతో మట్టి విగ్రహాలు తయారు చేయడం తగ్గించాను. మా ఇంట్లో నేను తయారు చేసిన ప్రతిమతోనే 36 ఏళ్లుగా పూజలు నిర్వహిస్తున్నాం. చుట్టపక్కల వారికి కూడా తయారు చేసి ఇస్తున్నాను.

- కాసం పురుషోత్తం, నెన్నెల

ఆదర్శం ఈ యువత

ఆదిలాబాద్‌కల్చరల్: ప్లాస్టర్ ఆఫ్ పారిస్(రంగు) ప్రతిమలతో పర్యావరణానికి నష్టం వాటిల్లే ప్రమాదం ఎక్కువగా ఉంది. నీరు, గాలి, కాలుష్యమవుతాయి. వీటివల్ల పర్యావరణానికే కాకుండా మానవాళికి కూడా అనేక అనర్థాలు జరిగే అవకాశం ఉంది. హంగూ ఆర్భాటాలకు పోకుండా మట్టి ప్రతిమలనే పూజిస్తూ జిల్లా కేంద్రానికి చెందిన యువకులు ఆదర్శంగా నిలుస్తున్నారు.

పర్యావరణ సేవకుడు గణేష్..

పట్టణంలోని కుమార్‌పేట గణేష్ మండలిలో కొన్నేళ్లుగా మట్టి ప్రతిమల్నే ప్రతిష్ఠిస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలోనే ఈ ప్రత్యేకతతో కూడిన విగ్రహాన్ని పట్టణంలో చించరవాడ కాలనీకి చెందిన ప్రముఖ కళాకారుడు ఊరే గణేష్ ప్రతి ఏడాదిటా తయారు చేస్తున్నారు. అతి పెద్ద ఎత్తయిన విగ్రహం జిల్లాలో ఇది ఒక్కటే. ప్రస్తుతం 41 అడుగుల ఎత్తుతో నిర్మించే ఈ భారీ విగ్రహాన్ని మట్టితో తయారు చేస్తున్నారు. ప్రతీ ఏడాది మట్టి విగ్రహాన్ని తయారు చేయడం వీరి విశిష్టత. ఊరే గణేష్ మట్టిని వినియోగిస్తూ విగ్రహాన్ని తయారు చేస్తూ తనకంటూ ప్రత్యేకతను చాటుకుంటున్నారు. పర్యావరణాన్ని పరిరక్షించాలని ఉత్తమ సంకల్పంతో ఇలా తయారు చేస్తున్నారు. ఎత్తయిన ఈ విగ్రహాన్ని మట్టితో తయారు చేసి, అదే స్థలంలో నిమజ్జనం చేస్తారు. విగ్రహం తయారీలో వరిగట్టి మట్టిని వాడుతూ ఆదర్శంగా నిలుస్తున్నాడు ఊరేగణేష్. దీంతో పాటు పట్టణ యువజన సంఘాల అధ్యక్షుడిగా ఉంటూ పట్టణంలో పలు సేవ కార్యక్రమాలు కూడా చేపడుతున్నాడు.



మట్టి విగ్రహాలకే ప్రాధాన్యం..

పట్టణంలోని కొత్తకుమ్మరి వాడకు చెందిన గజానన్ ఐదేళ్లుగా మట్టి విగ్రహాల తయారీకే ప్రాధాన్యమిస్తున్నారు. కొన్నేళ్ల కిందట మహారాష్ట్ర నుంచి వచ్చిన తన బావ శివాజీతో సహకారంతో విగ్రహాలను తయారు చేస్తున్నారు. ఎటువంటి విగ్రహాలనైనా డిజైన్‌లతో అలంకరించడమే కాకుండా విగ్రహాల విభిన్న రీతిలో తయారు చేయడం వీరి ప్రత్యేకత. అందుకుగానూ మట్టితోనే విగ్రహాలను ఆర్డర్‌పై తయారు చేసి ఇస్తారు. మట్టి, వరిగట్టి, కట్టె, ఇనుప సామగ్రి ఆధారంగా విగ్రహాలను తయారు చేస్తూ పర్యావరణ సేవ చేస్తున్నాడు. ప్లాస్టర్‌ప్యారీస్ విధానాలకు తాము వ్యతిరేకమని, పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని విగ్రహాలను తయారు చేస్తున్నట్లు వారు పేర్కొంటున్నారు.



కాలుష్యాన్ని తగ్గించేందుకు..



విద్యార్థులకు అందజేస్తూ..



మట్టి విగ్రహాలపై అవగాహన కల్పిస్తున్న స్టేట్ ప్రాజెక్ట్ అధికారి విద్యాసాగర్

మొదట్లో వినాయక చవితి ఉత్సవాలకు పూర్తిగా మట్టి విగ్రహాలను తయారు చేసే వారు. క్రమంగా రంగుల విగ్రహాల వాడకం పెరిగాయి. దీంతో పాటు పర్యావరణ కాలుష్యం కూడా పెరిగింది. కాలుష్యాన్ని తగ్గించేందుకు నేషనల్ గ్రీన్ కోర్ సంస్థ ముందుకు వచ్చింది. నిర్మల్‌లోని జుమ్మెరాత్‌పేట ఉన్నత పాఠశాలలో నేషనల్ గ్రీన్ కోర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మట్టి విగ్రహాల తయారీలో పూర్తి అవగాహన కల్పించారు. దీంతో విద్యార్థులు స్వంతగా మట్టి ప్రతిమలు తయారు చేస్తూ ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నారు

– సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్

ప్రకృతి సేవలో ఆరేళ్లు..



డిగ్రీ కళాశాలలో మట్టి ప్రతిమలు తయారు చేస్తున్న విద్యార్థులు

బెల్లంపల్లి: మట్టితో వినాయకుడి ప్రతిమలను తయారు చేయడంలో బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు నేర్పరులు. ఆరేళ్ల నుంచి ప్రతీ ఏడాది మట్టి ప్రతిమలు తయారు చేస్తూ ఉచితంగా ప్రజలకు అందిస్తున్నారు. ప్రకృతికి హాని జరగకుండా తమవంతుగా సేవ చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జీతీయ సేవా సథకం (ఎన్‌ఎస్‌ఎస్) ద్వారా మట్టి వినాయక ప్రతిమల తయారీకి అంకురార్పణ జరిగింది. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి గజ్జెల్లి మోహన్ ప్రత్యేక చొరవతో విద్యార్థులు మట్టి విగ్రహలను తయారు చేయడం ప్రారంభించారు. తొలుత విద్యార్థులకు మట్టి విగ్రహాల తయారీ ప్రాధాన్యాన్ని వివరించారు. రసాయనిక పదార్థాలతో తయారు చేసిన ప్రతిమలను మండపాల్లో ప్రతిష్ఠించి, చెరువుల్లో నిమజ్జనం చేయడం వల్ల కలిగే అనర్థాలను వివరించడంతో విద్యార్థులు మట్టి ప్రతిమల తయారీకి మొగ్గు చూపారు. ఒకరిద్దరికి విగ్రహాల తయారీలో తర్ఫీదు ఇవ్వడంతో క్రమంగా మిగతా విద్యార్థులు నేర్చుకున్నారు. ప్రతి ఏడాది సుమారు 200 వరకు మట్టి ప్రతిమలను తయారు చేసి ఉచితంగా భక్తులకు అందిస్తున్నారు. మరో పక్క ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో కరపత్రాలతో మట్టి విగ్రహాల ప్రాధాన్యాన్ని వివరిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు.

అదే మార్గంలో..

డిగ్రీ విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకుని ఇతర సంస్థలు కూడా అదే మార్గాన్ని అనుసరిస్తున్నాయి. పవర్‌ఆఫ్ బెల్లంపల్లి, గ్రీన్‌కోర్, సంఘమిత్ర యూత్ క్లబ్, బజారు ఏరియా జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీలు నిర్వహించి మట్టి ప్రతిమలు తయారు చేస్తూ అవగాహన కల్పిస్తున్నారు. సింగరేణి కాలరీస్ తరపున కూడా రెండేళ్ల నుంచి మట్టి విగ్రహాల పంపిణీ నిర్వహించడం జరుగుతోంది. ఏదేమైనా కాలానుగుణంగా మట్టి విగ్రహాల ఏర్పాటుకు భక్తులు ఆసక్తి చూపడం శుభపరిణామంగా పేర్కొనవచ్చు.

పర్యావరణం పరిరక్షణ కోసమే..



వినాయకుడి మట్టి ప్రతిమల తయారీలో వినియోగించే రసాయనిక పదార్థాల వల్ల పర్యావరణానికి ఎంతగానో హాని జరుగుతోంది. వాతావరణం, గాలి, నీరు కలుషితం అవుతోంది. చర్మవ్యాధులు వస్తున్నాయి. అందువల్ల మట్టితో ప్రతిమలను తయారు చేయడం డిగ్రీ కళాశాలలో ప్రారంభించారు. ఇప్పటికి ఆరేళ్లకాలం గడుస్తోంది. మా స్ఫూర్తితో ఇతర సంస్థలు కూడా అదే బాటలో నడుస్తున్నాయి.

- జి.మోహన్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి, బెల్లంపల్లి